PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 151 | విజయవాడ, శుక్రవారం 2 జనవరి 2026 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 2 January 2026 | Rs

హాస్టల్స్‌లో వసతుల జిఓ 46 అమలు చేయరేం?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

2



ఆ మూడు సమస్యలు అధిగమిస్తే..

మూడు ఐసిసి టైటిళ్లు మనవే...

- 2026లో అండర్-19, రెండు టి20 ప్రపంచకప్ టోర్నీలు

6

ప్రజావ్యతిరేక విధానాలకు

ప్రతిఘటన తప్పదు

ఉపాధి చట్టానికి తూట్లు దేశద్రోహమే

ఐదేళ్ల పోరాటం వల్లే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యత్నాలకు బ్రేక్

మీడియా గోష్టిలో సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్

అనతలవట్టం ఆనందన్ నగర్ / ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఉపాధి హామీ చట్టానికి నిలువునా తూట్లు పొడిచి విబి జి ఆర్ఎఎం జి పేరుతో తీసుకొచ్చిన కొత్త పథకం పేదల పాలిట శాపంగా మారిందని సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ విమర్శించారు. ఉపాధి హామీని నిర్వీర్యం చేసి పేదలపైన, లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులపైన దాడి చేస్తూ మోడీ ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక ముఖాన్ని నగ్నంగా బయటపెట్టుకుందని ఆయన దుయ్యబట్టారు. మహాసభ రెండో రోజు గురువారం మధ్యాహ్నం సిఐటియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావుతో కలసి తపన్‌సేన్ ఇక్కడ మీడియా గోష్టిలో మాట్లాడుతూ, భవిష్యత్ కార్మిక, కర్షక పోరాటాల పై మహాసభలో కూలంకషంగా చర్చ జరుగుతున్నదని తెలిపారు. ఉపాధి హామీ చట్టంలో మార్పులు ఉపాధికి గ్యారెంటీ లేకుండా చేశాయన్నారు. భూస్వాముల పొలాల్లో కూలీలు పనిచేస్తేనే ఈ పథకం ద్వారా డబ్బులు చెల్లిస్తామనడం ఘోరమైన విషయమన్నారు. ఉపాధి హామీ చట్టం నిర్వీర్యంపైన, ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెకు సంబంధించి మహాసభ రెండు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు.

మీడియా గోష్టిలో మాట్లాడుతున్న తపన్ సేన్, పక్కన సిహెచ్ నర్సింగరావు

రాష్ట్రాలపై భారం మోపుతున్నారు

ఉపాధి హామీ పథకానికి కేంద్రం నూరు శాతం డబ్బులు ఇవ్వాల్సి ఉండగా 60 శాతం ఇస్తామనడం, మిగతా 40 శాతం రాష్ట్రాలు భరించాలని చెప్పడం ద్వారా కేంద్రం రాష్ట్రాలపై భారాన్ని మోపుతోందన్నారు . ఇప్పటికే తగినన్ని వనరులు లేక ఇబ్బంది పడుతున్న రాష్ట్రాలు ఈ అదనపు భారాన్ని భరించగలిగే స్థితిలో లేవన్నారు. దీంతో ఈ పథకం ముందుకు సాగడం కష్టమవుతుందన్నారు. 2005 నుంచి మొన్నటివరకూ ఉపాధి పనులు చాలా జరిగాయని కేంద్రం తాజా చర్య ఉపాధి హామీ పీక నులమడంతో బాటు ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేసేలా ఉందన్నారు. ప్రపంచ అసమానతల నివేదిక ప్రకారం మన దేశంలో 50 శాతం ఉన్న ప్రజల చేతిలో 10 శాతం సంపద మాత్రమే ఉంటే 6 శాతంగా ఉన్న కార్పొరేట్ల గుప్పెట్లో 50 శాతం దాకా సంపద పోగుపడడం చూస్తే దేశాన్ని కార్పొరేట్లు ఎంతగా లూటీ చేస్తున్నారో విదితమవుతోందన్నారు. మోడీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ నిర్వహణలోనూ ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఇది 'మోడీ ప్రభుత్వం చేసిన జాతీయ 'దేశద్రోహం' అని తపన్‌సేన్ వ్యాఖ్యానించారు.

విశాఖ ఉక్కు కార్మికుల పోరాటం అభినందనీయం

విశాఖ ఉక్కు కార్మికులు గత అయిదేళ్లుగా చేస్తున్న పోరాటం వల్లే వైజాగ్ ఉక్కు ప్రైవేట్ పరం కాకుండా నిలువరించడం సాధ్యమయిందన్నారు. ఇందుకు విశాఖ ఉక్కు కార్మికులను ఆయన అభినందించారు. కార్మికులను అణచడానికే లేబర్ కోడ్‌లు తెచ్చారని, యూనియన్‌లు లేకుండా చేయడమే కేంద్రం లక్ష్యమని, వీటిపై కార్మికులు రాజీలేని పోరాటం సాగించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్ పోరాటాలకు శ్రామికలోకాన్ని సన్నద్ధం చేసే కార్యాచరణను ఈ మహాసభ రూపొందిస్తుందన్న విశ్వాసాన్ని ఆయనన వ్యక్తం చేశారు.

పెట్రోల్ కన్నా విమాన ఇంధనమే చౌక

ఎటిఎఫ్ ధరలకు మరింత కోత

గ్యాస్ సిలిండర్ పై రూ.111 బాదుడు

న్యూఢిల్లీ : కొత్త ఏడాది ప్రారంభం రోజే విమానయాన కంపెనీలకు కేంద్రం బంఫర్ ఆఫర్ ప్రకటించింది. విమానాలకు ఉపయోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఎటిఎఫ్) ధరలను భారీగా తగ్గించింది. సాధారణ ప్రజలు ఉపయోగించే పెట్రోల్, వాహనాలు ఉపయోగించే డీజిల్ కంటే జెట్ ఇంధనాన్ని మరింత చౌకగా మార్చడం గమనార్హం. మరోవైపు వాణిజ్య వంట గ్యాస్ ధరను పెంచింది. ఢిల్లీలో ఎటిఎఫ్ ధర కిలోలీటర్‌పై (1000 లీటర్లు) రూ.7,353.75 తగ్గించి రూ.92,323.02కి కోత పెట్టింది. దీంతో లీటర్‌పై రూ.7.35 తగ్గించి రూ.92.32గా ప్రకటించినట్లయ్యింది. ఇది విమానయాన సంస్థలకు భారీ లాభాలను చేకూర్చనుంది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.41గా ఉండగా.. విజయవాడలో రూ.109.63గా ఉంది. పెట్రోలుతో పోల్చితే విమానాలకు ఉపయోగించే ఎటిఎఫ్ కారుచౌకగా ఉండటం విశేషం. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రో ధరలు తక్కువగా ఉన్నప్పటికీ, సర్ ఛార్జీలతో సామాన్యులపై కేంద్రప్రభుత్వం భారం మోపుతోంది. పెట్రోల్ వ్యయం పెరగడంతో మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజల నెలవారీ ఖర్చులు పెరుగుతున్నాయి. ఇతర విద్యా, ఆరోగ్యం, ఆహారానికి కేటాయించే ఖర్చులను తగ్గించుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

ఐదు కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పిజి (ఎఫ్‌టిఎల్) సిలిండర్లపై కూడా ధరలను కేంద్రం రూ.27 పెంచింది. కొత్త ఏడాదిలో హోటల్ యజమానులకు మోడీ సర్కార్ భారీ షాక్ ఇచ్చింది. 19 కిలోల వాణిజ్య సిలిండర్ గ్యాస్‌పై ధరను రూ.111 పెంచింది. దీంతో ఢిల్లీలో ఈ సిలిండర్ ధర రూ.1,681.50కి చేరింది. హైదరాబాద్‌లో దీని ధర రూ.1,912.50 ఉంది. విజయవాడలో గతంలో రూ.1750గా ఉన్న ధర ఇప్పుడు రూ.1862కి, విశాఖలో రూ.1650గా ఉన్న ధర రూ.1751కి పెరిగింది. కర్నూలులో రూ.1775గా ఉన్న ధర రూ.1885.50కి చేరుకుంది. వాణిజ్య ఎల్‌పిజి ధరల్లో చేసిన సవరణల కారణంగా వాటిపై ఆధారపడుతూ వ్యాపారాలు చేసుకునే వారిపై ఆర్థిక భారం పడనుంది. ఆ భారాన్ని యాజమాన్యాలు అంతిమంగా వినియోగదారులపైనే నెట్టుతాయి. హడావిడిగా పనుల కోసం, ఉద్యోగాల కోసం వెళ్లి, బయట ఆహారం కొనుగోలు చేసే సామాన్యులు గ్యాస్ ధరల పెంపుతో మరింత అధికంగా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ ప్రమాణస్వీకారం

గొప్ప గౌరవమంటూ వ్యాఖ్య

న్యూయార్క్‌లోని మాన్‌హట్టన్ సిటీ హాలు కింద గల చారిత్రక సబ్‌వే స్టేషన్‌లో మేయర్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న జోహ్రాన్ మమ్దానీ

న్యూయార్క్ : భారతీయ సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ గురువారం న్యూయార్క్ నగర మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అమెరికాలోనే అతిపెద్ద వలసల నగరమైన న్యూయార్క్ మేయర్‌గా 34 ఏళ్ల మమ్దానీ నాలుగేళ్లపాటు కొనసాగుతారు. డెమొక్రాట్, వామపక్ష భావజాలం కలిగిన మమ్దానీ, దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మితవాద విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానుకూల విధానాలను అనుసరిస్తానని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మాన్‌హట్టన్ సిటీ హాలు కింద గల చారిత్రక సబ్‌వే స్టేషన్‌లో బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ ప్రమాణస్వీకారం జరిగింది. న్యూయార్క్ తొలి ముస్లిం మేయర్‌గా, ఈ పదవిని చేపట్టిన అతి పిన్న వయస్కుడుగా ఆయన రికార్డు సృష్టించారు. ముస్లిముల పవిత్ర గ్రంథమైన ఖురాన్‌పై చేతిని వుంచి ఆయన ప్రమాణం చేశారు. అనంతరం మమ్దానీ మాట్లాడుతూ 'నిజంగా ఇది జీవితకాలంలో లభించే అరుదైన గౌరవం, ప్రత్యేకత' అని వ్యాఖ్యానించారు. మమ్దానీతో న్యూయార్క్ అటార్నీ జనరల్ లెతితియా జేమ్స్ ప్రమాణం చేయించారు. అనంతరం గురువారం మధ్యాహ్నం సిటీ హాలులో జరిగిన కార్యక్రమంలో మమ్దానీకి రాజకీయ స్ఫూర్తి ప్రదాతలలో ఒకరైన అమెరికా సెనెటర్ బెర్నీ శాండర్స్ ఆయన చేత మరోసారి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ట్రంప్‌తో తలపడి..

న్యూయార్క్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికలో మమ్దానీని ఓడించేందుకు ట్రంప్ ఎంతగానో ప్రయత్నించారు. న్యూయార్క్ నగరానికి ప్రభుత్వ నిధులు ఆపేస్తానని బెదిరించారు. నేషనల్ గార్డ్స్ దళాలను మోహరించాలని కూడా చూశారు. అయినా ఫలితం లేకపోయింది. ఎన్నికల తర్వాత ట్రంప్ అందరినీ ఆశ్చర్యపరిచేలా మమ్దానీని శ్వేతసౌధానికి ఆహ్వానించారు. 'ఆయన గొప్ప పనులు మిగతా 2లో

రెండు రోజులపాటు పొగమంచు

- భారత వాతావరణ సంస్థ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని రెండు రోజులపాటు అక్కడక్కడ పొగమంచు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర కోస్తా, యానాంలలో దిగువ ట్రోపో ఆవరణలో వాయువ్య దిశగా, దక్షిణ కోస్తా, రాయలసీమలలో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయని గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. వచ్చే రెండు రోజులపాటు కనిష్ట ఉష్ణోగ్రతల నమోదులో పెద్దగా మార్పు ఉండబోదని వెల్లడించింది. తదుపరి మూడు రోజుల్లో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకూ తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో పొగమంచు కారణంగా చలి తీవ్రత పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 5 నుంచి 10 డిగ్రీలలోపు ఈ ప్రాంతాల్లో నమోదవు తున్నాయి. ఇతర ప్రాంతాల్లో 10 నుంచి 15 డిగ్రీలలోపు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. దీంతో రాత్రి వేళల్లో జనసంచారం తక్కువగా నమోదవుతోంది.

5 రకాల భూములు..

22ఎ నుంచి తొలగింపు

- నూతన సంవత్సరంలో మంత్రి అనగాని తొలి సంతకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 22ఎ జాబితాలో ఉన్న ఐదు రకాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఇందుకు సంబంధించిన దస్త్రంపై గురువారం సచివాలయంలో సంతకం చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సరం కానుకగా రైతులకు, భూ యాజమానులకు ఉపశమనం కల్గించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశంతో ఐదు రకాల భూములను 22ఎ జాబితా నుంచి తొలగించామని చెప్పారు. మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగులు, స్వాతంత్ర్య సమర యోధులు, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు, 1954 జూన్ 18కు ముందు అసైన్ చేసిన భూములు, ప్రైవేట్ పట్టా భూములను 22ఎ నుంచి తొలగించినట్లు చెప్పారు. భూ కేటాయింపులు కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ గానీ 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఎ వంటి పాత రెవెన్యూ రికార్డులు, ఎసైన్‌మెంట్ రిజిస్టర్లు లేదా డిఆర్ దస్త్రాలు, డికెటి పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా 22ఎ నుంచి తొలగించాలని అధికారులకు ఆదేశాలిచ్చామని చెప్పారు. అధిక పత్రాలు కావాలంటూ భూ యజమానులను తిప్పుకోవద్దన్నారు. కొంత భూమి కోసం ఆ సర్వే నెంబర్‌లో ఉన్న మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంటే అటువంటి భూమిని సబ్ డివిజన్ చేసి నిషేధిత జాబితాలో ఉంచుతామని తెలిపారు. షరతులు గల పట్టా భూములు, సర్వీస్ ఇనామ్ భూములు, గతంలో నిషేధిత జాబితా నుంచి తొలగించినప్పటికీ సర్వే సమయంలో మరలా 22ఎ చేర్చిన చుక్కల భూములు, గతంలో 22ఎ నుంచి తొలగించిన చుక్కల భూములపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఫ్రీ హోల్డ్ భూములపై కూడా రెండు నెలల్లో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ నెల 2 నుంచి 9వ తేదీ వరకు 21.80 లక్షల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని, చివరి రోజు సిఎం ఈ కార్యక్రమంలో పాల్గొంటారని వెల్లడించారు.

రెవెన్యూ శాఖలోకి సచివాలయ సిబ్బంది

క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉండటం వల్ల రెవెన్యూ ఉద్యోగులపై అదనపు భారం ఉన్న మాట వాస్తవమేనని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానంగా చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోని అదనపు సిబ్బందిని ఈ శాఖలోకి తీసుకునేందుకు ఒక కమిటీ నియమించినట్లు తెలిపారు. రెవెన్యూ వ్యవస్థ పూర్తిస్థాయిలో ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామన్నారు. వైసిపి ప్రభుత్వంలో పెద్దయెత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని, వీటిపై సమగ్రంగా విచారణ జరుపుతున్నామని వెల్లడించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను ఏమాత్రం ఉపేక్షించబోమని, వీటిని రద్దు చేసే అధికారం జిల్లాల కలెక్టర్లకు ఇస్తున్నామని వివరించారు.

హర్యానాలో వర్క్‌స్లిప్ కుంభకోణం

- నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో రూ.1,500 కోట్లు స్వాహా
- 17, 18 తేదీల్లో ఆందోళనలకు సిఐటియు పిలుపు

హర్యానా సిఎం నయాబ్‌సింగ్ సైనీ, మంత్రి అనిల్ విజ్

ఛండీగడ్ : బిజెపి పాలిత హర్యానాలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర కార్మిక మంత్రిత్వశాఖ నిర్వహణలో నడిచే భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో నకిలీ వర్క్ స్లిప్స్ (వర్క్ రిసీప్ట్స్)తో రూ.1,500 కోట్ల మేర అవినీతి జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ప్రాథమిక తనిఖీల్లో హిసార్, కైథల్, జింద్, సిర్సా, ఫరీదాబాద్, భివానీ జిల్లాల్లో భారీఎత్తున అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. అన్ని జిల్లాల్లోనూ జిల్లాస్థాయి కమిటీలతో తనిఖీలకు డిప్యూటీ కమిషనర్లు ఆదేశించారు. ముఖ్యంగా 2023 ఆగస్టు నుంచి 2025 మార్చి వరకూ ఆన్‌లైన్‌లో జారీచేసిన అన్ని వర్క్ స్లిప్స్‌ను తనిఖీ చేయాలని నిర్ణయించారు. ఆన్‌లైన్ వ్యవస్థను ప్రారంభించి దోపిడీకి కారణమైన హర్యానా బిజెపి ప్రభుత్వమే అసలు దోషి అని సిఐటియు విమర్శించింది. అవినీతి పేరుతో కార్మికులను వేధిస్తే సహించబోమని, అసలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ నెల 17, 18 తేదీల్లో మంత్రుల నివాసాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది.

6 లక్షల రిసీప్ట్స్‌లో 53 వేలే సరైనవన్న అధికారులు

హర్యానాలో 22 జిల్లాలకుగానూ ఇప్పటి వరకూ 13 జిల్లాలో ప్రాథమిక తనిఖీలు పూర్తయ్యాయి. కర్నాల్, రేవారి, నౌ (మీరట్), మహేంద్రగడ్, గురుగ్రామ్, ఝజ్జర్, పల్వాల్, పానిపట్, రోహ్తక్, సోనిపట్, పంచకుల, సిర్సా, కైథల్ జిల్లాలో ఇవి పూర్తయ్యాయి. ఈ జిల్లాల్లో గత రెండేళ్లలో మొత్తం 5,99,758 వర్క్ రిసీప్ట్స్ జారీ అయ్యాయి. వీటిలో కేవలం 53,249 మాత్రమే సరైనవిగా గుర్తించారు. 5,46,509ను ఇన్‌వ్యాలీడ్‌గా ప్రకటించారు. ఈ జిల్లాల్లో ఈ బోర్డులో 2,21,517 మంది గుర్తింపు పొందిన కార్మికులు ఉన్నారు. వీరిలో 14,240 మందే నిజమైన కార్మికులున్నారని అధికారులు చెబుతున్నారు. 1,93,756 మంది గుర్తింపునకు సంబంధించి ఇచ్చినవన్నీ నకిలీవని తెలిపారు.

కార్మికులను వేధిస్తే సహించం

భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర నేతలు సుఖ్‌బీర్‌సింగ్, మనోజ్

కుంభకోణానికి, నకిలీ ధ్రువీకరణకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుఖ్‌బీర్ సింగ్, రాష్ట్ర అధ్యక్షులు మనోజ్ సోని డిమాండ్ చేశారు. నకిలీల పేరుతో కార్మికులను వేధిస్తే సహించబోమని స్పష్టం చేశారు. 90 రోజుల ధ్రువీకరణ కాలంలో ఈ మోసం జరిగిందన్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి అనిల్ విజ్ వాదనను తీవ్రంగా ఖండించారు. 2014 నుంచి 2018 మధ్యకాలంలో అప్పటి కార్మికశాఖ మంత్రి, ప్రస్తుత మిగతా 2లో

కొత్త సంవత్సర వేడుకల్లో

ఘోరం

- స్విస్ బార్‌లో మంటలు చెలరేగి 40 మంది మృతి
- వందమందికి పైగా గాయాలు

5

నంద్యాల జిల్లాలో పెను విషాదం

ఆర్థిక ఇబ్బందులతో నిండు కుటుంబం బలవన్మరణం

ముగ్గురు చిన్నారులకు విషమిచ్చి భవన నిర్మాణ కార్మికుడి ఆత్మహత్య

మృతదేహాలను పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐలు

ప్రజాశక్తి- ఆళ్లగడ్డ (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం ఉయ్యాలవాడ మండలంలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య మృతితో మానసికంగా కుంగిపోవడం, ఆర్థిక ఇబ్బందులతో భవన నిర్మాణ కార్మికుడు తన ముగ్గురు పిల్లలను విషమిచ్చి చంపారు. తర్వాత తాను ఆత్మహత్య చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... తుడుములదిన్నె గ్రామానికి చెందిన వేములపాటి సురేంద్ర (34)కు, మహేశ్వరికి 2017లో వివాహమైంది. వారికి ముగ్గురు పిల్లలు కావ్యశ్రీ (7), జ్ఞానేశ్వరి (4), సూర్యగగన్ (2) ఉన్నారు. సురేంద్ర భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గతేడాది ఆగస్టు 16న ఆయన భార్య మహేశ్వరి అనారోగ్య కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారు. అప్పటినుంచి మానసికం గా ఇబ్బంది పడుతున్న ఆయన బుధవారం రాత్రి పాలల్లో విషం కలిపి తన ముగ్గురు పిల్లలతో తాగించడంతో వారు మృతి చెందారు. ఆ తర్వాత చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని తాను ఆత్మహత్య చేసుకున్నారు. గురువారం ఉదయం సురేంద్ర, పిల్లలు ఇంటి నుండి బయటకు రాకపోవడంతో వారి ఇంటి పక్కనే ఉంటున్న సురేంద్ర మారుతల్లి అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూశారు. ముగ్గురు పిల్లలు మంచంపై విగత జీవులుగా పడి ఉండడం, కుమారుడు ఉరి వేసుకుని వేలాడుతూ ఉండడం చూసి బోరున విలపించారు. ఆళ్లగడ్డ రూరల్ సిఐ రమణ, ఎస్ఐ రామిరెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి నలుగురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. నూతన సంవత్సరం రోజున వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

సిఎస్‌కు ఐఎఎస్‌ల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్‌ను పలువురు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అమరావతిలోని సచివాలయంలో సిఎస్‌ను వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, ముఖ్యకార్యదర్శులు ముఖేష్ కుమార్ మీనా, జె శ్యామలరావు, జయలక్ష్మి తదితరులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, జెసిలు, సచివాలయ ఉద్యోగుల సంఘం, ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రతినిధులు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తిరుమల తిరుపతి ఆలయ వేద పండితులు సిఎస్‌కు ఆశీర్వచనం అందించారు. టిటిడి కేలండర్, డైరీతోపాటు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

రూ.6,700 కోట్లతో పల్లె పండగ పనులు

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలతో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండగ రెండో విడతను ప్రారంభించినట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ వెల్లడించారు. ఇందులో భాగంగా రూ.6,700 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 53,382 అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీటిలో 8 వేల కిలోమీటర్ల రోడ్లు, 25 వేల మినీ గోకులాలు, 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మించనున్నట్లు తెలిపారు. పల్లె పండగ రెండో విడత కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి సాస్కీ (రాష్ట్ర మూలధన పెట్టుబడులపై ప్రత్యేక సాయం) పథకం నుంచి రూ.2 వేలకోట్లు నిధులు సమకూరాయని, మిగిలిన మొత్తం నాబార్డుతోపాటు మరికొన్ని సంస్థల నుంచి సమీకరించనున్నట్లు వెల్లడించారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతల నివారణకు అడవితల్లి బాట కార్యక్రమంలో భాగంగా గతేడా ది ఏప్రిల్ నుంచి పిఎం జన్‌మాన్, ఎన్‌ఆర్‌ఇజి ఎస్ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారం తో 625 గ్రామాలను ప్రధాన రహదారులకు అనుసంధానిస్తూ.. రూ.1,005 కోట్లతో 1,069 కిలోమీటర్ల రహదారుల నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు తెలిపారు.

కేలండర్‌ను ఆవిష్కరించిన పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనరు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి సిఆర్‌డిడి హెడ్ ఆఫీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర కేలండర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరు విఆర్ కృష్ణతేజ ఆవిష్కరించారు. తాడేపల్లిలోని పిఆర్ అండ్ ఆర్‌డి కమిషనరు కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా జిఎస్ పవన్ కుమార్ చారి, ఉపాధ్యక్షులు సిహెచ్ దివాకర్, ప్రధాన కార్యదర్శి బి రాంబాబు, కోశాధికారి షేక్ అనీషా బేగం, సంయుక్త కార్యదర్శులుగా బి సురేష్ కుమార్, టి భీమయ్య, ఎస్ఎల్‌విఎన్ గోపు, కె వేణుగోపాలకృష్ణ, డి విజయడానియేల్, వి రాజేష్, టి నాగరాజు, పలువురు కార్యనిర్వాహక సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబరుకు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

అమరావతి భూ సమీకరణకు పదకొండేళ్లు

- నేలపాడులో 89 ఎకరాలు సమీకరణ
- ఇప్పటికీ జరుగుతున్న పనులు
- చట్టబద్ధతపై ఎదురు చూపులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నిర్మాణ ప్రక్రియ ప్రారంభమై నేటికి 11 సంవత్సరాలు. 2015 జనవరి 2వ తేదీన నేలపాడులో పూలింగు కింద భూములు తీసుకునే ప్రక్రియను ప్రారంభించారు. తొలిరోజు కొమ్మినేని ఆదిలక్ష్మి అనే మహిళ 3.50 ఎకరాలు ఇచ్చారు. రెండో వ్యక్తిగా దామినేని శ్రీనివాసరావు 15 ఎకరాలు, ధనేకుల రామారావు 11 ఎకరాలు పూలింగు కింద ఇచ్చారు. తొలిరోజు 89 ఎకరాలు భూసమీకరణ కింద తీసుకున్నారు. అప్పట్లో మూడేళ్లలో రైతులకు ఇవ్వాల్సిన రిటర్నబుల్ ప్లాట్లను పూర్తిగా అభివృద్ధి చేసి తిరిగి ఇచ్చేస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో రాజధాని పూర్తవుతుందని, పరిపాలన అక్కడ నుండే ప్రారంభిస్తామనీ ప్రభుత్వం ప్రకటించింది. నేటికి సరిగ్గా 11 సంవత్సరాలు పూర్తయినా ఇంకా పనులు జరుగుతూనే ఉన్నాయి. ఉండవల్లి, పెనుమాక గ్రామాల్లో సమీకరణ కింద ఇంకా భూములు తీసుకుంటున్నారు. 2,200 ఎకరాలు ఇంకా తీసుకోవాల్సి ఉంది. అమరావతి సమీకరణ అనంతరం రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఇప్పటికీ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. రైతుల సమస్యలు పరిష్కారానికి నోచలేదు. వాటిని పరిశీలించేందుకు త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసినా అక్కడ ఇంకా చర్చల దశలోనే సమస్యలు ఉన్నాయి. రైతులు మాత్రం జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకుని వేర్వేరు పద్ధతుల్లో తమ నిరసనలు వ్యక్తం చేశారు. 2015 జనవరిలో ప్రక్రియ ప్రారంభమైతే ప్రభుత్వ పరిపాలనకు సంబంధించి ఇప్పటికీ అక్కడ ప్రారంభమైంది తాత్కాలిక సెక్రటేరియట్, తాత్కాలిక హైకోర్టు మాత్రమే. శాశ్వత నిర్మాణంగా సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయం మాత్రం పూర్తయింది. ఒకటీ రెండు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తమ భవనాలు ప్రారంభించుకున్నాయి. సిటీ సివిల్ కోర్టు భవనాల్లోనే ఇప్పటికీ కొన్ని హైకోర్టు విభాగాలు నడుస్తున్నాయి. మాస్టర్‌ప్లానులో వీధిపోటు ప్లాట్లు ఇంకా ఉన్నాయి. అలాగే గ్రామకంతం భూముల సమస్య, జరీబు, నాన్‌జరీబు, అసైండ్ భూములు, చెరువు భూమిలో ప్లాట్ల కేటాయింపు వంటి సమస్యలు 11 ఏళ్ల నుండి కొనసాగుతూనే ఉన్నాయి. వెంకటపాలెం గ్రామంలో అయితే జాతీయ రహదారి భూమిలో ప్లాట్లు వచ్చిన రైతులు ఆందోళన చెందుతున్నారు. కరకట్టను విస్తరించి మూడేళ్లలో జాతీయ రహదారికి అనుసంధానం చేస్తామని అప్పట్లో మంత్రి నారాయణ ప్రకటన చేసినా ఇప్పటికీ అనుసంధాన పనులు జరుగుతున్నాయి. రాజధాని చట్టబద్ధత అంశం కొలిక్కి రాలేదు. ఇంకా న్యాయ పరిశీలనలోనే ఉంది. గెజిట్ వస్తుందని అనుకున్నా రాలేదు.

రైతులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆట

రాజధాని రైతులు ప్రభుత్వానికి భూములిచ్చారు. 2019 వరకూ టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనూ వారి సమస్యలు పరిష్కారం కాలేదు. 2019 తరువాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల ప్రకటనతో రైతులు ఒక్కసారిగా కుదేలయ్యారు. వారిపై కేసులు, పనులు నిలిపేయడం వంటి చర్యలతో రాజధాని పనులు దాదాపు నిలిచిపోయాయి. 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం పనులు ప్రారంభించినా ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో రెండు ప్రభుత్వాలు మారినా కేంద్రంలో బిజెపియే అధికారంలో ఉంది. రాజధానికి ఇస్తామన్న నిధులూ ఇవ్వలేదు. చేస్తామన్న పనులూ చేయలేదు. రెండు పార్టీలనూ తన పంచన చేర్చుకుని పబ్బం గడుపుకుంది. చెంబుడు నీళ్లు, గుప్పెడు మట్టితో చేతులెత్తేసింది. రూ.5 వేల కోట్లు ఇస్తామని చెప్పినా చివరకు తాము ఇవ్వాల్సింది రూ.2,200 కోట్లేనని చేతులు దులుపుకుంది. అయినా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో కేంద్రాన్ని నిలదీయలేదు. 2018 చివర్లో కేంద్రం మోసాన్ని కడిగిపారేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి నేడు అదే బిజెపి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నారు. జిఎడి టవర్లకు 2019లో ర్యాఫ్ట్ వేస్తే ఇప్పుడు కొద్దికొద్దిగా పనులు ప్రారంభిస్తున్నారు. ల్యాండ్ పూలింగు స్కీము ప్లాట్ల అభివృద్ధి పనులు, రోడ్ల ఏర్పాట్లు వంటివి చేస్తున్నారు.

భారీగా మద్యం విక్రయాలు

- గత 3 రోజుల్లో రూ.543 కోట్ల అమ్మకాలు
- విశాఖ జిల్లాలో అత్యధికం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబరులో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయని ఎక్సైజ్‌శాఖ వెల్లడించింది. అధికారిక గణాంకాల ప్రకారం డిసెంబరు ఒకటి నుంచి 31వ తేదీ వరకూ రూ.2,767 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగ్గా, 2024 డిసెంబరులో ఈ మొత్తం రూ.2,568 కోట్లుగా ఉందని ఆ శాఖ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ప్రత్యేకంగా గడిచిన ఏడాది చివరి మూడు రోజుల్లో (డిసెంబరు 29 నుంచి 31 వరకూ) భారీగా విక్రయాలు జరిగినట్లు పేర్కొంది. దాదాపు రూ.543 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయని, 2024లో ఈ మొత్తం రూ.336 కోట్లుగా ఉందని తెలిపింది. నూతన సంవత్సర వేడుకలు, సెలవు దినాలు కావడమే ఇందుకు ప్రధాన కారణంగా ఎక్సైజ్‌శాఖ అధికారులు భావిస్తున్నారు.

విశాఖ జిల్లాలో అత్యధిక విక్రయాలు

డిసెంబరు నెలలో అత్యధికంగా విశాఖపట్నంలో సుమారు రూ.178.60 కోట్లు మొదటి స్థానంలో ఉండగా, తరువాత స్థానాల్లో వరుసగా తిరుపతి జిల్లా సుమారు రూ.169.4 కోట్లు, ఎన్‌టిఆర్ జిల్లాలో సుమారు రూ.155.4 కోట్లు మద్యం విక్రయాలు జరిగాయి. శ్రీ సత్యసాయి జిల్లాలో సుమారు రూ.65 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు రూ.35.40 కోట్లు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో సుమారు 30.7 కోట్లు చొప్పున విక్రయాలు నమోదైనట్లు ఆ శాఖ అధికారులు వెల్లడించారు.

రాజధాని భూముల.. నిధుల కేటాయింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి ఆయుష్‌కు 23.12 ఎకరాలు కేటాయించారు. ఈ మేరకు గురువారం పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. శాఖమూరు పరిధిలోని సర్వే నెంబరు 110, 111, 117, 118లో భూములను 60 సంవత్సరాల లీజు ప్రాతిపదికన కేటాయించినట్లు అందులో పేర్కొన్నారు. చదరపు మీటరుకు ఏడాదికి రూపాయి చొప్పున భూమి కేటాయింపులు జరిపారు. గతంలో భూములు కేటాయించిన సదరన్ హోటల్స్‌కు గతంలో తుళ్లూరులో రెండెకరాలు కేటాయించారు. దానిని మార్చి ప్రస్తుతం లింగాయపాలెంలోని సర్వే నెంబరు 157, 161లో రెండెకరాలు ఇచ్చారు. ఎకరం 1.50 కోట్లు చొప్పున ఫ్రీహోల్డ్ పద్ధతిలో ఇచ్చారు. అలాగే ఓం శ్రీ భావనసాయి(హయత్) హోటల్స్‌కు గతంలో తుళ్లూరులో సర్వే నెంబరు 185లో రెండెకరాలు కేటాయించగా, దాన్ని లింగాయపాలెంలోని సర్వే నెంబర్లు 178, 182, 185, 186, 187లోకి మార్చి రెండెకరాలు కేటాయించారు. దీనికి కూడా ఎకరం రూ.1.50 కోట్లు ధర నిర్ణయించారు. ఈ రెండు హోటళ్లకు ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ ఐదుగా నిర్ణయించారు. అమరావతిలో పెనుమాక, వెంకటపాలెం, కృష్ణాయపాలెం, ఉండవల్లి గ్రామాలకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న జోన్ 8లోని అభివృద్ధి పనులకు రూ.1,358 కోట్లు కేటాయించారు. దీనిపై గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉండవల్లి పరిధిలో కొండవీటివాగు ముంపు నీటిని ఎత్తిపోసేందుకు 8,400 క్యూసెక్కుల కెపాసిటీతో ఏర్పాటు చేస్తున్న లిఫ్టుకు రూ.443 కోట్లు వెచ్చించనున్నారు. దీనిపై గురువారం పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పెనుమాక లేఅవుట్, ఉండవల్లి లిఫ్టు పనులు రెండూ మేఘా ఇంజినీరింగ్ కంపెనీకి అప్పగించారు.

నేటి నుంచి విజయవాడ పుస్తక మహోత్సవం

- 6న పుస్తక ప్రియుల పాదయాత్ర

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం నుంచి 12వ తేదీ వరకు 36వ విజయవాడ పుస్తక మహోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు టి.మనోహర్ నాయుడు, కార్యదర్శి కె.లక్ష్మయ్య, కన్వీనర్ డి.విజయ్‌కుమార్ గురువారం ఆవిష్కరించారు. పుస్తక ప్రదర్శన వివరాలను మీడియాకు వారు వెల్లడించారు. పుస్తక మహోత్సవాన్ని శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి పమిడి ఘంటం ఎ. నరసింహ ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అధ్యక్షతన జరిగే ప్రారంభ సభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రారంభోపన్యాసం చేయనున్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ నాయకులు కె.నారాయణ, సీనియర్ సంపాదకులు కె.రామచంద్రమూర్తి, సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ బి.మురళి, సీనియర్ పాత్రికేయులు అప్పరసు కృష్ణారావు పాల్గొంటారని తెలిపారు. 'పాతికేళ్ల ప్రచురణ రంగం' అనే అంశంపై శనివారం సదస్సు, సోమవారం 'పాతికేళ్ల కవిత', బుధవారం 'పాతికేళ్ల నవల', తూమాటి దొణప్ప శతజయంతి సభలు ఉంటాయి. ఎనిమిదిన 'పాతికేళ్ల విమర్శ' సాహిత్య బుక్కర్, నోబెల్ బహుమతి పొందిన పుస్తకాల పరిచయ సభ, 'పాతికేళ్ల అనువాద సాహిత్యం' అంశాలపై కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తొమ్మిదిన 'పాతికేళ్ల కథ', పదిన 'పాతికేళ్ల నాటక రంగం', 'పాతికేళ్ల బాల సాహిత్యం' అంశాలపై కార్యక్రమాలు జరగనున్నాయని వివరించారు. ప్రతిభా వేదికపై మేజిక్ షో, క్విజ్, బుక్ రివ్యూ, పిల్లల్లో సాహిత్యాభిలాష పెంపొందించే అంశాలతో పాటు విజ్ఞాన శాస్త్ర కార్యక్రమాలు ఉంటాయని, ప్రతిరోజూ మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు, శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 9.30 గంటలకు పుస్తక మహోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 5.30 నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రముఖ రచయిత 'డాక్టర్ బి.వి.పట్టాభిరామ్' ప్రధాన వేదికపై సాహిత్య కార్యక్రమాలు, 'జయంత్ నార్లీకర్' ప్రతిభా వేదికపై విద్యార్థుల కార్యక్రమాలు ఉంటాయి. గతంలో కంటే ఈసారి 60 స్టాల్స్ అధికంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పుస్తక మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న బుక్‌ఫెస్టివల్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు టి.మనోహర్ నాయుడు, కె.లక్ష్మయ్య తదితరులు

6న పుస్తక ప్రియుల పాదయాత్ర

పుస్తక మహోత్సవంలో భాగంగా ఈనెల ఆరున సాయంత్రం నాలుగు గంటలకు నగరంలోని మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వరకు పుస్తక ప్రియుల పాదయాత్ర కొనసాగుతుంది. అనంతరం సాహిత్య వేదికపై మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సభ జరగనుంది. 'కాసరాజు సాహిత్యం - తానా ప్రపంచ సాహిత్య వేదిక' జరిగే కార్యక్రమంలో తానా అధ్యక్షులు రాయుడు పాల్గొంటారు. మీడియా సమావేశంలో బుక్ ఫెస్టివల్ సొసైటీ ఉపాధ్యక్షుడు జెపి ప్రసాద్, కోశాధికారి కె.రవి, సంయుక్త కార్యదర్శి ఎబిఎస్ సాయిరామ్, సభ్యులు నవరత్న రవి పాల్గొన్నారు.

గిరిజన జిల్లాల్లో బస్సుల సంఖ్య పెంచాలి

- రంపచోడవరం,చింతూరు,అరకులో డిపోలు ఏర్పాటు చేయాలి : సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో రంపచోడవరం, చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులో ఆర్‌టిసి బస్సు డిపోలు ఏర్పాటు చేయాలని, గిరిజన ప్రాంతాల జిల్లాల్లో బస్సుల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో ఒక్క ఆర్‌టిసి బస్సు డిపో కూడా లేకపోవడం శోచనీయమని తెలిపారు. రంపచోడవరం, చింతూరు ప్రాంతాలకు బస్సు డిపోలు కేటాయించాలని డిమాండ్ చేశారు. చింతూరు నుంచి భద్రాచలానికి, రంపచోడవరం నుంచి రాజమండ్రికి నిరంతరం ప్రయాణాలు జరుగుతూ ఉంటాయని, గిరిజనుల పట్ల వివక్ష చూపించకుండా నూతన జిల్లాకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. అప్పుడే కొత్త జిల్లా ఏర్పాటు చేసిన ఫలితం ఆ ప్రాంత ప్రజలకు అందుతుందని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేవలం జిల్లా కేంద్రంలో మాత్రమే బస్సు డిపో ఉందని, పాడేరుతో పాటు అరకులో కూడా డిపో ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజన ఉత్పత్తుల రవాణాకు ఇది ఎంతో అవసరమని, ఏజెన్సీలో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక సర్వీసులు నడపాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో బస్సులు లేక ప్రజలు ప్రైవేటు వాహనాల మీద ఆధారపడుతున్నారని, దీనివల్ల ఆర్థిక దోపిడీతో పాటు సురక్షిత ప్రయాణానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు స్త్రీశక్తి పథకం అమలుచేసిన తర్వాత పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు, మెట్రో బస్సులు తగ్గిపోయాయని ప్రయాణికుల నుండి విమర్శలు వస్తున్న నేపథ్యంలో బస్సుల సంఖ్య పెంచడం అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గిరిజన ప్రాంత జిల్లాల్లో బస్సు డిపోలు సంఖ్య పెంచాలని శ్రీనివాసరావు కోరారు.

ట్రంప్ ఎదురీత

- ముమ్మరంగా 'నో కింగ్', 'మాగా' ఉద్యమాలు
- పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత
- ఇండియానాలో రిపబ్లికన్ల తిరుగుబాటు
- విదేశీ వ్యవహారాల్లో అభాసుపాలు

వాషింగ్టన్ : డోనాల్డ్ ట్రంప్ పాలనలో అమెరికా ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంటోంది. అవి రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను కుదిపేశాయి. గత ఏడాది పరిణామాలను పరిశీలిస్తే... అంతర్జాతీయంగా అగ్రరాజ్యం ప్రాభవం మసకబారుతోంది. అధ్యక్ష భవనం నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ, ప్రైమరీల నుంచి బెదిరింపులు వస్తున్నప్పటికీ, తోటీ జిఒపి చట్టసభ సభ్యులపై తప్పుడు ప్రచారం చేసినప్పటికీ గత డిసెంబర్ 11న ఇండియానా రిపబ్లిక్ సెనెట్ ట్రంప్ ప్రణాళికను తోసిపుచ్చింది. దీనినిబట్టి ప్రభుత్వ హెచ్చరికలు అన్ని వేళలా సత్ఫలితాలు ఇవ్వవని, వాటికీ పరిమితులు ఉంటాయని తేలిపోయింది.

పెరుగుతున్న వ్యతిరేకత

రిపబ్లికన్లకు పూర్తి మెజారిటీ ఉన్న రాష్ట్రంలో ఎదురు దెబ్బ తగలడం ట్రంప్‌కు మింగుడు పడడం లేదు. ఆ రాష్ట్రానికి చెందిన 21 మంది రిపబ్లికన్ సెనెటర్లు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం డెమొక్రాట్లలో చేరిపోయారు. దేశంలో 'నో కింగ్స్' నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. అవి లక్షలాది మందిని సమీకరిస్తున్నాయి. అదుపులేని అధికారాన్ని ప్రజలు తిరస్కరిస్తున్నారనడానికి ఇది ఉదాహరణ. రాజ్యాంగ, ప్రజాస్వామ్య నిబంధనలను ట్రంప్ సవాలు చేస్తున్నప్పటికీ అమెరికా రాజకీయ వ్యవస్థకు న్యాయస్థానాలు, మీడియాతోపాటు ఆ విధానాలను బలపరిచే ప్రజలు రక్షణగానే ఉండటం గమనార్హం.

నలభై శాతం మద్దతే

ఉన్న సమస్యలు చాలకపోగా మరికొన్ని ట్రంప్ మెడకు చుట్టుకున్నాయి. వీటిలో లైంగిక నేరస్థుడు ఎప్‌స్టీన్ వ్యవహారం ఒకటి. తగుదునమ్మా అంటూ అంతర్జాతీయ వ్యవహారాలలో తలదూరుస్తూ అప్రదిష్టను మూటకట్టుకుంటున్నారు. వెనిజులా నుంచి గ్రీన్‌లాండ్, గాజా వరకూ దురాక్రమణలు, బెదిరింపులకు మద్దతు ఇస్తూ నవ్వుల పాలయ్యారు. అమెరికాలోని మెజారిటీ ఓటర్లు ట్రంప్‌ను తిరస్కరించారన్నది నిజం. అధ్యక్ష ఎన్నికల్లో ఆయనకు వచ్చిన ఓట్ల శాతం యాభై శాతం కంటే కొంచెం ఎక్కువ. విస్తృతమైన సెంటిమెంట్ పోల్స్ ఫలితాలను పరిశీలిస్తే ఆయనకు లభించిన ప్రజా మద్దతు 40 శాతం కంటే తక్కువే. ఎన్నికల అనంతరం ట్రంప్ కీలక మద్దతుదారులు కూడా ఆయనను వ్యతిరేకించారు. అందుకు ఉదాహరణే ఎలన్ మస్క్.

రానున్నది గడ్డు కాలమే

మొత్తంగా చూస్తే విస్తృత ప్రతిఘటనకు ఇండియానాలో జరిగిన తిరుగుబాటు ఓ శక్తివంతమైన చిహ్నంగా నిలిచింది. వ్యక్తిగత బెదిరింపులు, రాజకీయ హెచ్చరికలు ఎదుర్కొంటున్న సెనెటర్లు గళం విప్పారు. ఇండియానాలో ఎదురైన పరాభవంతో ఇతర రాష్ట్రాల్లో అలాంటి దుస్సాహసాలకు పాల్పడేందుకు ట్రంప్ సాహసించకపోవచ్చు. దేశంలో 'నో కింగ్స్' ఉద్యమం ముమ్మరంగా సాగుతోంది. జూన్‌లో లక్ష మంది కవాతుతో ప్రారంభమై అక్టోబర్ నాటికి 70 లక్షల మంది మద్దతు పొందింది. అభ్యుదయవాదులు, కార్మిక సంఘాలు, పౌర హక్కుల సంఘాలు దీనికి పూర్తి మద్దతు ఇస్తున్నాయి. అదే సమయంలో 'మాగా' ఉద్యమకారుల అసమ్మతి ట్రంప్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ ఏడాది నవంబరులో దేశంలో జరగబోయే మధ్యంతర ఎన్నికలు ట్రంప్‌నకు అగ్నిపరీక్ష కాబోతున్నాయి. ద్రవ్యోల్బణం, సరఫరాలలో అంతరాయాలు, డోగ్ ద్వారా ప్రభుత్వ నిధులలో కోతలు కార్మికులు, ఉద్యోగులను ఆర్థిక పరమైన ఆందోళనకు గురిచేస్తున్నాయి. కార్మిక నేతలు, కమ్యూనిటీ నిర్వాహకులు ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాలను విస్తృతం చేస్తూ ఏకతాటి పైకి వస్తున్నారు. వలసదారులు, బాహ్య శత్రువులను బలిపశువులను చేసే ప్రయత్నం జరుగుతోంది. ఎన్నికలలో ట్రంప్‌కు ఓటేసిన వారు సైతం ఇప్పుడు ఆయన విధానాలపై విమర్శలు కురిపిస్తున్నారు.

విదేశాల్లోనూ వైఫల్యమే

ఇక విదేశీ వ్యవహారాలలో జోక్యం ట్రంప్‌ను నవ్వులపాలు చేస్తోంది. ఎనిమిది యుద్ధాలు ఆపానని చెప్పుకుంటున్న ట్రంప్ వైఫల్యాలను మాత్రం అంగీకరించడం లేదు. కాల్పుల విరమణ ప్రతిపాదనలు చేసినప్పటికీ ఉక్రెయిన్ చర్చల్లో ఇప్పటికీ ప్రతిష్టంభన కొనసాగుతోంది. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం జరిగినా అక్కడ యుద్ధ వాతావరణమే కన్పిస్తోంది. ఆంక్షలు, స్వాధీనాలు, సైనిక హింస ద్వారా అమెరికా ఒత్తిడి తెస్తున్నప్పటికీ వెనిజులా బెదిరిపోకుండా ప్రతిఘటిస్తోంది. ఈ ఘర్షణల కారణంగా దేశీయ వనరులు తరిగిపోతున్నాయి.

హర్యానాలో వర్క్‌స్లిప్ కుంభకోణం

(మొదటిపేజి తరువాయి)

ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ నేతృత్వంలో ప్రభుత్వం నిర్వహించిన క్యాంపుల ద్వారా జరిగిన రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగాయని విమర్శించారు. 2018లో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ వ్యవస్థ దోపిడికి ఆస్కారం కల్పించిందన్నారు. కార్మికుల ధ్రువీకరణ అధికారాన్ని ఎవరికి అప్పగించారో ప్రభుత్వం పరిశీలించాలని, పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ, బిపిఎల్ రేషన్‌కార్డులు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాల్లోనూ నకిలీలుగా ముద్రవేస్తూ కార్మికులను డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు వేధిస్తున్నాయన్నారు. కార్మిక హక్కులపై దాడులను నిరసిస్తూ ఈ నెల 17, 18 తేదీల్లో మంత్రుల నివాసాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.

న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ ప్రమాణస్వీకారం

(మొదటిపేజి తరువాయి)

చేయాలని కోరుకుంటున్నాను. అందుకు సహకరిస్తాను' అని హామీ ఇచ్చారు.

ఎవరీ మమ్దానీ?

1991 అక్టోబర్ 18న ఉగాండాలోని కంపాలాలో జన్మించిన మమ్దానీ తల్లి ప్రముఖ భారతీయ సినీ దర్శకురాలు మీరా నాయర్ కాగా, తండ్రి మహమూద్ మమ్దానీ విద్యావేత్త, రచయిత. చిన్నతనంలో కేప్‌టౌన్‌లో గడిపిన మమ్దానీ ఏడేళ్ల వయసులో న్యూయార్క్‌కు వచ్చారు. 2014లో బౌడాయిన్ కాలేజీ నుంచి ఆఫ్రికన్ స్టడీస్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పొందారు. కళాశాలలో ఉన్నప్పుడు స్టూడెంట్స్ ఫర్ జస్టిస్ ఇన్ పాలస్తీనా ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత న్యూయార్క్‌లో అనేక ప్రగతిశీల రాజకీయ ఉద్యమాల్లో పనిచేశారు. 2019లో ఆస్టోరియా, లాంగ్ ఐలాండ్ సిటీకి ప్రాతినిధ్యం వహిస్తూ 36వ డిస్ట్రిక్ట్ నుంచి న్యూయార్క్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అక్కడ ఆయన అనేక ప్రజా సమస్యలపై దృష్టి సారించారు.

విశాఖలో పెరిగిన వాతావరణ కాలుష్యం

- నియంత్రణకు సమగ్ర ప్రణాళిక చేపట్టాలి
- ఎపిపిసిబి అధ్యక్షులు డాక్టర్ పి కృష్ణయ్యకు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్ శర్మ లేఖ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

విశాఖ నగరంలో వాతావరణ కాలుష్యం చాలా అధికంగా ఉందని, దీనిని నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (ఎపిపిసిబి) రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి సమగ్రమైన ప్రణాళిక చేపట్టాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఇఎఎస్.శర్మ కోరారు. వాతావరణ కాలుష్యానికి విశాఖ గురవ్వడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. జలవనరులలో, గాలిలో వ్యాపిస్తోన్న కాలుష్యాన్ని శాస్త్రీయ పద్ధతుల ఆధారంగా అరికట్టడానికి ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. ఈ మేరకు ఎపిపిసిబి అధ్యక్షులు డాక్టర్ పి.కృష్ణయ్యకు శర్మ లేఖ రాశారు. మీడియాకు విడుదల చేసిన ఈ లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం... 'విశాఖ నగరంలో గాలి కాలుష్యం సూచిక 220కి పైగా ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతోంది. అందుకు కారణాలను పరిశీలించి కాలుష్యాన్ని అరికట్టే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా ఎపిపిసిబికి ఉంది. విశాఖ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యాన జిల్లా అధికారులు నగరంలో గాలి కాలుష్యాన్ని అరికట్టే దిశగా ప్రయత్నిస్తున్నారని వార్తలు చూశాను. జిల్లా అధికారులు ఎంత కృషి చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల్లో తగిన మార్పు రాకపోతే కాలుష్య సమస్యకు పరిష్కారం ఉండదు. గతంలో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వారు విశాఖ పారిశ్రామిక ప్రాంతాన్ని దేశంలో అత్యంత కాలుష్య ప్రాంతాల్లో ఒకటిగా గుర్తించింది. ఆ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం విచక్షణారహితంగా కాలుష్యం కలిగించే పరిశ్రమలను ప్రజల ఉద్దేశాలకు విరుద్ధంగా విశాఖ పరిసరాల్లో స్థాపిస్తోంది. ఎంతో జనాభా ఉన్న గాజువాక ప్రాంతంలో కాలుష్యం కలిగించే అదాని (అంబుజా సిమెంట్) కంపెనీని ప్రజల అభ్యంతరాలను తోసిపెట్టి స్థాపించడానికి ప్రయత్నాలు జరిగాయి. పోలీసు బలగాల సహాయంతో తప్పుడు ఇఐఎ రిపోర్టు ఆధారంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయడానికి జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రజలు ఏకకంఠంతో ఆ ప్రయత్నాన్ని అడ్డుకొని ఉండకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ సిమెంట్ ప్లాంట్‌కు అనుమతులు ఇచ్చి విశాఖ నగర వాతావరణాన్ని మరింత కాలుష్యమయం చేసి ఉండేవి. విశాఖ నగర సరిహద్దుల్లో విశాఖ, గంగవరం పోర్టుల్లో జరుగుతున్న ఎగుమతి, దిగుమతి కార్యకలాపాల కారణంగా కూడా నగరం పర్యావరణం కాలుష్యానికి గురవుతోంది. విపిటి కాలుష్యంపై చైతన్య స్రవంతి అనే స్వచ్ఛంద సంస్థ ఎన్‌జిటిలో దాఖలు చేసిన కేసులో జారీ చేసిన ఉత్తర్వులను విపిటి నేటికి పూర్తిగా అమలు చేయలేదు. నగరంలో విపరీతమైన ట్రాఫిక్ వల్ల కూడా కాలుష్యం పెరుగుతోంది. ప్రభుత్వ రంగంలో అందరికీ అందుబాటులో ఉండే బస్సులను ప్రవేశ పెడితే ఇతర వాహనాల కదలిక తగ్గి గాలిలో కాలుష్యం తగ్గే అవకాశం ఉంది. నగరంలో ఏ కారణంతో కాలుష్యం పెరుగుతుందో శాస్త్రీయ పద్ధతుల్లో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలి. నగర పరిసరాల్లో ఎన్‌టిపిసి సింహాద్రి, హిందుజా పవర్ ప్లాంట్లు నుండి గాలిలోకి వదులుతున్న సల్ఫర్ డయాక్సైడ్ వల్ల పిఎం 2.5 కాలుష్యం వ్యాపిస్తోంది. అత్యధికంగా ఏరోసోల్ సాంద్రత ఉన్న నగరంలో విశాఖ ఒకటిగా ఉంది. కాలుష్యాన్ని తగ్గించే దిశగా నిపుణుల సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం, ఎపిపిసిబి ప్రయత్నించాలని ఈ లేఖలో శర్మ కోరారు.

హాస్టల్స్‌లో వసతుల జిఓ 46 అమలు చేయరేం?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్‌లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ చర్యలు తీసుకోవడం లేదంటూ హైకోర్టు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఇతర అధికారులు ప్రతి 15 రోజులకోసారి సంక్షేమ హాస్టళ్లను సందర్శించి రాత్రి అక్కడ బస చేయాలంటూ గత ప్రభుత్వం జారీ చేసిన జిఒ 46ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. హాస్టళ్లలోని పిల్లలకు తాగునీరు ఎప్పటిలోగా అందిస్తారో చెప్పాలని ఆదేశించింది. 320 కొత్త ఆర్ఒ ప్లాంట్లు మంజూరయ్యాయని ప్రభుత్వం చెబుతోందని, అయితే విద్యార్థుల సంఖ్యతో పోలిస్తే అవి సరిపోవని అభిప్రాయపడింది. హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీలో సంక్షేమ శాఖల అధికారులకు చోటు కల్పించాలంది. సిఎస్ స్వయంగా పర్యవేక్షణ చేయాలంది. బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పన ఉండాలంది. తాగునీరు, మరుగుదొడ్ల తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళిక రూపొందిచాలంది. హాస్టల్స్‌లో వసతులు లేవంటూ కాకినాడ జిల్లాకు చెందిన కె అఖిల్ శ్రీగురుతేజ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యంపై తదుపరి విచారణను ఈ నెల 21కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది.

పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం హాస్టళ్లలో 86 మంది విద్యార్థులు కామెర్ల సమస్యతో ఇబ్బంది పడ్డారు. ఒకరు మరణించారు. మరో 150 మంది విద్యార్థులు ఇతర సమస్యలతో ఆస్పత్రిపాలయ్యారు. దీనిపై హైకోర్టు, విజయనగరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శితో నివేదిక తెప్పించుకుంది. బావిలోని నీటిని నేరుగా నీళ్ల ట్యాంకుకు పంపించి వాటినే విద్యార్థులు తాగునీరుగా వినియోగించారని నివేదికలో పేర్కొంది. 611 మంది విద్యార్థులకు 58 మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయని, ఇందులో 40 దొడ్లను వ్యాధి ప్రబలిన తర్వాతే కట్టారని నివేదికలో ఉంది. 11 మరుగుదొడ్లకు, 2 స్నానపు గదులకు తలుపులు కూడా లేవని ఉంది. ఈ నివేదికను పరిశీలించిన హైకోర్టు.. సిఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సంబంధిత శాఖల అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

కారును బయటకు తీస్తున్న స్థానికులు

సముద్రంలోకి దూసుకెళ్లిన కారు..

- కాకినాడకు చెందిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి (డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా)

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలోని సముద్రంలోకి కారు దూసుకుపోయిన ఘటనలో కాకినాడకు చెందిన వ్యక్తి మృతి చెందారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునేందుకు బుధవారం కాకినాడకు చెందిన శ్రీధర్ (35), మరో ఇద్దరు స్నేహితులతో కలిసి అంతర్వేదికి కారులో వచ్చారు. స్థానికంగా ఒక హోటల్‌లో రూమ్ తీసుకుని ఉన్నారు. అదే రోజు అర్ధరాత్రి శ్రీధర్ తన కారులో మరో స్నేహితుడు కిషన్‌తో కలిసి సముద్ర తీరానికి వచ్చి, అంతర్వేది బీచ్ నుంచి సాగరసంగమం వైపు చక్కర్లు కొట్టారు. గోదావరి నదీ సంగమంపై అవగాహన లేకపోవడంతో కారు సముద్రంలోకి దూసుకుపోయింది. ఈ క్రమంలో కారు మునిగిపోవడాన్ని గుర్తించిన స్థానికులు కారులో ఉన్న కిషన్‌ను రక్షించారు. శ్రీధర్ కారులోనే చిక్కుకుపోయారు. గురువారం తెల్లవారుజామున కారును, అందులోని శ్రీధర్ మృతదేహాన్ని బయటకు తీశారు. సఖినేటిపల్లి ఎస్ఐ దుర్గాశ్రీనివాస్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదానికి ముందు అంతర్వేది బీచ్‌లో శ్రీధర్

డిసెంబర్‌లో రూ.1.74 లక్షల కోట్ల జిఎస్‌టి వసూళ్లు

న్యూఢిల్లీ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లతో కేంద్ర ఖజానా నిండుతోంది. 2025 డిసెంబర్‌లో దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు రూ.1.74 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2024 ఇదే నెలలోని రూ.1.64 లక్షల కోట్లతో పోల్చితే 6.1 శాతం వృద్ధి చోటు చేసుకుంది. జిఎస్‌టి రేట్ల కోత కారణంగా దేశీయ విక్రయాల నుంచి వచ్చే వసూళ్లు కొంత నెమ్మదించినట్లు ఆర్థిక శాఖ పేర్కొంది. గడిచిన నెలలో దేశీయ లావాదేవీల్లో 1.2 శాతం పెరిగి రూ.1.22 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. దిగుమతి వస్తువులపై జిఎస్‌టి ఏడు శాతం పెరిగి రూ.51,977 కోట్లకు చేరింది. రిఫండ్ల రూపంలో రూ.28,980 కోట్లు తిరిగి చెల్లించినట్లు ఆర్థిక శాఖ పేర్కొంది. దీంతో నికరంగా జిఎస్‌టి వసూళ్లు రూ.1.45 లక్షల కోట్లుగా చోటు చేసుకున్నాయి.

తొలి రోజే సెన్సెక్స్‌కు నష్టాలు

ముంబయి : కొత్త ఏడాది తొలి రోజే భారత స్టాక్ మార్కెట్లు ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. మార్కెట్లను నడిపించే సానుకూలాంశాలు ఏవి కానరాకపోవడంతో గురువారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 32 పాయింట్లు తగ్గి 85,188.6కు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 16.95 పాయింట్లు పెరిగి 26,146.55 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, బిఇఎల్, ఐసిఐసిఐ బ్యాంక్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు ఎన్‌టిపిసి, ఎటెర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడ్డాయి. సిగరెట్లపై ఫిబ్రవరి 1 నుంచి 40 శాతం జిఎస్‌టి అమల్లోకి వస్తోందన్న కేంద్ర ప్రకటన ఐటిసి షేర్లను తీవ్రంగా ఒత్తిడికి గురి చేసింది. ఆ కంపెనీ షేర్ బిఎస్‌ఇలో 9.69 శాతం నష్టపోయి రూ.363.95 వద్ద ముగిసింది. వొడాఫోన్ ఐడియా ఎజిఆర్ బకాయిలపై కేంద్ర క్యాబినెట్ మారటోరియం విధించడంతో విఐ షేర్ 8.09 శాతం పెరిగి రూ.11.63 వద్ద ముగిసింది.

విశాఖ ఎకనమిక్ రీజియన్ పేరిట...

భారీగా భూ పందేరం

- ఐటి పేరిట మూడు మండలాల్లో 1,100 ఎకరాలు
- కొత్తవలసలో జిఎంఆర్‌కు 600 ఎకరాలు
- బొమ్మల తయారీ ఫ్యాక్టరీ పేరిట 195 ఎకరాలు

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ పేరిట విజయనగరం జిల్లాలో కార్పొరేట్ సంస్థలకు మరోసారి భారీగా భూములు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఐటి అభివృద్ధి పేరిట నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలోని భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లో 1,100 ఎకరాలు, మల్టీ ప్రొడక్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటు పేరిట కొత్తవలస మండలంలో 547.50 ఎకరాలు, బొమ్మల తయారీ ఫ్యాక్టరీ పేరిట పూసపాటిరేగ మండలంలో 195.13 ఎకరాలు కేటాయించింది. వీటితోపాటు పతంజలి సంస్థలకు 2,017లో కేటాయించిన 172.84 ఎకరాల్లో ఫుడ్ పార్కు, ఎస్.కోట మండలంలో 20 ఏళ్ల క్రితం కేటాయించిన 1,166 ఎకరాల భూముల్లో ప్రైవేటు ఎంఎస్‌ఎంఇ పార్కు ఏర్పాటు కానున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. విజయనగరం జిల్లా పరిధిలో ఐదు చోట్ల పరిశ్రమలు రానున్నట్లు ప్రచారం చేస్తోంది. ఇందులో రెండు ప్రాజెక్టులకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం భూమి కేటాయించింది. మరో మూడు ప్రాజెక్టుల పేరిట కొత్తవలస, పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండలాల్లో భారీగా భూములు గుర్తించి, ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే పనిలో ఉంది. మల్టీ ప్రొడక్ట్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ పార్కు పేరిట కొత్తవలస మండలం బలిఘట్టం, నిమ్మలపాడు, తుమ్మికాపల్లి, కంటకాపల్లి, అర్థన్నపాలెం గ్రామాల పరిధిలో 547 ఎకరాలు, అప్రోచ్ రోడ్డు కోసం మరో 0.50 ఎకరాలు చొప్పున కేటాయించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడితో మల్టీ ప్రొడెక్ట్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుకు జిఎంఆర్ గ్రూప్ సంస్థకు చెందిన ఇన్‌ఫ్రాకు కట్టబెట్టేందుకు నిర్ణయించినట్టు సమాచారం. ఇదే మండలం పెదరావుపల్లి రెవెన్యూ పరిధిలో పతంజలి ఫుడ్ పార్కు కోసం 2017లో అప్పటి ప్రభుత్వం 172.84 ఎకరాలు కేటాయించింది. ఇందులో రూ.200 కోట్లు పెట్టుబడితో బహుళ ఉత్పత్తి ఆహార ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటు కానున్నట్లు ప్రభుత్వం చెప్తోంది. బొమ్మల తయారీ పార్కు కోసం పూసపాటిరేగ మండలం జి.చోడవరం, కనిమెట్ట రెవెన్యూ పరిధిలోని 195.13 ఎకరాలు కేటాయించింది. ఎస్.కోట మండలంలో జిందాల్ అల్యూమినా శుద్ధి కర్మాగారం కోసం 1,166.43 ఎకరాలను సుమారు 20 ఏళ్ల క్రితం కేటాయించినా ఫ్యాక్టరీ ఏర్పాటు కాలేదు. అయినా, ఆ సంస్థకు భూమి మొత్తాన్ని కట్టబెడుతూ ఇటీవల మంత్రివర్గం నిర్ణయించింది. జిందాల్‌కు అప్పగించిన భూమిలో ఆ సంస్థ ఆధ్వర్యాన ప్రైవేట్ బహుళ ఉత్పత్తుల తయారీ కేంద్రం ఏర్పాటు కానుందని విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ ప్రాజెక్టు రిపోర్టులో ప్రభుత్వం పేర్కొంది. ఐటి అభివృద్ధి పేరిట నెల్లిమర్ల, భోగాపురం, పూసపాటిరేగ, డెంకాడ మండలాల్లోని 21 గ్రామాల పరిధిలో 1100.84 ఎకరాల భూమిని గుర్తించింది. భోగాపురం, డెంకాడ మండలాల పరిధిలో రెండేసి క్లస్టర్లు, పూసపాటిరేగలో ఒక క్లస్టర్ చొప్పున మొత్తం ఐదు క్లస్టర్లుగా విభజించారు. ఇందులో ప్రభుత్వ భూమితోపాటు విలువైన పంట భూములు, మాజీ సైనికోద్యోగులకు కేటాయించిన భూములు ఉన్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానంగా టూరిజం అభివృద్ధి పేరిట భోగాపురంలో ఏరోసిటీకి 500 ఎకరాలను కేటాయించింది.

శృంగవరపుకోట సమీపంలో జిందాల్‌కు కేటాయించిన భూములు (ఫైల్)

ప్రాజెక్టు పేరు	కేటాయించిన భూమి
ఐటి అభివృద్ధి పేరిట	1100 ఎకరాలు
ఏరోసిటీ	500 ఎకరాలు
మల్టీ ప్రొడెక్ట్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్	47.50 ఎకరాలు
బొమ్మల తయారీ ఫ్యాక్టరీ పేరిట	195.13 ఎకరాలు
ప్రైవేటు ఎంఎస్‌ఎంఇ పార్కు	1166 ఎకరాలు
పతంజలి ఫుడ్ పార్కు	172.84 ఎకరాలు

పొగాకు ఉత్పత్తులకు జిఎస్‌టి సెగ

- సిగరెట్లు, పాన్ మసాలాపై 40 శాతం పన్ను



న్యూఢిల్లీ : పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్నులు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సిగరెట్లు, బీడీ, పాన్ మసాలా ఉత్పత్తులపై ఫిబ్రవరి 1 నుంచి కొత్త పన్నులు, సెస్ విధించనున్నట్లు వెల్లడించింది. ఈ వస్తువులపై ప్రస్తుతం ఉన్న జిఎస్‌టి కాంపెన్సేషన్ సెస్‌ను రద్దు చేసి.. వాటి స్థానంలో కొత్త పన్నులను విధిస్తూ కేంద్ర ప్రభుత్వం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ట్యాక్స్‌లతో పాటు ప్రత్యేక సెస్ కూడా విధించనున్నారు. సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై గరిష్టంగా 40 శాతం జిఎస్‌టితో పాటు అదనపు సుంకాలను మోపింది. అదేవిధంగా బీడీలపై 18 శాతం జిఎస్‌టి వర్తించనుంది. జిఎస్‌టితో పాటు అదనంగా హెల్త్ అండ్ నేషనల్ సెక్యూరిటీ సెస్ పేరుతో కొత్త పన్నును విధించనున్నారు. ఇప్పటివరకు అమలులో ఉన్న జిఎస్‌టి కాంపెన్సేషన్ సెస్ జనవరి 31వ తేదీతో ముగియనుంది.

పారా మెడికల్‌కు సప్లిమెంటరీ పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పారా మెడికల్ కోర్సుల విద్యార్థులకు తొలిసారి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రెండేళ్ల వ్యవధి కలిగిన పారా మెడికల్ కోర్సు (డిప్లమో ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, ఇసిజి టెక్నీషియన్, కార్డియాలజీ) ప్రవేశాలు పొందిన వారు పరీక్షల్లో ఫెయిలైతే వార్షిక సమయంలో జరిపే సప్లిమెంటరీ పరీక్షలను రాసేవారని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విధానంలో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు నష్టపోకుండా ఉండేలా 2025-26 విద్యాసంవత్సరం నుంచి సప్లిమెంటరీ పరీక్షలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఫెయిలైన విద్యార్థుల నుంచి ఈ నెల 5 నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశామని వెల్లడించారు.

ప్రాణదాన ట్రస్టుకు చెక్కును అందిస్తున్న చెన్నయ్ యాత్రికుడు

గతేడాది రికార్డు స్థాయిలో లడ్డూల విక్రయం

ప్రజాశక్తి - తిరుమల

2025 సంవత్సరంలో శ్రీవారి లడ్డూ ప్రసాదాలు రికార్డుస్థాయిలో టిటిడి విక్రయించింది. 2024వ సంవత్సరంతో పోల్చితే 10 శాతం అధికంగా లడ్డూలను విక్రయించినట్లు టిటిడి వర్గాలు తెలిపాయి. 2024లో 12.15 కోట్ల లడ్డూలు, 2025లో 13.52 కోట్ల లడ్డూలను టిటిడి యాత్రికులకు విక్రయించింది. 2024తో పోలిస్తే 2025లో 1.37 కోట్ల లడ్డూ అదనంగా విక్రయించడం జరిగింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా 2025, డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను యాత్రికులు కొనుగోలు చేశారు. గత పదేళ్లలో ఇదే అత్యధికం. టిటిడి గత సంవత్సరం నుంచి ప్రతిరోజూ నాలుగు లక్షల వరకూ లడ్డూలు తయారు చేస్తోంది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుండి 10 లక్షల లడ్డూల వరకు యాత్రికులకు అందుబాటులో ఉంచుతోంది. 700 మంది శ్రీవైష్ణవ బ్రహ్మణులు శ్రీవారి పోటులో రెండు షిఫ్టుల్లో 24 గంటలు శ్రమిస్తూ నియమ, నిష్టలతో స్వామివారి లడ్డూ ప్రసాదాలను తయారు చేస్తున్నారని టిటిడి తెలిపింది. ఇటీవల కాలంలో లడ్డూల నాణ్యత, రుచి పెరగడంపై యాత్రికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టిటిడి పేర్కొంది.

టిటిడికి రూ.50 లక్షలు విరాళం

చెన్నైకి చెందిన పొన్నయ నాగేశ్వరన్ అనే యాత్రికుడు గురువారం టిటిడి శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టిటిడి ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బిఆర్ నాయుడుకు విరాళం డిడిని అందజేశారు.

శ్రీశైలంలో శాశ్వత వ్యర్థాల నిర్వహణ ప్లాంటు

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శ్రీశైలంలో శాశ్వత పద్ధతిలో వ్యర్థాల నిర్వహణ ప్లాంటు ఏర్పాటు చేస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు ఎవి రమణ, బివి సుబ్బారావు, ఎస్ పిచ్చయ్య అమరావతిలోని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో పట్టాభిరామ్‌ను గురువారం కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలంలో పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శ్రీశైలంలో స్వచ్ఛతను కాపాడుతామని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చారు. ప్లాస్టిక్ రహిత శ్రీశైలంగా తీర్చిదిద్దుతామని, బయోడిగ్రేడబుల్ మంచినీటి సీసాలను అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీశైలానికి ప్రతిరోజూ వేలాదిగా యాత్రికులు వస్తుండటంతో చెత్త ఎక్కువగా చేరుతుందని, పారిశుధ్య పరిరక్షణకు అన్ని చర్యలూ చేపడతామన్నారు. వ్యర్థాల నిర్వహణతో శ్రీశైలం ఆలయానికి సంపద సృష్టించే లక్ష్యంగా ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తామని చెప్పారు. శాశ్వత వ్యర్థాల నిర్వహణ ప్లాంటు ద్వారా తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి, శాస్త్రీయ పద్ధతిలో క్షేత్రంలో మొక్కల పెంపకానికి అవసరమైన సేంద్రీయ ఎరువుల తయారీ, పొడి చెత్త రీసైక్లింగ్ ద్వారా ఆలయానికి ఆదాయం లభించే మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు.

హిందూపురం బ్యాంకు దోపిడీ కేసు

మరో నిందితుడు అరెస్టు

- రూ.5.50 కోట్ల విలువవైన బంగారు ఆభరణాలు, కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సత్యసాయి జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్

ప్రజాశక్తి-హిందూపురం (సత్యసాయి జిల్లా)

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ చోరీ కేసులో కీలక నిందితుల్లో ఒకరిని ఇదివరకే జిల్లా పోలీసులు అరెస్టు చేయగా గురువారం రెండో నిందితుడిని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి బంగారు ఆభరణాలు, రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను హిందూపురంలో డిఎస్‌పి మహేష్‌తో కలిసి సత్యసాయి జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. గతేడాది జులైలో హిందూపురం మండల పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియా తూముకుంట స్టేట్ బ్యాంక్‌లో భారీ దొంగతనం జరిగింది. దొంగలు గ్యాస్ కట్టర్ల ద్వారా తలుపులు తెరిచి అందులో ఉన్న బంగారు ఆబరణాలను ఎత్తుకెళ్లారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్రంవ్యాప్తంగా సంచలనమయ్యింది. ఈ కేసును పోలీసు శాఖ చాలా సీరియస్‌గా తీసుకుంది. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా దొంగతనం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అనిల్ కుమార్ పన్వార్‌ను గతేడాది ఆగస్టులో అరెస్టు చేశారు. రెండో నిందితుడు మహమ్మద్ ఇష్రార్‌ఖాన్‌ను రాజస్థాన్ రాష్ట్రం, కరౌలి జిల్లా, సలంపూర్ గ్రామంలో అరెస్టు చేశారు. అతని నుంచి రూ. 5.50 కోట్లు విలువైన 5,500 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.3,52 లక్షలు విలువైన హోండా సిటీ కారు, రూ.48 వేలు విలువైన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మన దేశంలోని పలు బ్యాంకుల్లో దోపిడీకి పాల్పడ్డారని, ఈ కేసుల్లో జైలుకు వెళ్లొచ్చారని ఎస్‌పి తెలిపారు. అంతర్రాష్ట్ర దొంగలను చాకచక్యంగా పట్టుకున్న హిందూపురం సబ్ డివిజినల్ పోలీస్ అధికారులను, ఉమ్మడి అనంతపురం పోలీస్ సిబ్బందిని ఎస్‌పి సతీష్ కుమార్ అభినందించారు. ఈ సమావేశంలో సిఐలు ఆంజినేయులు, రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, జనర్దాన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరాణలను చూపుతున్న ఎస్పీ సతీష్ కుమార్

రూ.4,497 కోట్ల ట్రూఅప్ ప్రభుత్వమే భరిస్తుంది

- 4వ నియంత్రణ కాలం ప్రతిపాదనలపై ఎపిఇఆర్‌సి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన నాల్గవ నియంత్రణ కాలం (2019-24) ట్రూఅప్ మొత్తాన్ని చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) నిర్ణయించిన రూ.4,497 కోట్ల ట్రూఅప్ తామే చెల్లిస్తామని లేఖ రాసింది. నాల్గవ నియంత్రణ కాలానికి సంబంధించిన రూ.12,771 కోట్ల ట్రూఅప్ ఛార్జీలను విద్యుత్ పంపిణీ సంస్థలు ఎపిఇఆర్‌సికి ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఎపిఇఆర్‌సి రూ.5,933 కోట్లు ట్రూఅప్‌గా తేల్చింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం సర్దుబాటు చేసిన రూ.1,435 కోట్లు ఇందులో మినహాయించి చివరగా రూ.4,497 కోట్లుగా కమిషన్ తేల్చింది. ఇందులో ఎస్‌పిడిసిఎల్ పరిధిలో రూ.15,551.69 కోట్లు, సిపిడిసిఎల్ పరిధిలో రూ.1,163 కోట్లు, ఇపిడిసిఎల్ పరిధిలో రూ.1,783 కోట్లు చొప్పున అనుమతి ఇచ్చింది. విద్యుత్ వినియోగదారులపై ఈ భారాన్ని మోపొద్దని, తామే చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం డిసెంబరు 31వ తేదీన లేఖ రాసిందని కమిషన్ బుధవారం వెల్లడించింది.

ప్రజలకు మేలు చేసే నిర్ణయం : మంత్రి గొట్టిపాటి

ప్రజలకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సౌర, పవన, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ వంటి వినూత్న పద్ధతులతో ఉత్పత్తిని పెంచడమే కాకుండా బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను నియంత్రించామని చెప్పారు.

వైసిపి ప్రభుత్వం చేసిన పాపాలు విద్యుత్ శాఖను, రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని విమర్శించారు. ట్రూఅప్ పేరుతో రూ.32,166 కోట్ల భారాన్ని ప్రజలపై వైసిపి ప్రభుత్వం మోపిందని తెలిపారు. తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారం తగ్గించే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

తెలుగు మహాసభలో

పురస్కార గ్రహీతలు వీరే..

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యాన శనివారం నుంచి సోమవారం వరకు గుంటూరులో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు మహాసభలో ప్రదానం చేయనున్న ప్రదాన పురస్కారాల జాబితాను కన్వీనర్ గజల్ శ్రీనివాస్ గురువారం విడుదల చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఆంధ్ర శ్రీ - పూర్ణకుంభ పురస్కారాలు', సారస్వత సేవా పురస్కారాలు, జీవన సాఫల్య పురస్కారాల సత్కారాలకు పలువురు ప్రముఖులను ఎంపిక చేశారు. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసి అమరులైన వారికి, ప్రస్తుతం కృషి చేస్తున్న పలువురు ప్రముఖులకు పురస్కారాలు అందచేయనున్నట్టు ఆయన తెలిపారు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారిలో తెలుగు భాష, కళలు సాంస్కృతిక రంగాలకు చెందిన వారిని ఎంపిక చేసినట్టు తెలిపారు. సంస్థానాలకు సంబంధించి డాక్టర్ సాయికృష్ణ యాచేంద్ర, వెంకటగిరిని ఎంపిక చేశారు. సంస్థానాలకు సంబంధించి మరణానంతరం కాసుల పురుషోత్తమ కవి (సాహిత్యం-గుంటూరు), మల్లాది చంద్రశేఖర శాస్త్రి (ప్రవచన సాహిత్యం గుంటూరు), జంధ్యాల పాపయ్య శాస్త్రి (సాహిత్యం), పుల్లెల రామచంద్రుడు (సాహిత్యం, హైదరాబాద్), ద్వారం వేంకటస్వామి నాయుడు (శాస్త్రీయ సంగీతం విజయనగరం), భాష్యం చిత్తరంజన్ లలిత (సంగీతంహైదరాబాద్), బండారు చిట్టి బాబులలిత (సంగీతం శ్రీకాకుళం), సామల సదాశివ (తెలుగు సాహిత్యం అదిలాబాద్), గాయకుడు గద్దర్ (హైదరాబాద్), అందెశ్రీ (హైదరాబాద్), వంగపండు ప్రసాదరావు (విజయనగరం), అల్లు రామలింగయ్య (చలనచిత్ర నటులు పాలకొల్లు), దాసరి నారాయణరావు (దర్శకులు పాలకొల్లు), కె.విశ్వనాథ్ (దర్శకులు-హైదరాబాద్) కోట సచ్చిదానంద శాస్త్రి (హరికథ గుంటూరు), వేటూరి సుందర రామమూర్తి (చలన చిత్ర సాహిత్యం), శ్రీనివాస్ దీక్షిత్ (తెనాలి రంగస్థలం), బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి (రంగస్థలం తెనాలి), ఉషశ్రీ (తెలుగు ప్రవచనం విజయవాడ), చెల్లగుళ్ళ నరసింహారావు (వ్యక్తిత్వ వికాసంహైదరాబాద్), బొండాడ రాధా రమణ గుప్త (సాంస్కృతిక సేవ పాలకొల్లు), ఆరుద్ర (గేయ రచన చెన్నై) టెంపోరావు (తెలుగు అపరాధ పరిశోధన చెన్నై) చెళ్ళపిళ్ళ సత్యం (చలన చిత్ర సంగీతం) తదితరులకు వారి వారసులకు పురస్కారాలు అందిస్తారు.

తూమాటి దోణప్ప (భాషా సేవ) యండమూరి వీరేంద్ర నాథ్ (తెలుగు సాహిత్యం- కాకినాడ), నాగూర్ బాబు (నేపథ్య గానం గుంటూరు), కన్యాకుమారి (శాస్త్రీయ సంగీతం చెన్నై), డాక్టర్ కడిమిళ్ల వర ప్రసాద్ (అవధానం నరసాపురం), కె.వి.సత్యనారాయణ (కూచిపూడి నాట్యం, ఏలూరు), గాజుల సత్యనారాయణ (గ్రంథ ముద్రణ, పెద్దబాల శిక్ష, విజయవాడ), జటా వల్లభుల జగన్నాథం(ప్రాచీన కవిత్వం, కైకరం), బ్మిమ్ బహుముఖ (ప్రజ్ఞాశాలి హైదరాబాద్), రాజ కుమార్ వడయార్ (శిల్పి, కొత్త పేట) కెఎల్.బ్రహ్మానందం (శాస్త్రీయ సంగీతం-హైదరాబాద్), విల్సన్ శరత్ చంద్ర (సాహిత్యం-ఒంగోలు), కాటూరి వెంకటేశ్వరావు రావు (శిల్పి-తెనాలి), బులుసు వేంకటేశ్వర్లు (తెలుగు సాహిత్యం-విజయనగరం), బాలబాట పత్రిక (బాల సాహిత్యం - విశాఖపట్నం), భాష సాంస్కృతిక వేదికలు విశ్వ జననీ పరిషత్ ట్రస్ట్ (జిల్లెళ్ళమూడి), ఉపాధ్యాయ పండిత్ పరిషత్ (ఆంధ్రప్రదేశ్ కళా భారతి - విశాఖపట్నం), సరస్వతి గాన సభ (కాకినాడ), శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం - అన్నమయ కళా వేదిక బృందావనం (గుంటూరు), విజయ భావన (డాక్టర్ ఎ.గోపాలరావు విజయనగరం), పొత్తూరి రంగారావు (సాంస్కృతిక సేవ,గుంటూరు) బుద్ధా రామారావు (నాటక పరిషత్ తాడేపల్లి గూడెం), ఏడిద నాగేశ్వరరావు (పూర్ణోదయ మూవీస్), ఆకృతి సంస్థ ఆకృతి సుధాకర్ (హైదరాబాద్) షిండే చిదంబరం తోలు బొమ్మలాట (ధర్మవరం)

తూర్పు భాగవతం, 13వ తరం బొబ్బిలి ప్రవాస తెలుగు ప్రముఖులు, తెలుగు సంఘాలు డాక్టర్ ఆళ్ళ శ్రీనివాస్‌రెడ్డి, తెలుగు సాహిత్య సేవ-లక్కిరెడ్డి హనిమి రెడ్డి, తెలుగు సాంస్కృతిక సేవ - కాలిఫోర్నియా కిరణ్ ప్రభ, తెలుగు సాహిత్య డాక్యుమెంటరీ సేవ (యుఎస్ఎ) కోమటి జయరామ్, తెలుగు సాంస్కృతిక సేవ (అమెరికా) బి.వి.ఆర్.చౌదరి, (ప్రవాస తెలుగు సంఘాల సేవ తెలుగు సమాజం సింగపూర్) పార్థ సారథి, బృందావనం (మారిషస్) ఊరిమిండి నరసింహారెడ్డి (డల్లాస్), తాలంకి శ్రీధర్ (అమెరికా), ప్రవాస తెలుగు సంఘాలు - నాయకులు ఉన్నారు.

తెలుగు సంఘం సతీష్ కొండపరెడ్డి వ్యవస్థాపక అధ్యక్షులు చెషైర్ - నార్త్ వేల్స్ తెలుగు అసోసియేషన్ ముతుమూల జగన్నాథ రెడ్డి (ఐరిష్), తెలుగు సంఘం డాక్టర్ ఆర్.కాంతారావు, వేమూరి వేంకట సుందర శాస్త్రి (వారణాసి), మలేసియా తెలుగు సంఘం శ్రీకాంత్ చిత్తర్వు, గల్ఫ్ తెలుగు భాషా సేవ, దుబాయ్ డాక్టర్ పమిడిముక్కల వేంకట సాంబశివరావు తెలుగు సంఘం కెన్యా, డాక్టర్ బూరుగుపల్లి వ్యాసకృష్ణ, ఉగాండా రవీంద్రనాథ్, తీగల తెలుగు ప్రముఖులు ఒమన్ - మస్కట్ వెంకట్ కొమ్మినేని అరిజోనా తెలుగు అసోసియేషన్ యుఎస్ఎ యారా ఆదిరెడ్డి దంపతులు తదితరులు ఉన్నారు.

నాటక రంగం

గుమ్మడి గోపాల కృష్ణ (నాటకరంగం-గుంటూరు), కందిమళ్ల సాంబ శివరావు (నాటకరంగం గుంటూరు) నాయుడు గోపి (నాటక రంగం గుంటూరు)

మండల స్థాయికి కెపిఐ

- 10,970 కార్యాలయాల్లో గణన
- జిఎస్‌డిపైనా లక్ష్యాల నిర్దేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

శాఖల వారీ పనితీరును ఇకపై క్షేత్రస్థాయి నుంచి గణించాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటి వరకు రాష్ట్ర, జిల్లా స్థాయిల్లోనే ఉన్న ఈ విధానాన్ని ఇకపై మండల స్థాయి వరకు తీసుకెళ్లాలని భావిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని కార్యాలయాల్లోనూ కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్ల (కెపిఐ)ను గుర్తించాలని భావిస్తున్న ప్రభుత్వం దీనిపై అధికారులకు దిశానిర్దేశం కూడా చేస్తోంది.

ప్రస్తుతం అనేక అంశాల్లో శాఖల వారీ కెపిఐలను గణిస్తున్నారు. ఏ శాఖలు ఎలా పనిచేస్తున్నాయన్న దానిపై ప్రణాళిక శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఇకపై సచివాలయాలు, శాఖాధిపతుల కార్యాలయాల్లోనే కాకుండా జోనల్, జిల్లా, డివిజన్ స్థాయిలతోపాటు మండల స్థాయిలోనూ ప్రభుత్వ కార్యాలయాల్లో కెపిఐలను తయారుచేస్తారు. సచివాలయంలో 35 ప్రభుత్వ శాఖలు ఉండగా, శాఖాధిపతులు 147, జోనల్ స్థాయిలో 441, జిల్లా స్థాయిలో 2,898, డివిజన్ స్థాయిలో 6,202 శాఖలుండగా, మండల స్థాయిలో 10,970 విభాగాలున్నాయి. వీటన్నింటిలోనూ ఇకపై కెపిఐలు గుర్తిస్తారు.

ఆరు విభాగాల్లో కెపిఐలు

క్షేత్రస్థాయి నుంచి ఆరు ప్రధాన రంగాల్లో కెపిఐలు గుర్తించాలని నిర్ణయించారు. స్వర్ణాంధ్రకు సంబంధించిన అంశాలు, స్వర్ణాంధ్రలో లేని అంశాలు, ఉద్యోగుల హాజరు, క్యూఆర్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాలు, ఇ-ఆఫీస్ నిర్వహణ, కెపాసిటీ బిల్డింగ్‌లపై ఈ కెపిఐలు గుర్తిస్తారు. ఇలా గుర్తించిన కెపిఐలను ప్రణాళికశాఖ అధికారులు మ్యాపింగ్ చేసి అధ్యయనం చేస్తారు.

ఉద్యోగుల్లో వ్యతిరేకతపై..

మొత్తం ఆరు అంశాల్లో నాలుగు అంశాలపై ఇప్పటికే ఏర్పాట్లు కూడా పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. ఉద్యోగుల హాజరు, క్యూఆర్ ఆధారిత అభిప్రాయ సేకరణపై మాత్రం ఇంకా నిర్ణయం పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా ఉద్యోగుల హాజరు కూడా కెపిఐలోకి చేరిస్తే వారి నుంచి వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

సిఎం విదేశీ పర్యటనలపై గోప్యత ఎందుకు?

- వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు సుధాకర్‌బాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలపై గోప్యత ఎందుకు పాటిస్తున్నారో ప్రజలకు చెప్పాలని వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు టిజెఆర్ సుధాకర్‌బాబు కోరారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన జీవితం తెరిచిన పుస్తకమని చెప్పుకుంటూనే రహస్య పర్యటనలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వెళ్లింది సింగపూరా లేక లండనా అనేది జిఎడి వద్ద కూడా సమాచారం లేదని తెలిపారు. ప్రత్యేక విమానాల్లో లోకేష్, పవన్ పర్యటనలు చేస్తున్నారని, సొంత డబ్బుతో తిరుగుతున్నామంటూ మీడియాలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. వారికొచ్చే జీతాలతో ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలో తిరగడం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. ఆ ఖర్చులు ఎవరు భరిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజలపై రూ.4,500 కోట్లు విద్యుత్ భారాలు మోపేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు.

సంపాదకీయం

కార్పొరేటు ప్రేమ!

స్వదేశీ గురించి, ఆత్మనిర్భరత గురించీ ఉపన్యాసాలు దంచే మోడీ సర్కారు కార్పొరేటు పక్షపాతం మరోసారి వెల్లడైంది! ప్రభుత్వానికి రావాల్సిన పన్నులను ఎగ్గొట్టి, పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన కార్పొరేటు టెలికం కంపెనీ వొడాను నాలుగేళ్ల క్రితమే ఏలినవారు ఎంతో దయతో, పెద్ద మనసుతో ఆదుకున్నారు. నష్టాలతో సహా 49 శాతం వాటా తీసుకొని దాని ఉనికికి ఊపిరి పోశారు. అదే సందర్భంలో ప్రభుత్వరంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ విస్తరణపైనా, మనుగడపైనా తీవ్ర నిర్లక్ష్యమూ, నిరాదరణ ప్రదర్శించటమే కాదు; సాక్షాత్తూ కొందరు బిజెపి కేంద్ర మంత్రులు బాధ్యతారాహిత్యంగా నిందా వ్యాఖ్యలు చేశారు కూడా! మోడీ ప్రభుత్వం ఊహించనంత ఊతమిచ్చినా వొడా - ఐడియా (విఐ) కష్టాల్లోంచి గట్టెక్కలేదు. దీంతో, కేంద్ర ప్రభుత్వం తాజాగా మరోసారి హృదయం విశాలం చేసుకొని, రూ.87,695 కోట్ల బకాయిలపై మారటోరియం ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఐదేళ్ల తరువాత- అంటే 2031 నుంచి మొదలుపెట్టి, పదేళ్ల పాటు తీరిగ్గా చెల్లించవొచ్చని ఉపశమనం కలిగించింది. అంతేకాదు; బకాయిలపై వడ్డీని రద్దు చేసింది. వొడా - ఐడియాకు ఈ బంపర్ బొనాంజాను ప్రకటించటం ద్వారా మోడీ సర్కారు తన కార్పొరేటు మైత్రీబంధాన్ని మరోసారి బట్టబయలు చేసుకొంది. కార్పొరేట్ల సేవకు అది ఎంతగా పరితపిస్తుందో, ప్రజా ప్రయోజనాలను ఎంత నిస్సిగ్గుగా తాకట్టు పెడుతుందో చెప్పటానికి ఈ ఉదంతం ఒక ఉదాహరణ.

బ్రిటన్ నేపథ్యం ఉన్న వొడా ఫోన్ కంపెనీ 2018లో ఐడియాలో విలీనమై, వొడా - ఐడియా (విఐ)గా మారింది. అప్పుడు అందులో వొడా వాటా 49 శాతం కాగా, ఆదిత్య బిర్లా కంపెనీ వాటా 27 శాతం. వొడా ఫోనుకు దాదాపు రూ. లక్షా 80 వేల కోట్ల అప్పులు ఉన్నాయి. స్పెక్ట్రమ్ యూసేజ్ చార్జీల కింద ప్రభుత్వానికి రూ.58 వేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. విలీనం తరువాత కూడా ఈ కంపెనీ పరిస్థితి అప్పుల కుప్పగానే మిగలటంతో- 2021లో ఆ సంస్థ ఛైర్మన్ హోదాలో కుమార మంగళం బిర్లా కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాశారు. టెలికం రంగంలో గుత్తాధిపత్యం సాగితే వినియోగదారుడికి నష్టం జరుగుతుందని, కాబట్టి విఐని కాపాడాలని ఆ కార్పొరేట్ అధిపతి విన్నవించారు. దానిపై ఆగమేఘాల మీద స్పందించిన మోడీ ప్రభుత్వం తనకు రావాల్సిన బకాయిలను ఈక్విటీలుగా మార్చేసి, ఆ నష్టాల కంపెనీలో వాటాదారుగా చేరిపోయింది. అదే సమయంలో దేశం నలుమూలలా నెట్‌వర్క్ కలిగి ఉన్న భారత ప్రభుత్వ టెలికం సంస్థ బిఎస్ఎన్ఎల్ ఆధునీకరణకు అనేక అడ్డంకులు కల్పించింది. కాళ్లకు బంధాలు వేసి, కార్పొరేటు కంపెనీలతో పోటీ పడమని ఏకాకిగా వదిలేసింది. అవసరమైన సందర్భాల్లో ఊతం ఇవ్వకపోగా, వొట్టి అసమర్థ సంస్థ అని నిందలు మోపింది. ప్రజల సంస్థను ఇంతగా నిర్లక్ష్యానికి గురి చేసి, కార్పొరేటు వొడాను భుజానికెత్తుకోవటం ఎంతటి సిగ్గుమాలిన చర్యో ప్రజలకు అర్థమవుతున్నా పాలకులకు పట్టింపు లేకపోవటం నేటి దౌర్భాగ్యం!

అశేష త్యాగాలతో ఆవిర్భవించిన విశాఖ ఉక్కు కర్మాగారం పట్ల తీవ్ర నిరాదరణ కనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం- వొడా కంపెనీకి ఇన్ని అండదండలు ఎందుకిస్తోంది? సొంత గనులు కేటాయిస్తే చాలు, అద్భుతాలు సాధించే అవకాశం ఉన్న స్టీల్‌ప్లాంటును నిలువునా నిర్వీర్యం చేయటానికే ఎందుకు బరి తెగిస్తోంది? కొంత భరోసానిచ్చి, బాసటగా నిలిస్తే- ఎంతో సాధించటానికి తమ శక్తియుక్తులను ఉపయోగించగల ఉద్యోగులను, కార్మికులను ఎందుకు వదిలించుకుంటోంది? ఇలాంటి ప్రశ్నలు ప్రజల నుంచి, మేధావుల నుంచి ఎన్ని ఎదురైనా నిక్కచ్చియైన సమాధానం ఒక్కటి కూడా మోడీ ప్రభుత్వం దగ్గర లేదు. ప్రభుత్వరంగాన్ని నూటికి నూరు పాళ్లూ నిర్వీర్యం చేసి, కార్పొరేటు శక్తుల అడుగులకు మడుగులొత్తటమే దాని లాలూచీ.

ప్రజాధనంతో నిర్మితమై, కార్మికుల శ్రమతో అభివృద్ధి చెందిన ప్రభుత్వ రంగ సంస్థలను ఉనికిలో లేకుండా చేస్తే కార్పొరేట్ల లాభదాహానికి అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. తాజాగా ఇండిగో విమాన యాన సంస్థ సృష్టించిన సంక్షోభమే దీనికి నిదర్శనం. మోడీ ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే- కార్పొరేట్ల గుత్తాధిపత్యమే అన్ని రంగాలనూ ఆక్రమిస్తుంది. అది దేశానికి, ప్రజాహితానికి పెను ప్రమాదం. కాబట్టి, వొడా ఫోను మనుగడ భారాన్ని ప్రజలపై రుద్దే కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలి. బిఎస్ఎన్ఎల్‌కు, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఊతమిచ్చే కార్యాచరణ చేపట్టాలని గొంతెత్తాలి.

మహనీయుల మాట



మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు.

- డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్,
భారతదేశ రెండవ రాష్ట్రపతి.

S. Radhakrishnan

ప్రజాకళలకు దారి దీపం సఫ్దర్ హష్మీ

సందర్భం

సఫ్దర్ హష్మీ వీధినాటిక దార్శనికుడు. రంగస్థల కళాకారులకుగానీ, ఇతరేతర కళాకారులకుగానీ వీధినాటిక అంటే చిన్నచూపు. వీధినాటిక అంటే నినాదాలకు ఎక్కువ, డ్రామాకు తక్కువ అని చప్పరించే వాళ్ళు. ఇదేం కొత్తా! ఇంతకు ముందు మన దగ్గర చిందు భాగోతాలు, హరికథలు రోడ్డు మీద ఆడేవాళ్లు కదా... దీనికే ఇంత గొప్పలా? అని తేలిగ్గా తీసి పారేసేవాళ్ళూ ఉన్నారు. హరికథలు, బుర్రకథలు, చిందు భాగోతాలు ఇవన్నీ పురాణాలు, ఇతిహాసాలు ఇతివృత్తంగా సాగేవి. మా భూమి, పోతుగడ్డ, ముందడుగు వంటి నాటకాలు నాజర్ బుర్రకథ వీటికి మినహాయింపు.

వీధినాటిక ఇతివృత్తం సామాజిక జీవితం. అందుకే వీధినాటిక కేవలం ప్రయోగంగా మిగిలిపోలేదు. అలాగే వీధి నాటికను సఫ్దర్ హష్మీ ప్రయోగాత్మకంగా ముందుకు తీసుకురాలేదు. అనివార్యమైన పరిస్థితులలో తెచ్చిన ఆలోచనే తప్ప వీధినాటిక తన మేధో ఆవిష్కరణ అని సఫ్దర్ హష్మీ ఏనాడూ చెప్పలేదు.

సుధన్వా దేశ్‌పాండే

దేశంలో ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం పలుకుబడి వేగంగా దిగజారిపోతూ, మరోపక్క నుండి ప్రతిపక్షాలలో ఐక్యత నెలకొంటున్న తరుణంలో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించారు. ప్రజాతంత్ర వాదులు, అభ్యుదయ శక్తులు, వామపక్షాల మీద తీవ్ర నిర్బంధం మొదలయ్యింది. కార్మిక సంఘాలు ప్రజాసంఘాల కార్యకలాపాలు స్థంభించిపోయాయి.

అభ్యుదయ నాటకాలు ప్రదర్శించే సంఘాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేది కార్మిక యువజన, విద్యార్థి సంఘాలే. ఆయా సంఘాల కార్యకలాపాలే నిర్బంధం మూలంగా దాదాపుగా స్థంభించిపోయిన నేపథ్యంలో ప్రజా నాట్యమండలినో, జన నాట్యమంచ్‌నో, మరో నాటక సంఘాన్నో ఆర్థికంగా ఆదుకునేది ఎవరు? ఇలాంటి విపత్కర పరిస్థితులలో నాటకం ప్రదర్శించడానికి హాలు, రంగాలంకరణ, లైటింగ్, మైకు వగైరాలకు అయ్యే ఖర్చులు లేకుండా అతి తక్కువ వ్యయంతో నాటకం ప్రదర్శించడానికి అంకురార్పణ చేసింది జననాట్య మంచ్.

వీధినాటిక ఒక ప్రయోగం కాదు. పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించడంలో భాగంగా వీధినాటిక ముందుకు వచ్చింది. అటువంటి వీధినాటిక ఒక పోస్టరు లాగానో, ఒక కరపత్రంలాగానో, కవులు ఇచ్చే సందేశంలాగానో ఉంటే ఆ ప్రదర్శన గొట్టుబోతుందనీ, వీధినాటికను కళాత్మకంగా తీర్చిదిద్దాలనీ తపన పడ్డవాడు హష్మీ. పాలక వర్గాలు కళారంగాన్నీ తమ ప్రచార బాకాగా మలుచుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఏ కళారూపం అయినా అంతిమంగా ప్రజలకు చెందాలి అని విశ్వసించి కడకంటా అదే మార్గాన పయనించాడు హష్మీ. ఇవాళ దేశంలో మితవాద హిందూత్వ శక్తులది పై చెయ్యిగా ఉంది. లౌకిక, అభ్యుదయ ప్రజాతంత్ర శక్తులేమో ఈ మతతత్వ శక్తుల ప్రమాదం నుండి రాజ్యాంగాన్ని, సామాజిక జీవితాన్ని, భిన్న మతాలకు చెందిన ప్రజల మధ్యన ఐక్యతను కాపాడుకోవడం ఎలా అని ఆందోళన చెందుతున్నాయి. మతోన్మాద శక్తులను ఎదుర్కొనడానికి సఫ్దర్ జీవిత గాథలో మనకు రెండు అనుభవాలు ఉపకరిస్తాయి. మొదటిది 1986లో మత సామరస్య కమిటీ ఒకటి ఏర్పాటుచేసి ఆ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కృషి. రెండవది 1986-87లలో నిర్వహించిన అసంఘటిత రంగ కార్మికుల సమ్మెలకు కొనసాగింపుగా 1988లో ఏడు రోజులపాటు జరిగిన చారిత్రాత్మక సమ్మె. మత సామరస్య కమిటీ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించడానికి కృషి చేస్తే 86, 87-88ల నాటి సమ్మెలు వర్గ ఐక్యతను పెంపొందించే దానికి ఉపకరించాయి. మతోన్మాద శక్తులు కేవలం పరాయి మతాల మీద ద్వేషాన్ని పెంపొందిస్తూ, ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీ విడగొడుతూ తాము బలమైన రాజకీయ శక్తిగా ఎదగడానికి నిరంతరం పనిచేస్తూండగా ఈ విద్వేషకర విధ్వంసకర చీకటి శక్తులను ఓడించడానికి ప్రజాస్వామిక, అభ్యుదయ శక్తులు నిరంతరం కృషి చేస్తూ ఉండాలి. ఈ కర్తవ్య నిర్వహణకు కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయడం, కార్మిక వర్గాన్ని చైతన్యపరచడం, వర్గ ఐక్యతను పెంపొందించేలా కృషి చెయ్యడం వామపక్ష శక్తులు మీద ఉన్న గురుతర బాధ్యత.



1981లో హర్యానా లోని హిస్సార్‌లో ప్రదర్శించిన రాజకీయ నాటకం "ఆయా చునావ్"లో సఫ్దర్ హష్మీ

> **వీధినాటిక ఒక ప్రయోగం కాదు. పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమించడంలో భాగంగా వీధినాటిక ముందుకు వచ్చింది. అటువంటి వీధినాటిక ఒక పోస్టరు లాగానో, ఒక కరపత్రం లాగానో, కవులు ఇచ్చే సందేశంలాగానో ఉంటే ఆ ప్రదర్శన గొట్టుబోతుందనీ, వీధినాటికను కళాత్మకంగా తీర్చిదిద్దాలనీ తపన పడ్డవాడు హష్మీ. పాలక వర్గాలు కళారంగాన్నీ తమ ప్రచార బాకాగా మలుచుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాడు. ఏ కళారూపం అయినా అంతిమంగా ప్రజలకు చెందాలి అని విశ్వసించి కడకంటా అదే మార్గాన పయనించాడు హష్మీ.**

నేడు హష్మీ 37వ వర్ధంతి

మతోన్మాద శక్తుల చేతుల్లో అధికారం, డబ్బు, మీడియా ఉన్నాసరే ప్రజాక్షేత్రంలో నిరంతర కృషి ద్వారా మతోన్మాద శక్తులను నిలవరించడం సాధ్యపడుతుంది. అ అందుకు ప్రజా కళాకారులు భావజాల రంగంలో విస్త్రతమైన కృషి చెయ్యాల్సి ఉంటుందని జన నాట్య మంచ్ అనుభవాల నుండి హష్మీ తేల్చిచెప్పాడు.

హిందూత్వ మతోన్మాద శక్తులు బాబ్రీ మసీదు-రామజన్మభూమి వివాదాన్ని రగిలించి రెండేళ్ళు తిరగకుండానే దాన్ని ఒక స్థాయికి తీసుకువెళ్ళింది. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులలో వామపక్ష, అభ్యుదయ, ప్రజాతంత్ర లౌకికశక్తులు దేశ రాజధానిలో 1986 ఏప్రిల్ నెలలో మత సామరస్య కమిటీని ఏర్పాటు చేసి ప్రజలలో శాంతి, సోదర భావనలు నెలకొల్పడానికి కృషి మొదలు పెట్టాయి. డిసెంబరు 18న భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించాయి. ర్యాలీకి ముందు మత సామరస్య కమిటీ ఆధ్వర్యంలో 150 మొహల్లా సమావేశాలు, 20 బహిరంగ సభలు నిర్వహించారు. మత సామరస్యాన్ని కోరుతూ హిందీ, ఉర్దూ, పంజాబీ, ఇంగ్లీష భాషల్లో 40,000 పోస్టర్లు ముద్రించి నగరమంతా అతికించారు. 29,000 మత సామరస్య బ్యాడ్జీలు అమ్మారు. యం.యస్. సత్యూ సినిమా 'గరమ్ హవా' అనేకచోట్ల ప్రదర్శించారు. 39 స్కూళ్ళు నుండి 1000 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్నారు. ఆ రోజుల్లోనే మత సామరస్య కమిటీ ఆధ్వర్యంలో 30,000 మందితో శాంతి ప్రదర్శన నిర్వహించారు. ఇందులో ప్రచారం ద్వారా 15 లక్షల మందిని కలిసి మత సామరస్య అవశ్యకతను తెలియ చెప్పారు. ఇదేం చిన్న విషయం కాదు. ఆ నాటికి దేశ రాజధానిలో వామపక్ష శక్తుల బలం అంతంత మాత్రంగానే ఉండింది. అయినప్పటికీ మతోన్మాద శక్తులను అడ్డగించడానికి తన యావత్ శక్తులూ కూడగట్టుకుని ప్రజలను పెద్ద ఎత్తున కదిలించాయి. ఈ రోజుకీ మన ముందున్న సవాళ్ళకు అదే పరిష్కార మార్గం.

> **80వ దశకం నాటికి ఉన్న పరిస్థితుల కన్నా ఇవాళ్టి రోజులు మెరుగ్గా లేవు. వామపక్ష అభ్యుదయ శక్తుల బలం అప్పటిలానే పరిమితంగానే ఉంది. మతోన్మాద శక్తులు కేంద్రంలో అధికారం చేపట్టాయి. సమరశీల ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కార్మిక వర్గాన్ని బలహీనపరచడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకు వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో కార్మికులు, కష్టజీవులను ఐక్యం చేసి ముందుకు నడిపించే దానికి సాంస్కృతిక రంగంలో ఎలాంటి కృషి జరగాలో నిర్దేశించుకోవడానికి హష్మీ జీవితం తోడ్పడుతుంది.**

తమ చుట్టూ వున్న దుర్భర పరిస్థితులను ఎదిరించి చట్టపరమైన హక్కులు, జీతభత్యాలు సాధించుకోవడానికి ఢిల్లీలోని అసంఘటిత కార్మికులు 1986లో తొలిసారిగా సమ్మె చేశారు. 1987లో మూడు రోజుల పాటు సమ్మె చేశారు. 1988లో వారం రోజుల పాటు సమ్మెకు దిగారు. వాస్తవానికి ఈ సమ్మెకు పిలుపునిచ్చిన సిఐటియు సంఘ బలం సంఖ్యాపరంగా చూస్తే పరిమితం. అప్పటికే పెద్ద సంఘాలుగా పేరుపడి ఉన్న ఎఐటియుసి, ఐయన్‌టియుసి ఈ సమ్మెలకు కలిసి రాకపోగా-సమ్మెకు సమాయత్తం అవుతున్న కార్మిక వర్గాన్ని నీరసపరిచేందుకు పెద్దపెట్టున ప్రచారం చేశాయి. అలాంటి సంక్లిష్ట నేపథ్యంలో సాంస్కృతిక సేనానిగా సఫ్దర్ హష్మీ 'జనమ్' తరపున అనేక వీధినాటిక ప్రదర్శనలు ఇప్పించి, సామాజిక అభ్యుదయం కాంక్షించే ప్రొఫెసర్లు, రచయితలు, కళాకారులు వంటి మధ్య తరగతి మేధావులని సమీకరించి చారిత్రాత్మక సమ్మెకు సిద్ధమైన ఢిల్లీ అసంఘటిత కార్మిక వర్గంలో 'విశ్వాసం' బలంగా పాదుకోల్పేదానికి కృషి చేశాడు.

ఈ సమ్మె పోరాటం భారత కార్మిక వర్గ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘన విజయం సాధించింది. 1988 నాటి ఏడురోజుల సమ్మె ఈ సమ్మెదరిమిలా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులలో అసంతృప్తిని బుజ్జగించడానికైతేనేమి రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అయితేనేమి అసంఘటిత కార్మికుల కనీసవేతనాలు, కరువు భత్యం పెంచింది. ఇ.యస్.ఐ వంటి చట్టపరమైన సౌకర్యాలు కల్పించింది.

అయినా ఆ తరువాత జరిగిన సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చవిచూసింది. కేంద్రంలో సంకీర్ణ రాజకీయాల యుగం ప్రారంభం అయ్యింది. వి.పి.సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పడింది.

1986-88 మధ్య కాలంలో మతోన్మాదాన్ని ఎదుర్కొనడం, కార్మికవర్గ ఐక్యతను పెంపొందించి సమరశీల పోరాటాలు నిర్వహించడం ద్వారా పాలకవర్గ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించబడ్డాయి. ఈ ద్విముఖ పోరాటాలు విజయవంతం కావడానికి సాంస్కృతిక రంగంలో జరిగిన విశేష కృషిని అర్థం చేసుకోవడానికి సఫ్దర్ హష్మీ ఉద్యమ జీవితాన్ని చదవాలి.

80వ దశకం నాటికి ఉన్న పరిస్థితుల కన్నా ఇవాళ్టి రోజులు మెరుగ్గా లేవు. వామపక్ష అభ్యుదయ శక్తుల బలం అప్పటిలానే పరిమితంగానే ఉంది. మతోన్మాద శక్తులు కేంద్రంలో అధికారం చేపట్టాయి. సమరశీల ఉద్యమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కార్మిక వర్గాన్ని బలహీనపరచడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకు వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో కార్మికులు, కష్టజీవులను ఐక్యం చేసి ముందుకు నడిపించే దానికి సాంస్కృతిక రంగంలో ఎలాంటి కృషి జరగాలో నిర్దేశించుకోవడానికి హష్మీ జీవితం తోడ్పడుతుంది.

విమర్శలను, పొగడ్తలను సఫ్దర్ ఒకే విధంగా స్వీకరించి వీధినాటక రంగాన్ని మరింత ఉపయుక్తంగా, మరింత సృజనాత్మకంగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేశాడు.

కార్మికవాడల్లో ప్రజాకళా వారోత్సవాలు జరపాలని, కష్టజీవుల కళాతృష్ణను తీర్చడానికి కార్మిక వాడల్లో గ్రంథాలయాలు, థియేటర్‌లు నిర్మాణం కావించాలని...ఇలా ఎన్నో ప్రణాళికలు వేశాడు హష్మీ. 35 ఏళ్ళ వయసులోనే కాంగ్రెస్ గుండాల దాడిలో ప్రాణాలుకోల్పోయాడు. సఫ్దర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా అతని ఆలోచనలు, ఆచరణ, ఆశయాలను చిత్తశుద్ధితో ముందుకు తీసుకుపోవడమే అతనికి మనం అందించే ఘన నివాళి.

/ 'హల్లా బోల్ - సఫ్దర్ హష్మీ మరణం-జీవితం' ముందుమాట సంక్షిప్తంగా /

...అయినా హ్యాపీ న్యూ ఇయర్

అవీ ఇవీ

- పీపీ

> **2026 తొలి రోజు పత్రికలు చూడండి. మన సమాజంలో వున్న వైరుధ్యాలేమిటో కొట్టవచ్చినట్టు కనిపించాయి. ఒడా ఫోన్ కట్టాల్సిన 87 వేల కోట్లను కేంద్రం ప్రస్తుతానికి స్తంభింపచేసి మరో అయిదేళ్లపైగా పెద్ద రిలీఫ్ ఇచ్చింది. ఎ.పి సర్కారు 22 (ఎ) భూములకు సంబంధించి కీలక నిర్ణయాలు ప్రకటించి వాటిని గుప్పిట పెట్టుకున్న బడా బాబులకు తీయటి కబురందించింది. దాదాపు 15 లక్షల కోట్లకు పైగా బడా బాబుల రుణాలు మాఫీ చేయడం బ్యాంకులకు పెనుభారం కాగా వాటి పరిస్థితి బాగానే వుందని రిజర్వుబ్యాంకు కితాబునిచ్చింది. మరోవైపున చూస్తే కార్మికులపై పనిగంటలు పెంచే లేబర్ కోడ్లను ప్రీ నోటిపై చేస్తూ కేంద్రం దీనివల్ల వారి జీతాలు పెరుగుతాయని కొండంత అబద్ధం చెప్పేసింది. జెప్టో వంటి సప్లై కంపెనీలలో పని చేసే గిగ్ వర్కర్లు డిసెంబర్ 31న సమ్మె చేస్తామని ప్రకటించడంతో న్యూ ఇయర్ పార్సిళ్ల తాకిడిని తట్టుకోవడం కోసం వారికి అదనపు చెల్లింపులు ఇవ్వడానికి ఆఫర్లు ప్రకటించాయి కంపెనీలు. పోరాటమే మార్గమని చెబుతున్న సంకేతాలు ఇవి.**

కాలంతో పరుగు తీసే మనుషులు ఎన్ని సవాళ్లైనా ఎదుర్కొంటూ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పుకుంటూనే వుంటారు. కాని వాస్తవాలు వాటి పాత్ర అవి పోషిస్తూనే వుంటాయి. 2026 తొలి రోజు పత్రికలు చూడండి. మన సమాజంలో వున్న వైరుధ్యాలేమిటో కొట్టవచ్చినట్టు కనిపించాయి. ఒడాఫోన్ కట్టాల్సిన 87 వేల కోట్లను కేంద్రం ప్రస్తుతానికి స్తంభింపచేసి మరో అయిదేళ్లపైగా పెద్ద రిలీఫ్ ఇచ్చింది. ఎ.పి సర్కారు 22 (ఎ) భూములకు సంబంధించి కీలక నిర్ణయాలు ప్రకటించి వాటిని గుప్పిట పెట్టుకున్న బడా బాబులకు తీయటి కబురందించింది. దాదాపు 15 లక్షల కోట్లకు పైగా బడా బాబుల రుణాలు మాఫీ చేయడం బ్యాంకులకు పెనుభారం కాగా వాటి పరిస్థితి బాగానే వుందని రిజర్వుబ్యాంకు కితాబునిచ్చింది. మరోవైపున చూస్తే కార్మికులపై పనిగంటలు పెంచే లేబర్ కోడ్లను ప్రీ నోటిపై చేస్తూ కేంద్రం దీనివల్ల వారి జీతాలు పెరుగుతాయని కొండంత అబద్ధం చెప్పేసింది. జెప్టో వంటి సప్లై కంపెనీలలో పని చేసే గిగ్ వర్కర్లు డిసెంబర్ 31న సమ్మె చేస్తామని ప్రకటించడంతో న్యూ ఇయర్ పార్సిళ్ల తాకిడిని తట్టుకోవడం కోసం వారికి అదనపు చెల్లింపులు ఇవ్వడానికి ఆఫర్లు ప్రకటించాయి కంపెనీలు. పోరాటమే మార్గమని చెబుతున్న సంకేతాలు ఇవి. అయితే ఇందులోనూ చిక్కులున్నాయన్నారు గిగ్ వర్కర్లు. ఇక సంక్షేమ హాస్టళ్లలో 45 మంది వరకూ పిల్లల మరణాల పట్ల బాధ్యత లేదా అంటూ హైకోర్టు నిలదీసింది. అయితే భారీ ఖర్చుతో కార్పొరేట్ స్కూళ్ల హాస్టళ్లలో చేర్చినా అక్కడా ఒత్తిడితో బలైపోతున్నారు పిల్లలు. చివరగా వీరశివాజీ వికృతాలాపనలకు విరుగుడుగా అనసూయా భరద్వాజ్ మరోసారి బికినీ ఫోటో విడుదల చేసి 'మా స్వేచ్ఛ మాద'ని చాటుకుంటే నయన తార కూడా తనదైన వేషంతో కొత్త చిత్రం ఫోటో విడుదల చేశారు. కాలాన్ని ఎవరూ వెనక్కు మరల్చలేరు కదా?

రాజ్యాంగం మొత్తం తిరగేస్తారా?

భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి శక్తివంతమైన పాత్ర పోషించబోతున్నారనీ ఆయన హయాంలో ఏవో కీలక తీర్పులు రావచ్చునీ పరిశీలకులూ న్యాయ నిపుణులూ అంచనా వేస్తున్నారు. మొన్న మంగళవారం నాడు టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు అక్షరాలా దాన్ని బలపర్చేవిగా వున్నాయి. రాజ్యాంగ పరమైన అంశాలను నిర్ధారించడానికి అవసరమైతే ఒకటికన్నా ఎక్కువ ఏర్పాటు చేస్తానని ఆయన చెబుతున్నారు. మహిళల హక్కులు, మత విశ్వాసాలకు సంబంధించి చాలా వివాదాలున్నాయని, వాటిని తప్పక పరిష్కరిస్తానని చెప్పేశారు. ఇక్కడ మతం అన్నప్పుడు అన్ని మతాలా లేక హిందూత్వ వాదుల ఇతర మతాల చాందసులు గగ్గోలు పెట్టే అంశాలేనా అన్నది సందేహాస్పదం. ఎందుకంటే ఇతరుల చాందసాలను గురించి చెప్పడం సులభం. తమను తాము దిద్దుకోవడం దుర్లభం. ట్రిపుల్ తలాక్ ఇస్లాంలోనే వుంది గానీ బహు భార్యత్వం వంటివి ఏ ఒక్క మతానికో పరిమితం కాదు. మహిళల హక్కులను ఏ మతచాందసమూ అంగీకరించదు. మరి సిజెఐ గారి మదిలో ఏముందో తెలియదు. 'సర్' పై తీర్పు కూడా రావాల్సి వుంది. ప్రస్తుత దఫా పూర్తయ్యాకనే దాన్ని తేలుస్తామని ఆయనన్నారు. అంటే ఇప్పుడు యథాతథంగా సాగనిస్తారన్నమాట. రక్షణ కోసం పౌరులు సుప్రీం కోర్టుకు, హైకోర్టులకూ అర్ధరాత్రి అయినా రావచ్చని ఆఫర్ చేస్తున్నారు. న్యాయవాదులు కచ్చితంగా చెప్పిన సమయంలోనే వాదనలు ముగించి మిగిలింది లిఖితంగా ఇవ్వాలని ఆదేశించారు. ఇదే సమయంలో జస్టిస్ విజయ్ విష్ణోయ్, జస్టిస్ జెకె.మహేశ్వరి వంటి ప్రస్తుత సుప్రీం జడ్జిలు కొందరు ఆరెస్సెస్ అనుబంధ భారతీయ అభివ్యక్తి పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు కూడా వివాదాస్పదంగా వున్నాయి. సామాజిక సమతుల్యతకు బయటి నుంచే గాక అంతర్గత శక్తుల నుంచి కూడా ముప్పు వుందని ఆయన అన్నారు. కేవలం భాష వంటి వాటి ఆధారంగా వ్యవస్థలు ఏర్పడరాదన్నారు. ఆ సభకు హాజరైన మరో హైకోర్టు జడ్జి ఒకరు మన రాజ్యాంగం ప్రాచీన భారతీయ చేతనపై ఆధారపడి వుందన్నారు. ఇప్పటికే అభిశంసన నోటీసు పరిశీలనలో వున్న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వామినాథన్ కూడా త్వరలోనే దీపం వెలిగించేందుకు అవకాశం రావచ్చని సెలవిచ్చారు. న్యాయం ఎటు పోతున్నదో మరి చూడాలి.

ద్రాక్షారామ భీమేశ విశేషం

వెనకటి ప్రభుత్వం హయాంలో అంతర్వేది, రామతీర్థం వంటి చోట్ల ఆలయాలలో జరిగిన అవాంఛనీయ ఘటనలు దాడులు చాలా రాజకీయ సామాజిక ఉద్రిక్తతకు కారణమైనాయి. మతపరంగా దేవుళ్లపై కావాలని దాడులు చేస్తున్నారని హిందూత్వ శక్తుల ప్రేరణతో ప్రస్తుత పాలక పార్టీలు అలజడి సృష్టించాయి. అలాంటివి జరగడం అనుమతించరానిదే గానీ వాటి ఆధారంగా మతాల మధ్య వివాదం పెంచుకోవడం కూడా సరికాదు కదా. అప్రమత్తంగా వుండి ముందే జరక్కుండా చూడటం, తర్వాతనైనా సత్వరంగా నిందితులను పట్టుకోవడం జరగాలి. కాని గతంలో మనం చూసిన అనుభవం భిన్నం. తిరుపతి లడ్డూతో సహా చాలా అంశాలు అలాగే పరిణమించి ఇంకా కొనసాగుతున్నాయి కూడా. అప్పుడు ఆందోళనలు చేసిన వారే ఇప్పుడు రాజ్యం చేస్తున్నా ఈ మధ్య ద్రాక్షారామంలో శివలింగం ధ్వంసం ఘటన భిన్నంగా ముగియడం సంతోషకరం. స్థానిక పూజారికీ ఒక యువకుడికీ మధ్యన వివాదం వల్ల అతడే ఈ పని చేసినట్టు తేల్చడమే గాక పట్టుకుని మీడియా ముందు చూపించారు. ఇది మంచిపనే. కానీ గతంలోఇదే సంయమనం చూపించి వుంటే బాగుండేది కదా? పైగా అంతర్వేది ఘటనను సిబిఐ విచారణకే అప్పగించారు. ఒక ఉన్మాది చేశాడని అప్పుడు పోలీసులు చెప్పినా వివాదం పెంచారు. ప్రధాన పార్టీలు అధికారంలో వున్నా లేకున్నా ఒకే ప్రమాణం పాటించాలి కదా?



అర్ణబ్ గోస్వామి యూ టర్న్ నిజమా?

అరివీర భయంకర ఆర్భాట కేసరి అర్ణబ్ గోస్వామి వారెందుకో గొంతు మార్చినట్టు కనిపిస్తున్నా ఇది టెంపరరీ మాత్రమేనంటున్నారు మీడియా పరిశీలకులు.. తను చెప్పదలుచుకుంది చెప్పడానికి నేషన్ వాంట్స్ టు నో అని గావు కేకులు పెడుతుంటారు. ఇండిగో, ఢిల్లీ కాలుష్యం, ఆరావళి పర్వతసానువుల్లో గనుల తవ్వకం అనే మూడు అంశాల్లో ఇటీవల మోడీ సర్కారును వ్యతిరేకిస్తూ మాట్లాడాననిపించారు. ఇండిగో ఉదంతంలో ఉత్సవ విగ్రహం వంటి రామ్మోహన్ నాయుడుపై విరుచుకుపడ్డారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేఖాగుప్తాను తప్పు పట్టారు. ఆరావళి తీర్పునిచ్చిన అప్పటి సిజెఐ గవాయ్‌తో గొడవ పెట్టుకున్నారు. అయితే మూలవిరాట్టు జోలికి పోలేదు. గోస్వామి లెవల్‌కు అది కూడా ఆశ్చర్యమే! దీనిపై నాలుగు కారణాలు చెబుతున్నారు. మొదటిది-మోడీ సర్కారు విధానాలు ఆయన కూడా పూర్తిగా సమర్థించలేనంత అధ్వాన్న స్థితికి చేరాయి. రెండు-ఈ మాత్రమైనా మాట్లాడకపోతే తనను జర్నలిస్టుగా పరిగణించడం జరగదనే భయం పట్టుకుంది. మూడు-కనీస రేటింగు నిలబెట్టుకోవాలంటే ఇక ఎంతో కొంత భిన్న స్వరం వినిపించవలసిందే. నాలుగు-మత జాతి విద్వేషాలపైనా, ప్రభుత్వ పరమైన అవినీతి వ్యవహారాలపైనా చర్చ తగ్గించాలంటే ఇలాంటి వాటితో వేడి పెంచడం ఉత్తమ మార్గం అనుకుంటున్నారు. ఇది కూడా ఎన్నాళ్లో చూడాలి గాని నిజంగా ఏదో మారిపోయాడనుకోగలమా?

★

జనవాక్యం

జనావళిని కాపాడే ఆరావళి

ఆరావళి శ్రేణి అతి పురాతన పర్వతాల, గుట్టల వరుస. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు, నాలుగు రాష్ట్రాల్లో వ్యాపించి ఉత్తర భారతానికి రక్షణ గోడగా నిలిచాయి. ఆ శ్రేణి వల్ల థార్ ఎడారి తూర్పు దిశగా వ్యాపించడం లేదు. ఇసుక తుఫాన్లకు అడ్డుగోడ. ఆ యా రాష్ట్రాలకు నీటి ఎద్దడి రానీయకుండా భూగర్భాన్ని రీచార్జ్ చేస్తున్నాయి. పచ్చదనం నిండుగా ఉండి ఉత్తర భారతానికి ఊపిరితిత్తులుగా పిలవబడుతున్నాయి. అలాగే ఆ ప్రాంతంలో విలువైన ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయి. గనుల తవ్వకాలకు అనుమతుల విషయమై ఆరావళి శ్రేణి ప్రాంతం అనేక నిర్వచనాలకు గురవుతుంది. అందులో ఒకటి అధికారికమైంది. ఆ ప్రాంతంలో 100 మీటర్ల ఎత్తు కన్నా ఎక్కువగా ఉన్న భూభాగాలు లేదా ఒక దానికి మరొకటి 500 మీటర్ల కన్నా తక్కువ దూరంలో ఒక వరుసలో ఉండడం ప్రాతిపదికన ఆరావళిగా గుర్తించడం. ఈ నిర్వచనం ప్రకారం అయితే తొంభై శాతం ఏరియా గనుల తవ్వకాలకు లోనవుతుందని పర్యావరణ నిపుణుల ఆందోళన. పైగా ఆ ప్రాంతంలో ఎక్కడ తవ్వకాలు జరిగినా ఆ ప్రాంతమంతా నష్టపోతుంది తప్ప గిరిగీతల ప్రకారం నష్టం పరిమితమవ్వదు. ఈ నిర్వచనాన్ని సరే అంటూ సుప్రీం గతంలో తీర్పు ఇచ్చింది. ఇప్పుడు దాన్ని స్టే చేస్తూ ఈ విషయమై మరింత లోతుగా అధ్యయనం జరగాలని, అంతవరకూ గనుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వరాదంటూ అభిప్రాయపడింది. ఇది సమంజసం. ఇప్పటికే పర్యావరణ విధ్వంసంతో అనేక దుష్ప్రభావాలు చోటు చేసుకుంటున్నాయి. ఆరావళి కొండలు జనావళిని కాపాడే చేతులు. పాలకులు ఆ చేతుల్ని గౌరవించాలి తప్ప కీడు తలపెట్టరాదు.

- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, విజయనగరం.

ఖర్సాన్ అమరవీరుల కుటుంబాల గుర్తింపు

- జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్

రాంచీ : ఖర్సాన్ అమరవీరుల కుటుంబాలను గుర్తించేందుకు ఒక కమిటీని నియమించనున్నట్లు జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ పేర్కొన్నారు. ఖర్సాన్ నరమేధంలో ప్రాణాలు అర్పించిన గిరిజనులకు సెరైకెలాలోని సాహిద్ స్థల్‌లో గురువారం ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గువా పోలీస్ కాల్పుల ఘటనలో మరణించిన అమరవీరుల వలె తగిన గౌరవం కల్పించేలా ఖర్సాన్ గిరిజన అమరవీరుల కుటుంబాలను వారితో సంబంధం ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు త్వరలో ఒక కమిటీని నియమించనున్నామని అన్నారు. జల్, జమీన్, జంగిల్‌తోపాటు గిరిజన కమ్యూనిటీ, వారి హక్కుల కోసం, ఆదివాసీ యోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని చెప్పారు. గిరిజనుల ప్రయోజనాల కోసం అత్యున్నత త్యాగం చేసిన గిరిజన వీరులకు నివాళులు అర్పించేందుకు కొల్హాన్ ప్రాంతం నుండి మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సాహిద్ స్థల్‌కి చేరుకుంటారని అన్నారు. గిరిజన అమరవీరులను మరిచిపోలేరని, వారి జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోవని, వారి త్యాగం వల్లే గిరిజనులు నేడు సంతోషంతో జీవిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం సాహిద్ స్థల్‌లో నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలో ప్రజలకు అంకితం చేస్తామని అన్నారు.

1948 జనవరి 1న సెరైకెలా-ఖర్సాన్ జిల్లా (అప్పటి విభజించని బీహార్‌లో భాగం) ఒడిశాలో విలీనాన్ని వ్యతిరేకిస్తూ, జల్, జమీన్, జంగిల్‌ను రక్షించడానికి ప్రత్యేక జార్ఖండ్ రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన వందలాదిమంది గిరిజనులపై పోలీసులు కాల్పులు జరపడంతో వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు.

లొసుగులమయంగా బెంగాల్ ఎస్ఐఆర్

- ఆందోళనలో మతువాలు
- స్థానిక ఎన్నికల అధికారుల ప్రమేయం లేకుండానే తొలగింపులు
- బాధితుల్లో హిందూ శరణార్థులే అధికం : సిపిఎం నేత కాంతి గంగూలీ

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తీవ్రమైన అవకతవకలు, లోపాలు, లొసుగులు, అసమానతలు నెలకొన్నాయి. మతువాలు - పూర్వపు తూర్పు బెంగాల్ నుండి వచ్చిన వలసదారులను మినహాయించడం అటువంటి అవకతవకల్లో ఒకటి. ఫిబ్రవరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని వార్తలు వస్తున్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియను, సజావుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా జరిపేందుకు మరింత సమయం కేటాయించాలని సిపిఎం సీనియర్ నేత కాంతి గంగూలీ డిమాండ్ చేశారు. టిఎంసి ఎంపీల ప్రతినిధి బృందం బుధవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను కలిసి ఒక మెమొరాండం సమర్పించింది. ఎస్ఐఆర్‌లోని అవకతవకలను సరిదిద్దాలని కోరింది.

మతువాల భయాందోళనలు : తమ కమ్యూనిటీలో చాలామందికి 'వారసత్వ డేటా' లేనందున ఓటర్ల జాబితాలో తమ పేర్లు తొలగిస్తారనే భయాందోళనలు బంగ్లాదేశ్‌కు చెందిన హిందూ శరణార్థులు ప్రధానంగా వున్న మతువా కమ్యూనిటీలో వ్యక్తమవుతున్నాయి. సబార్ ఇనిస్టిట్యూట్ నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడైన అంశాలు వీరి ఆందోళనలను మరింత పెంచాయి. మతువాల ఆధిపత్యం కలిగిన నియోజకవర్గాల్లో గణనీయంగా ఓటర్ల తొలగింపులు జరిగినట్లు ఆ సర్వేలో వెల్లడైంది. వీరిలో చాలామందిని 'శాశ్వతంగా తరలిపోయారు' లేదా 'ఆచూకీ తెలియలేదు' అనే కేటగిరీల్లో చేర్చారు. ఇప్పటికే సామాజికంగా, ఆర్థికంగా వెనకబడి వున్న ఈ కమ్యూనిటీకి చెందిన వారి పేర్లు తాజాగా ఓటర్ల జాబితాలో లేకపోవడం గమనార్హం.

ఎస్ఐఆర్ ప్రక్రియలో వ్యవస్థాగత తప్పులు

వ్యవస్థలోని సాంకేతిక సమస్య ముఖ్యంగా 2002నాటి ఓటర్ల జాబితా డేటా అసంపూర్తిగా మార్పిడి కావడంతో మ్యాపింగ్ సమస్య తలెత్తింది. ఓటర్లుగా జాబితాలో చేర్చాల్సినవారిని 'మ్యాపింగ్ చేయనివారు'గా ముద్ర వేసే పరిస్థితికి దారి తీసింది. ఈ వ్యవస్థాగతమైన తప్పు వృద్ధుల్లో, వికలాంగుల్లో ఆందోళనలకు, ఇబ్బందులను కలిగించే అవకాశం వుంది.

స్థానిక ఎన్నికల అధికారుల ఆందోళనలు

ఒక వ్యక్తి చట్టబద్ధమైన ఓటరు అవునా, కాదా అని నిర్ణయించగలిగే స్థానిక ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల (ఇఆర్‌ఓ) చట్టబద్ధమైన పాత్రను ఈ ప్రక్రియలో పక్కకు నెడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు పాత్ర లేకుండా చేయడం, ఓటర్ల తొలగింపు నోటీసులు ఆటోమేటిక్‌గా రూపొందే కేంద్రీకృత పోర్టల్ ఎన్నికల కమిషన్ వద్దే వుండడం పట్ల ఇఆర్‌ఓలు, ఎఇఆర్‌ఓలు ఆందోళనలు, అభ్యంతరాలు వెలిబుచ్చుతున్నారు. ఓటరు పేరు తొలగింపు నోటీసులు జారీ చేయాల్సిన బాధ్యత చట్టప్రకారం ఇఆర్‌ఓలది, జాబితానుండి వారి పేర్లను తొలగించడానికి ముందుగా వారు చెప్పేవి వినేందుకు కనీసం అవకాశం వుండేది. తాజా పరిస్థితుల్లో ఆ అవకాశం వుండడం లేదు. కొన్ని కేసుల్లో ఇఆర్‌ఓల ప్రమేయం అసలు వుండడం లేదు. దీంతో వారిలో గందరగోళం నెలకొంది. పేర్లు ఎందుకు తొలగించారో తెలుసుకునే హక్కు ప్రజా ప్రాతినిధ్య చట్టం నిబంధనల మేరకు ఓటర్లకు వుంది. కానీ ఇక్కడ అది ఉల్లంఘించబడుతోంది.

బాధితులు హిందూ శరణార్థులే

- సిపిఎం నేత కాంతి గంగూలీ వ్యాఖ్యలు

ఎస్ఐఆర్ చాలా పెద్ద సవాలుగా మారిందని సిపిఎం సీనియర్ నేత, మాజీ మంత్రి కాంతి గంగూలీ వ్యాఖ్యానించారు. ఈ ప్రక్రియను మరింత సజావుగా, ఎలాంటి అవకతవకలు లేకుండా కచ్చితంగా సాగించాలంటే మరింత సమయం కేటాయించాల్సిన అవసరం వుందని ఆయన స్పష్టం చేశారు. కేవలం రెండు మూడు నెలల్లో పూర్తి చేయడానికి బదులుగా సుదీర్ఘకాలంలో అమలు చేయాల్సి వుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సాగుతున్న ఈ ప్రక్రియ వల్ల అధికంగా ప్రభావం పడేది హిందూ శరణార్థులపైనే అని అన్నారు. వారంతా బంగ్లాదేశ్ నుండి పారిపోయి పశ్చిమ బెంగాల్‌లో స్థిరపడిన హిందువులేనన్నారు. 82 ఏళ్ల కాంతి గంగూలీ శుక్రవారం డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాల్సి వుంది. భారతదేశం చాలా పెద్ద దేశమని, జనాభా ఎక్కువని, ఇటువంటి చోట్ల ఓటర్ల జాబితాను మరింత మెరుగైన రీతిలో సవరించాలంటే మరింత సమయమివ్వక తప్పదని అన్నారు. "నేను సుందర్‌బన్స్ ప్రాంతానికి చెందిన వ్యక్తిని. బంగ్లాదేశ్ నుండి వచ్చి ఇక్కడ నివసిస్తున్న హిందువులు పెద్ద సంఖ్యలో వున్నారు. తాజా ప్రక్రియ వల్ల ప్రభావం పడేది వారిపైనే' అని అన్నారు. ఓటర్లు గందరగోళపడకుండా, ఊహాగానాలు, నిర్ధారణ కాని అంశాలు ప్రచారమవకుండా వుండేలా ఎన్నికల కమిషన్ సక్రమ మార్గదర్శకాలు జారీ చేయాలని గంగూలీ సూచించారు.

కొత్త సంవత్సర వేడుకల్లో ఘోరం

- స్విస్ బార్‌లో మంటలు చెలరేగి 40మంది మృతి
- వందమందికి పైగా గాయాలు

క్రాన్స్-మోంటానా (స్విట్జర్లాండ్) : నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తుండగా స్విట్జర్లాండ్‌లో విషాదం చోటు చేసుకుంది. స్విస్ ఆల్ప్స్ బార్‌లో చెలరేగిన మంటల్లో 40 మంది ప్రాణాలు కోల్పోయారు. వందమందికి పైగా గాయపడ్డారని పోలీసులు గురువారం తెలిపారు. క్రాన్స్ మోంటానా టౌన్‌లో విలాసవంతమైన ఆల్పైన్ స్కై రిసార్ట్‌లోని లీ కాన్‌స్టెలేషన్ బార్‌లో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహిస్తుండగా, గురువారం తెల్లవారుజామున 1.30గంటల సమయంలో మంటలు చెలరేగాయని చెప్పారు. ఈ ఘటన ఉగ్రవాద దాడి కాదని, అగ్ని ప్రమాదమని స్పష్టం చేశారు. ఆ సమయంలో బార్‌లో వందమందికి పైనే వున్నారు. ప్రముఖ టూరిస్ట్ కేంద్రం కావడం, పైగా హాలిడే సీజన్ అయినందున చనిపోయిన వారిలో మెజారిటీ వ్యక్తులు టూరిస్ట్‌లేనని పోలీసు ప్రతినిధి తెలిపారు. మృతుల్లో వివిధ దేశాలకు చెందినవారు వున్నారని చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హెలికాప్టర్లను కూడా రంగంలోకి దించారు. వేడుకల సందర్భంగా బార్‌లో మంటలు చెలరేగుతున్న వీడియోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. సంగీత కచేరి సందర్భంగా బాణాసంచా కాల్చారని, అప్పుడే పెద్ద పేలుడు జరిగి మంటలు ఎగసిపడి వుండవచ్చని స్విస్ మీడియా వార్తలు పేర్కొంటున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఎఐ ప్రయోజనాలు అందరికీ అందాలి

- రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ : కృత్రిమ మేధస్సు (ఎఐ)ను 'భారీ అవకాశం'గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభివర్ణించారు. దీని ప్రయోజనాలు అందరీ అందేలా చూసుకోవడం చాలా అవసరమని ముర్ము తెలిపారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ గురువారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. స్కిల్ ఇండియా మిషన్‌కు చెందిన స్కిల్లింగ్ ఫర్ ఎఐ రెడినెస్ (ఎస్ఒఎఆర్) కింద ఈ కార్యక్రమం జరిగింది. సామాజిక, ఆర్థిక, సాంకేతిక అడ్డంకులను తగ్గించడానికి ఎఐను ఉపయోగించుకోవాలని రాష్ట్రపతి సూచించారు. దేశంలో ఎఐ రంగాన్ని అభివృద్ధి చేయడానికి, ఎఐ నిపుణుల కొరతను తీర్చడానికి డేటా సైన్స్, ఎఐ ఇంజనీరింగ్, డేటా అనలిటిక్స్ వంటి నైపుణ్యాలు ప్రభావవంతమైన పాత్ర పోషిస్తాయని రాష్ట్రపతి తెలిపారు. రాబోయే ఏళ్లలో దేశ జిడిపి, ఉద్యోగాల సృష్టి, ఉత్పాదకతకు దోహదపడటంలో ఎఐ గణనీయమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, స్కిల్ ది నేషన్ ఛాలెంజ్ లక్ష్యం ఎఐ అభ్యాసం, ఆవిష్కరణలను భారీ ఎత్తున ప్రోత్సహించడమేనని రాష్ట్రపతి తెలిపారు.

ఆ ఒప్పందంపై సంతకం చేయను

- జెలెన్‌స్కీ వ్యాఖ్యలు
- ఉక్రెయిన్ దాడిలో 24 మంది మృతి : రష్యా

కీవ్ : ఉక్రెయిన్‌కు నష్టం చేసే బలహీన ఒప్పందంపై సంతకం చేయబోనని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉక్రేనియన్లు దాదాపు నాలుగేళ్ల యుద్ధంతో అలసిపోయారని చెప్పారు. ఇది రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మన్ ఆక్రమణ కంటే ఎక్కువ కాలమన్నారు. యుద్ధం ముగియాలని ఉక్రెయిన్ కోరుకుంటోందని, లొంగిపోవడానికి సిద్ధంగా లేమని అన్నారు. యుద్ధాన్ని పొడిగించే "బలహీనమైన" శాంతి ఒప్పందంపై తాను సంతకం చేయనని ఆయన స్పష్టం చేశారు. "నా సంతకం ఒక బలమైన ఒప్పందంపై ఉంటుంది, ప్రతి సమావేశం, ప్రతి ఫోన్ కాల్, ప్రతి నిర్ణయం ఇప్పుడు దాని గురించే " అని ఆయన అన్నారు. ఉక్రెయిన్ అంతమైపోయేలాంటి ఒప్పందాన్ని కోరుకోవడం లేదని అన్నారు. గత వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఫ్లోరిడాలో జరిగిన చర్చల్లో శాంతి ఒప్పందాన్ని రూపొందించామని జెలెన్‌స్కీ తెలిపారు. ఆ శాంతి ఒప్పందం 90 శాతంపై ఆంగీకారం ఉందని, 10 శాతంపై మాత్రమే వ్యతిరేకత ఉందన్నారు. ఆ 10 శాతంలోనే సమస్య అంతా ఉందని, శాంతిని, ఉక్రెయిన్, యూరప్ ప్రజలు ఎలా జీవించాలో నిర్ణయించేది ఆ 10 శాతమేనంటూ చెప్పుకొచ్చారు.

ఖోరిలో డ్రోన్ దాడి.. 24 మంది మృతి..

నల్ల సముద్రం తీరంలో నూతన సంవత్సర వేడుకలు జరుగుతున్న సమయంలో రిసార్ట్ పట్టణం ఖోర్లీలోని ఒక హోటల్‌పై ఉక్రెయిన్ డ్రోన్స్ దాడి చేశాయి. ఈ దాడిలో 24 మంది మృతి చెందారు. జెలెన్‌స్కీ ఒకవైపు శాంతి గురించి మాట్లాడుతూ మరోవైపు దాడులకు తెగబడుతుందని రష్యా ప్రతినిధి వ్లాదిమిర్ సాల్డో విమర్శించారు. అంతకు ముందు రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై డ్రోన్ దాడి జరిగిన సంగతి తెలిసిందే. జెలెన్‌స్కీ మాటల్లో నిజాయితీ లేదని రష్యా ఫెడరేషన్ కౌన్సిల్ చైర్మన్ వాలెంటినా మాత్వియాంకో తెలిపారు. ఈ దాడి ద్వారా రష్యా తమ లక్ష్యాలను త్వరగా సాధించాలనే సంకల్పాన్ని బలపరిచిందని అన్నారు. వచ్చే వారం జెలెన్‌స్కీ యూరోపియన్ యూనియన్ నాయకులతో భేటీ కానున్నారు. ఈ దాడిపై ఉక్రెయిన్ స్పందించకపోవడం గమనార్హం.

మధ్యప్రదేశ్ మంత్రి అసహనం

- జర్నలిస్టుపై అసభ్యపదజాలం
- సర్వత్రా ఆగ్రహంతో క్షమాపణలు

ఇండోర్ : తాగునీటి కాలుష్యం వల్ల ప్రజలు మరణిస్తున్నా ఎందుకు రక్షిత తాగునీటిని అందించడం లేదని, ప్రైవేటు ఆసుపత్రులకు వేలాది రూపాయలు చెల్లించిన బాధితులకు ఎందుకు రిఫండ్ చేయలేదని ప్రశ్నించిన జర్నలిస్టును మధ్యప్రదేశ్ మంత్రి మంత్రి కైలాష్ విజయ్‌వర్గియా అభ్యంతరకర పదంతో దూషించారు. దీనిపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమవడంతో క్షమాపణలు చెప్పారు. మంత్రి నియోజకవర్గమైన ఇండోర్‌లోని భగీరథపురా ఏరియాలో డయేరియాతో 10మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ అంశంపై బుధవారం రాత్రి మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి కైలాష్ విజయ్‌వర్గియా మీడియా సమావేశం నిర్వహించారు. భగీరథపురా ఏరియాలో అనేకమంది రోగులు డయేరియాతో బాధపడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్నారని, ఆ బిల్లుల రీఫండ్ ఎందుకు రాలేదని ఓ జర్నలిస్టు ప్రశ్నించారు. "వదిలేయండి, ఊరికే అనవసరపు ప్రశ్నలు వద్దు" అని వ్యాఖ్యానించారు. దానితో ఈ ప్రశ్నలు వేసిన జర్నలిస్టుకు, మంత్రికి మధ్య వాదన చెలరేగింది. దీంతో, మంత్రి విచక్షణ కోల్పోయి, కోపంతో కెమెరా ఎదుట అభ్యంతరకరమైన మాట వాడారు. బిజెపి నేతలు అహంకారంతో వ్యవహరిస్తున్నారని, మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ప్రతిపక్ష కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విజయ్‌వర్గియా వెంటనే విచారం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. తన మాటలు తప్పుగా దొర్లాయని, అందుకు విచారిస్తున్నానని ప్రకటన చేశారు. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ ఘటనపై స్పందిస్తూ, భగీరథపురా ఏరియాలో నీరు కలుషితమై డయేరియా తలెత్తిందని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మంత్రి వ్యాఖ్యలపై స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటివరకు డయేరియాతో 10మంది మరణించగా, 212మంది ఆస్పత్రి పాలయ్యారు. ఇందుకు సంబంధించి ఒక అధికారిని డిస్మిస్ చేశారు. మరో ఇద్దరిని సస్పెండ్ చేశారు. దర్యాప్తు కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

జాబితాలు మార్చుకున్న భారత్, పాక్

- పాక్ జైళ్లలో 257 మంది భారతీయులు
- అందులో 199 మంది మత్స్యకారులు

న్యూఢిల్లీ : భారత్, పాక్‌లు ఖైదీలు, అణుకేంద్రాల జాబితాలను మార్చుకున్నాయి. గత ఒప్పందాల ప్రకారం ఇరు దేశాలు జాబితాలను మార్చుకున్నాయి. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. 1988న డిసెంబర్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం రెండు దేశాలు తమ దేశాల్లోని అణువిద్యుత్ కేంద్రాలపై దాడులు నిషేదం. అలాగే ఆయా దేశాల్లోని అణు కేంద్రాల జబితాను పరస్పరం మార్చుకోవాలి. దీని ప్రకారం జాబితాలు మార్చుకున్నామని పాక్ విదేశీ వ్యవహారాల ప్రతినిధి తాహీర్ ఆంద్రాబి మీడియాకు తెలిపారు. భారత హై కమిషన్ కార్యాలయంలో ఈ జాబితాను అందజేసామన్నారు. అలాగే 2008 కాన్సులర్ యాక్సెస్ ఒప్పందం ప్రకారం ఖైదీల జాబితాను మార్చుకున్నామన్నారు. పాక్ జైళ్లలో 257 మంది ఖైదీలున్నారని, వారిలో 199 మంది మత్స్యకారులని, మరో 58 మంది సాధారణ పౌరులని తెలిపారు. వీరి జాబితాను ఇస్లామాబాద్‌లోని భారత హై కమిషన్‌కు అందజేసామని తెలిపారు. ద్వైపాక్షిక ఒప్పందాల్లో భాగంగా రెండు దేశాలు ప్రతీ సంవత్సరం జనవరి, జులై నెలల్లో జబితాలు మార్చుకుంటాయని ఆయన తెలిపారు.

ఇక వందేభారత్ స్లీపర్

- త్వరలో కొల్‌కతా- గౌహతి మధ్య ప్రారంభం

న్యూఢిల్లీ : ఇక వందేభారత్‌లో స్లీపర్ రైలు పట్టాలెక్కనుంది. వందేభారత్ స్లీపర్ రైలును ముందుగా కొల్‌కతా - గౌహతి మార్గంలో త్వరలో ప్రారంభించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులు మీదుగా ఈ రైలు ప్రారంభిస్తామని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లోని హౌరా, అస్సాంలోని గౌహతి మధ్య నడిచే ఈ వందేభారత్ రైలు టిక్కెట్ ధరలు విమానయాన ఛార్జీల కంటే తక్కువగానే ఉంటాయని తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఈ సర్వీసును ప్రారంభించే అవకాశముందని, రెండు మూడు రోజుల్లో తేదీ నిర్ణయమవుతుందని చెప్పారు.న ప్రస్తుతం గౌహతి-హౌరా విమాన ఛార్జీలు రూ.6 వేల నుంచి రూ.8 వేలు ఉన్నాయని, 'వందేభారత్ రైలులో ఆహారంతో సహా థర్డ్ ఏసి ఛార్జీ సుమారు రూ. 2,300, సెకెండ్ ఏసి ఛార్జీ రూ. 3 వేలు, ఫస్ట్ ఏసి రూ. 3,600గా ఉంటాయని చెప్పారు.

ఓడలపై కొనసాగుతున్న అమెరికా దాడులు

- తాజా దాడిలో ఐదుగురు మృతి

వాషింగ్టన్ : పసిఫిక్ సముద్రంలో మాదక ద్రవ్యాల రవాణా జరుగుతోందని ఆరోపిస్తూ ఓడలపై అమెరికా సైన్యం తాజాగా జరిపిన దాడిలో ఐదుగురు మరణించారు. ఈ దాడుల నుండి బయటపడిన వారి ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో తమ దళాలు మూడు ఓడలపై దాడి చేశాయని అమెరికా సైనిక దక్షిణ కమాండ్ తెలిపింది. 'మొదట దాడిలో ఒక ఓడపై దాడి చేశాం. మాదక ద్రవ్యాలు రవాణా చేస్తున్న ముగ్గురు ఉగ్రవాదులు చనిపోయారు. మిగిలివారు రెండు ఓడలను వదిలేసి సముద్రంలో దూకి దూరంగా వెళ్లిపోయారు.

మా సైన్యం ఆ ఓడలను సముద్రంలో ముంచేసింది' అని దక్షిణ కమాండ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఆ తర్వాత మరో రెండు ఓడలపై దాడులు చేశామని దక్షిణ కమాండ్ మరో ప్రకటన విడుదల చేసింది. మొత్తంగా తాము జరిపిన దాడుల్లో ఐదుగురు చనిపోయారని పేర్కొంది. ఎనిమిది మంది సముద్రంలో దూకేశారని దక్షిణ కమాండ్ తెలిపింది. దాంతో వారికోసం కోస్ట్ గార్డ్ సిబ్బంది సీ-130 యుద్ధ విమానాన్ని రంగంలోకి దింపింది. మాదక ద్రవ్యాల రవాణాపై నిఘా పెట్టామన్న పేరుతో అమెరికా ఇటీవలి కాలంలో ఓడలపై ముమ్మరంగా దాడులు చేస్తోంది. గత సెప్టెంబర్ నుంచి కరేబియన్, పసిఫిక్ జలాలలో 30 దాడులు జరగగా, 110 మంది చనిపోయారు.

కాల్పుల విరమణ కాదు.. ఊచకోత!

- ఐదు లక్షల మందితో ఇస్తాంబుల్‌లో భారీ ప్రదర్శన
- పాలస్తీనాకు సంఘీభావంగా టర్కీలో వెల్లువెత్తిన మద్దతు

ఇస్తాంబుల్ : ఇజ్రాయిల్ నరమేధాన్ని వ్యతిరేకిస్తూ, పాలస్తీనాకు సంఘీభావంగా లక్షలమంది ఇస్తాంబుల్‌లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. గడ్డకట్టే చలిని సైతం లెక్క చేయకుండా నగరంలోని చారిత్రాత్మక గలాటా బ్రిడ్జిపై ఈ భారీ ప్రదర్శన చేపట్టారు. ఐదు లక్షల మంది ప్రజలు ఈ మార్చ్‌లో పాల్గొన్నారని పోలీసు వర్గాలు తెలిపాయి. అత్యంత అమానుషంగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం గాజాలో అమలవుతోందని చెబుతున్న కాల్పుల విరమణ 'పాలస్తీనియన్లపై నెమ్మదిగా సాగుతున్న ఊచకోత తప్ప మరొకటి కాదు' అని వారు తీవ్రంగా నిరసించారు. కాల్పుల విరమణ గాజాలో అర్థవంతమైన ఉపశమనాన్ని తీసుకువచ్చిందంటూ చెప్పుకోవడాన్ని వారు ఖండించారు. ఇది నిజమైన కాల్పుల విరమణే కాదని స్పష్టం చేశారు. ఈ నిరసన ప్రదర్శనలో పాలస్తీనా, టర్కీ జెండాలను ప్రదర్శించడంతో పాటు "మేము మౌనంగా ఉండబోం", "పాలస్తీనాను మరిచిపోం" అని నినాదాలు చేశారు. 'ఫ్రీ పాలస్తీనా' అంటూ లెబనాన్‌కి చెందిన గాయకుడు పాటతో సహా పలువురు వక్తలు ర్యాలీనుద్దేశించి ప్రసంగించారు.

టర్కీలోని ఫుట్‌బాల్ క్లబ్‌తో పాటు 'నేషనల్ విల్ ప్లాట్‌ఫామ్' ఆధ్వర్యంలో ఈ నిరసన ప్రదర్శన జరిగింది. సుమారు 400కి పైగా పౌర సంఘాలు ఈ ర్యాలీలో భాగస్వామ్యమయ్యాయంటే గాజాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న అమానుష దాడులపై ప్రజల ఆగ్రహం ఏ స్థాయిలో వుందో అర్థమవుతోంది. గాజాపై అమానుష దాడులను నిరసిస్తూ టర్కీ చేపడుతున్న నిరసన ప్రదర్శనల్లో ఇది భారీ ప్రదర్శనగా నిలిచింది. ఈ నిరసన చూస్తుంటే పాలస్తీనా మద్దతుపై రాజకీయాలకు అతీతంగా జాతీయ ఏకాభిప్రాయం వ్యక్తమవుతోందని మీడియా సంస్థలు వ్యాఖ్యానించాయి. కొత్త సంవత్సరం తొలి రోజునే ప్రజలు తమ మద్దతును తెలియచేయాలనుకున్నారని పేర్కొన్నాయి. గాజాలో ఏం జరుగుతోందో ప్రపంచం మరిచిపోకూడదని గుర్తు చేయడానికే ఈ ప్రదర్శన అని వ్యాఖ్యానించాయి.



ఇస్తాంబుల్‌లో భారీ ప్రదర్శన చేపట్టిన ప్రజలు

ఆందోళనకరంగా జర్నలిస్టుల హత్యలు

- ప్రపంచవ్యాప్తంగా 128 మంది మృతి
- అంతకుముందు ఏడాదితో పోలిస్తే 2025లో పెరుగుదల
- జైళ్లలో 553 మంది.. ఐదేళ్లలో రెట్టింపు : ఐఎఫ్‌జె వెల్లడి

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టుల హత్యలు తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నాయి. 2025లో ప్రపంచవ్యాప్తంగా 128 మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌జె) ఈ విషయాన్ని వెల్లడించింది. వీరిలో సగం మందికి పైగా జర్నలిస్టులు మధ్యప్రాచ్యంలోనే మరణించటం గమనార్హం. ఈ సంఖ్య 2024తో పోలిస్తే పెరిగిందని ఐఎఫ్‌జె వివరించింది. "ఇది కేవలం గణాంకాలు కావు.. మా సహచరుల కోసం ఇది ప్రపంచస్థాయి రెడ్ అలర్ట్" అని ఐఎఫ్‌జె ప్రధాన కార్యదర్శి ఆంథోనీ బెల్లాంజర్ అన్నారు. ప్రత్యేకంగా పాలస్తీనా ప్రాంతాల్లో పరిస్థితిపై ఐఎఫ్‌జె తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయిల్ - హమాస్ మధ్య గాజాలో కొనసాగుతున్న యుద్ధంలో 2025లో 56 మంది జర్నలిస్టులు మరణించారని ఐఎఫ్‌జె పేర్కొన్నది. ఇంత చిన్న ప్రాంతంలో, ఇంత తక్కువ సమయంలో ఇన్ని మరణాలు తాము ఎన్నడూ చూడలేదని బెల్లాంజర్ చెప్పారు. భారత్‌తో పాటు యెమెన్, ఉక్రెయిన్, సూడాన్, పెరూ సహ ఇతర దేశాల్లో కూడా జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. ఈ దాడులకు బాధ్యులైన వారికి శిక్షలు పడటం లేదని, ఇటువంటి చర్యలను ఖండిస్తున్నామని బెల్లాంజర్ పేర్కొన్నారు. న్యాయం జరగకపోతే.. జర్నలిస్టులను హత్య చేసే వారికి అది ప్రోత్సాహం ఇస్తుందని ఆయన హెచ్చరించారు.

జైళ్లలో 553 మంది జర్నలిస్టులు

ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 553 మంది జర్నలిస్టులు ప్రస్తుతం జైళ్లలో ఉన్నారని ఐఎఫ్‌జె వెల్లడించింది. గత ఐదేళ్లలో ఈ సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా నమోదు కావటం గమనార్హం. ఇక రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ గణాంకాల ప్రకారం 2025లో విధి నిర్వహణలో 67 మంది జర్నలిస్టులు మరణించారు. యునెస్కో మాత్రం ఈ సంఖ్యను 93గా పేర్కొన్నది.

వెనక్కి తగ్గిన లోక్‌పాల్

- బిఎండబ్ల్యూ కార్ల టెండర్ రద్దు
- విమర్శల ఎఫెక్ట్

న్యూఢిల్లీ : బిఎండబ్ల్యూ కార్ల టెండర్ విషయంలో లోక్‌పాల్ వెనక్కి తగ్గింది. ఒక్కొక్కటి రూ.70 లక్షల విలువైన ఏడు బిఎండబ్ల్యూ కార్ల కొనుగోలుకు టెండర్ ఆహ్వానించడంపై విమర్శలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లోక్‌పాల్ ఆ కార్ల టెండర్‌ను రద్దు చేసింది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలను వెల్లడించాయి. లోక్‌పాల్ చైర్మెన్, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఖాన్విల్కర్ సహా ఏడుగురు జ్యుడీషియల్, నాన్- జ్యుడీషియల్ సభ్యుల కోసం కొన్ని నెలల క్రితం లోక్‌పాల్ బిఎండబ్ల్యూ కార్ల టెండర్‌ను ఆహ్వానించింది. ఎంపికైన విక్రయదారు బిఎండబ్ల్యూ కార్లను నడిపే విధానంపై ఏడు రోజులు తమ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలని, ఈ ఖర్చును కూడా వారే భరించాలని షరతు విధించింది. దీంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే మోడీ ప్రభుత్వంలో లోక్‌పాల్ పనితీరేంటో తేలిపోయిందని, అవినీతిపై పోరాడాల్సింది పోయి విలాసవంతమైన కార్ల కొనుగోలుకు లోక్‌పాల్ సిద్ధమైందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

ఫాస్టాగ్ యూజర్లకు ఊరట

న్యూఢిల్లీ : ఫాస్టాగ్ యూజర్లకు ఊరట కల్పిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఎఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కార్లు, జీపులు, వ్యాన్లకు కొత్తగా జారీ చేసే ఫాస్టాగ్‌లకు నో యువర్ వెహికల్ (కెవైవి) ప్రక్రియను నిలుపు చేసింది. ఫిబ్రవరి 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని ఎన్‌హెచ్‌ఎఐ తెలిపింది. దీని వలన లక్షలాది మంది వాహదారులకు ప్రయోజనం చేకూరనుంది. వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ కెవైవి ప్రక్రియ కారణంగా ఫాస్టాగ్ యాక్టివేషన్‌లో జాప్యం జరుగుతున్నట్లు ఎన్‌హెచ్‌ఎఐ గుర్తించి ఈ నిబంధనను తొలగించింది. అలాగే, ఇప్పటికే కార్లకు జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా కెవైవి అవసరం లేదని ఎన్‌హెచ్‌ఎఐ స్పష్టం చేసింది. ఫాస్టాగ్‌ను సక్రమంగా అతికించకపోవడం, దుర్వినియోగం వంటి సందర్భాల్లో మాత్రమే కెవైవి అవసర పడుతుందని సంస్థ తెలిపింది.

కాగా, ఫాస్టాగ్ ఇష్యూ చేసేటప్పుడే బ్యాంకులు వాహన్ డేటాబేస్‌లోని వివరాలను వెరిఫై చేసి యాక్టివేట్ చేస్తాయి. అయితే ఫాస్టాగ్ అసలైన వాహనానికే లింక్ చేసే ఉందా.. విండ్ షీల్డ్‌కు సరిగా అతికించారా.. లేదా.. అనే విషయాలు తెలుసుకోవడం కెవైవి ప్రధాన లక్ష్యం. ఈ ప్రక్రియలో వాహనదారులు వాహనం ముందు, సైడ్ వ్యూ ఫోటోలు, ఆర్‌సి, విండ్‌షీల్డ్‌కు అతికించిన ఫాస్టాగ్ స్టిక్కర్ ఫోటోలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కెవైవి నిబంధన తొలగింపుతో ఆ ఇబ్బంది తొలగనుంది.

కొత్త సంవత్సరానికి శుభ స్వాగతం

నూతన సంవత్సరం
నూతన సంవత్సరం
కొత్త కొత్త ఆశలతో
వచ్చింది సంవత్సరం

గడిచిన ఆ చెడును వదిలి
జరగబోయే మంచిని తలచి
సాగాలి మన జీవితం
సాహసమే నీకు బలం

ప్రణాళికలు లేకుంటే
పదనిసలే జీవనం
పొదుపన్నది లేకుంటే
భవిత అంధకారం

చదువులో ముందుండాలి
సంస్కారం కలిగివుండాలి
పక్కవారి మేలును తలచే
మంచి గుణం మనకుండాలి.

ఎదుగుతూనే ఒదిగుండాలి
పదుగురితో కలిసుండాలి
మంచి చెడు తెలిసుండాలి
మనసు మంచిదవ్వాలి

విద్యార్థికి చదువే భవిత
చదువుతోనే ఎదుగును యువత
అనవసరపు ఆలోచనలు
పనికిరావు ఆవేశాలు

చదువే నీ మనసవ్వాలి
చదువే నీ గుణమవ్వాలి
తల్లిదండ్రుల ఆనందానికి
చిరునామా నీవే కావాలి

కొత్త కొత్త ఆలోచనలకు
పదును పెట్టాలోయ్

చరవాణి సంస్కృతికి
బానిసవయి పోకోయ్

పనికిరాని వాటిని చూసి
పక్కదారి పట్టకు బాబు
పరిణతి అన్నది నీకుంటే
పదుగురు నిను మెచ్చేరోయి

విషయాలన్నీ తెలుసుకో
వివేకంతో నడచుకో
తల్లిదండ్రుల పేరును నిలుపు
అదేలే అసలైన గెలుపు

– కూచిమంచి నాగేంద్ర,
91821 27880.

ఒయాసిస్సు

'ఎ' డారి ఎదలో బిడారులు
'ఏ' కాంత డబారు జీవన నెలవులు
'ఐ' శ్వర్యం ఎంతున్నా ఎందుకు!

'ఒ' ఎడారి బిడారిలో ఒయాసిస్సు
'ఓ' ప్రకృతి దివ్య వర యశస్సు
'ఔ' నంటారా! కాదంటారా!

'క' ష్ట సుఖాల జీవనయానాలు
'గ' ల గల పారే గంగలా
'చ' రాచరం సాగిపోతుంది!

'జ' గతిపై మోదాలు ఖేదాలు
'ట' పటప రాలిపోయే తెప్ప చినుకులు
'డ' బ్బుల వలలో బంది బ్రతుకులు!

'త' లపుల తపనలో మెదిలే ఉషస్సు
'ద' ప్పిక తీర్చే ఒయాసిస్సు
'న' వ జీవన నావకు ఆశీస్సు!

– పట్లోళ్ల బక్కారెడ్డి, 97053 15250.

నేను గీసిన బొమ్మ

సలీమ్ అఖిల్,
5వ తరగతి,
ఎంపిపిఎస్ రామచంద్రాపురం,
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పుస్తక ప్రపంచం పిలుస్తోంది!



పిల్లల్లో, పెద్దల్లో మంచి ఆలోచన, ఆత్మస్థైర్యం, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాలు పెంపొందించే ఏకైక మార్గం పుస్తక పఠనం. ఏటా జనవరిలో విజయవాడలో జరుపుకునే పుస్తక మహోత్సవంలో వేల వేల పుస్తకాలు ఒకేచోట కొలువు తీరతాయి. సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగల మాదిరిగానే పుస్తక ప్రేమికులకు ఇదే పెద్ద పండుగ. కొత్త ఏడాది ప్రారంభమైన రెండోరోజే ఈ పుస్తక మహోత్సవం ప్రారంభమవుతుంది. గత మూడున్నర దశాబ్దాలుగా ఈ పండగను సంక్రాంతికి ముందు నిర్వహిస్తుంటం ఆనవాయితీగా వస్తోంది. ఈ పుస్తక మహోత్సవం అక్షర ప్రేమికులను ప్రేమారా స్వాగతిస్తోంది.

నేటి నుంచి విజయవాడ 36వ పుస్తక మహోత్సవం

భావితరాలకు పుస్తక విజ్ఞానాన్ని అందించి వారు అత్యుత్తమ పౌరులుగా తయారుకావాలనే లక్ష్యంతో విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ (విబిఎఫ్‌ఎస్) 1990 నుంచి ఏటేటా జనవరిలో పుస్తక మహోత్సవాలను నిర్వహిస్తోంది. ఈ ఏడాది 36వ పుస్తకమహోత్సవం జనవరి 2 నుంచి 12వ తేదీ వరకూ జరగనుంది. గతేడాది 220 స్టాళ్లతో నిర్వహించిన ఈ పుస్తక మహోత్సవం ఈ ఏడాది ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజిఎంసి) స్టేడియంలో 250 స్టాళ్లతో పుస్తక ప్రియులను అలరించనుంది. స్టేడియంలోని 250 వరకూ స్టాళ్లలో అన్ని తరగతుల పాఠకులను అలరించేందుకు పుస్తకాలు సుందరంగా ర్యాకుల్లో పేర్చి వుంచారు. ఉత్తరాంధ్ర, ఉమ్మడి కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాలతోపాటు రాయలసీమ, తెలంగాణా రాష్ట్రం ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి కూడా పెద్దఎత్తున సందర్శకులు వచ్చి వీక్షిస్తుంటారు. వేలాదిగా తరలివచ్చే అక్షర ప్రేమికులతో విజయవాడలో జాతర వాతావరణం కనిపిస్తుంటుంది. పాత, కొత్త పుస్తకాలను ఈ పుస్తక ప్రదర్శనల్లో ఉంచారు. కొనుగోలుచేసిన పుస్తకాలకు 10 శాతం రాయితీ ఇస్తామని నిర్వాహకులు ప్రకటించారు. ప్రవేశం ఉచితం కావటంతో నిత్యం వేలాదిమంది ఈ ప్రదర్శనను తిలకించి వారికి అవసరమైన పుస్తకాలను కొనుగోలు చేసుకునే అవకాశం ఉంది.

సరికొత్తదనం...

నేషనల్ బుక్ ట్రస్ట్ ఇచ్చిన ఊతంతో విబిఎఫ్‌ఎస్ నాటి నుంచి నేటి వరకూ పుస్తక సంస్కృతిని విస్తరింపజేస్తూనే ఉంది. ఈ ఉత్సవం జరిగే అన్ని రోజులూ విజయవాడ నగర వాసులకు తమ ఇళ్లలో పుస్తకాల రూపంలో మధుర జ్ఞాపకాలవుతాయి. భావితరాలకు అక్షర నిధులవుతాయి. కళలు, సాంస్కృతిక రాజధానిగా వెలుగొందుతున్న విజయవాడ నగర వాసులకు పుస్తక మహోత్సవంతో విడదీయరాని బంధం ఉంది. దేశవ్యాప్తంగా పేరొందిన ప్రచురణ సంస్థలు తమ ప్రచురణల ప్రదర్శనలతోపాటు విక్రయాలు కూడా చేపడుతుంటాయి. సాహిత్యం, గణితం, విజ్ఞానం, ఆధ్యాత్మికం ఇలా అన్ని రంగాలకు సంబంధించిన పుస్తకాలను పబ్లిషర్స్ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది రచయితల కోసం ప్రత్యేకంగా రెండు స్టాళ్లను విబిఎఫ్‌ఎస్ కేటాయించింది. వీటిలో రచయితలు వారి రచనలను స్వయంగా ప్రదర్శించటంతోపాటు విక్రయించుకునే అవకాశం కూడా ఇచ్చింది.

సాహిత్య సభలు, పుస్తకావిష్కరణలు

పుస్తక మహోత్సవంలో భాగంగా శుక్రవారం నుంచి 12 వరకూ సాహిత్యసభలు, పుస్తకావిష్కరణలు, చర్చాగోష్ఠులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మహోత్సవ ప్రాంగణానికి ఈ ఏడాది విబిఎఫ్‌ఎస్ వ్యవస్థాపక సభ్యులు వడ్లమూడి విమలాదేవి, ప్రధాన వేదికకు ప్రముఖ రచయిత బి.వి.పట్టాభిరామ్ పేరు పెట్టారు. ప్రధాన వేదికపై శతజయంతి సభలు నిర్వహించనున్నారు. ఇతర సాహిత్య కార్యక్రమాలు కూడా జరగనున్నాయి. చిన్నారులకు పుస్తక పఠనంపై అవగాహనా కార్యక్రమాల కోసం ప్రతిభా వేదికను ఏర్పాటు చేశారు. క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత పోటీలతోపాటు మ్యాజిక్‌షో కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పలు ప్రదర్శనలు జరగనున్నాయి.

6న పుస్తక ప్రియుల పాదయాత్ర

పుస్తక పఠన ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు ఏటేటా పుస్తక ప్రియుల పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ప్రచురణ సంస్థల ప్రతినిధులతోపాటు రచయితలు, వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. 6న సిద్ధార్థ కళాశాల నుంచి ఐజిఎంసి స్టేడియం వరకూ ఈ జరిగే ఈ పాదయాత్ర బుక్‌ఫెస్టివల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభ సభ జరుగుతుంది.

– టి.మనోహర్ నాయుడు
అధ్యక్షులు, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ

నవ తరానికి స్వాగతం

పుస్తక ప్రచురణ రంగంలోకి యువత ఉత్సాహంగా ముందుకు వస్తుండటం ఎంతో సంతోషదాయకం. కడలి, అజు, ఒక, అన్వేషికి, ఛాయా లాంటి సంస్థలు మంచి ప్రాచుర్యం పొందుతున్నాయి. పుస్తక మహోత్సవంలో ప్రకృతి, పర్యావరణం, ట్రాన్స్‌జెండర్లు, గిరిజన, దళిత, బహుజన సాహిత్యం, మానవ హక్కులు వంటి 15 నుంచి 20 వైవిధ్యమైన అంశాలపై కొత్తగా పుస్తకాలు వచ్చాయి. పాతికేళ్ల ప్రచురణ రంగం, కవిత, నవల, విమర్శ, అనువాద సాహిత్యం, కథ, బాలసాహిత్యంపై సదస్సులు కూడా ఉన్నాయి. ఆయా అంశాలకు సంబంధించిన విస్తారమైన పుస్తక సంపద ఈ ఉత్సవంలో కొలువై వుంది.

– కె.లక్ష్మయ్య
కార్యదర్శి , విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ



జి. ఇషా,
3వ, గ్రేడ్,
డబ్లిన్, కాలిఫోర్నియా (యు.ఎస్).

మా చిరునామా రంగవల్లి

మెయిల్ ఐడి : jeevanapageps@gmail.com,
వాట్సాప్ : 83329 25496

'హనీ' గ్లింప్స్ విడుదల

నవీన్ చంద్ర, దివ్య పిళ్లై కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో 'ఓవిఎ' ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కరుణ కుమార్ తెరకెక్కిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. న్యూ ఇయర్ కానుకగా చిత్రబృందం ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఫిబ్రవరి 6న ఈ సినిమా థియేటర్లలో విడుదలకి సిద్ధమవుతోంది.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో

కొత్త ఏడాది సందర్భంగా పలు చిత్రబృందాలు తమ చిత్రాల ఫస్ట్ లుక్‌లని, గ్లింప్స్‌ని విడుదలచేశాయి. ఇందులో సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' చిత్రం కూడా ఉంది. గురువారం ఈ చిత్రం నుండి గ్లింప్స్ విడు దలైంది. అలాగే రవితేజ నటిస్తున్న 'భర్త మహాశయులు', బాబీ సింహా నటిస్తున్న 'ప్రొడక్షన్ నెంబర్ : 1', 'బూకీ', గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న, భూమిక నటిస్తున్న 'యుఫోరియా', కొత్త నటీనటులతో తెరకెక్కుతోన్న 'గోదారి గట్టుపైన' వంటి చిత్రాల నుండి కొత్త లుక్ ఉన్న ఫోటోలని చిత్రబృందాలు వరుసగా విడుదల చేశాయి.

వేసవికి 'చెన్నై లవ్ స్టోరీ'

కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'చెన్నై లవ్ స్టోరీ'. సాయి రాజేష్ ఈ సినిమాకు కథను అందించడమే కాకుండా, నిర్మాతగా కూడా వ్యవహరిస్తు న్నారు. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కెఎన్‌తో కలిసి రాజేష్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీ గౌరి ప్రియ హీరోయిన్‌గా నటిస్తున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా ఈ మూవీ నుంచి చిత్ర బృందం విడుదల తేదీని ప్రకటించారు.

ఈ సినిమాను సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. మణిశర్మ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. విశేషం.

కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం

నూతన సంవత్సరం సందర్భంగా నైని స్టూడియోస్ బ్యానర్‌పై నైని సత్తిబాబు నిర్మాతగా, గిరి చిన్నా దర్శకత్వంలో కొత్త సినిమా షూటింగ్ ప్రారంభమైంది. నైని రజని కెమెరా స్విచ్చాన్ చేయగా, సురేంద్రకుమార్ (బాబు) క్లాప్ కొట్టారు. అనీష్ ఎ నాయర్ గౌరవ దర్శకత్వం వహించారు. జగదీష్ సుర్ల లిరిక్స్, షేక్ బాజీ మ్యూజిక్ అందిస్తున్నారు. కథానాయిక సుస్మిత, కెమెరామెన్ సంతోష్ నాని, కొరియోగ్రాఫర్ ఆర్య భీమపల్లి, కోనసీమ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేష్ పంచాది తదితరులు పాల్గొన్నారు.

మార్ష్‌కు పగ్గాలు..

టి20 ప్రపంచకప్‌కు ఆసీస్ జట్టు ప్రకటన

సిడ్నీ: భారత్–శ్రీలంక వేదికగా ఫిబ్రవరిలో జరిగే ఐసిసి టి20 ప్రపంచకప్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) జట్టును ప్రకటించింది. 15మంది ఆటగాళ్లతో కూడిన జట్టుకు మిచెల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. యాషెస్ సిరీస్‌లో గాయపడ్డ కమిన్స్‌తోపాటు హేజిల్ వుడ్, టిమ్ డేవిడ్‌లకు కూడా చోటు లభించింది. జట్టును ప్రకటించే క్రమంలో సెలక్షన్ కమిటీ ఛైర్మన్ జార్జి బెయిలీ మాట్లాడుతూ.. 'కమిన్స, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ వేగంగా కోలుకుంటున్నారు. ఈ ముగ్గురూ టోర్నమెంట్ నాటికి ఫిట్‌గా ఉంటారు' అని తెలిపాడు. బిగ్‌బాష్ లీగ్‌లో ఆడుతూ టిమ్ డేవిడ్ గాయపడ్డాడు. హేజిల్‌వుడ్ యాషెస్ సిరీస్‌లో గాయపడి చీలమండ నొప్పితో టోర్నీకి దూరమయ్యాడు.

జట్టు: మార్ష్(కెప్టెన్), బార్ట్‌లెట్, కానెల్లీ, కమిన్స్, టిమ్ డేవిడ్, గ్రీన్, ఎల్లిస్, హేజిల్‌వుడ్, హెడ్, ఇంగ్లిస్, కున్హేమన్, మ్యాక్స్‌వెల్, షార్ట్, స్టొయినీస్, జంపా.

ఆ మూడు సమస్యలు అధిగమిస్తే..

మూడు ఐసిసి టైటిళ్లు మనవే...

2026లో అండర్-19, రెండు టి20 ప్రపంచ కప్ టోర్నీలు

2026లో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) ప్రధానంగా ఆ మూడు ప్రశ్నలపై దృష్టి సారిస్తే మంచిది. 2025 ఏడాదిలో ప్రధానంగా ఆ మూడు ప్రశ్నలే అభిమానులను తీవ్ర మానసిక క్షోభకు గురిచేశాయి. అందులో ఒకటి టి20ల్లో సూర్యకుమార్ యాదవ్ ప్రదర్శన కాగా.. రెండోది టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకొనే ఏకపక్ష నిర్ణయాలు. ఇక మూడోది స్వదేశంలో టీమిండియా ఆడే టెస్టుల్లో సిరీస్ కోల్పోవడం. 2026లో కనీసం ఆ మూడు సమస్యలను టీమిండియా అధిగమిస్తే.. ఈ ఏడాది జరిగే మూడు ప్రపంచకప్ టైటిళ్లు భారత్‌కు దక్కనున్నాయి. జనవరిలో ఐసిసి అండర్–19 వన్డే ప్రపంచకప్ జరగనుంది. అలాగే ఫిబ్రవరిలో ఐసిసి టి20 ప్రపంచకప్, జూన్‌లో మహిళల టి20 ప్రపంచకప్‌లు జరగనున్నాయి. ఈ మూడు టైటిళ్లను భారతజట్టు కైవసం చేసుకోవాలంటే పై సమస్యలన్నింటినీ అధిగమించాల్సి ఉంది.

సూర్యకుమార్ యాదవ్ ఫామ్

టి20 స్పెషలిస్ట్ బ్యాటర్‌గా పేరున్న సూర్యకుమార్ యాదవ్.. ఈ ఫార్మాట్‌లో సారథ్యం వహించిన అనంతరం బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్నాడు. అతడు ఆ బాధ్యతలు చేపట్టకముందు రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. 2024 టి20 ప్రపంచకప్ ముందు వరకు సూర్యకుమార్ యాదవ్ భారతజట్టు అత్యుత్తమ టి20 బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే ఐసిసి ర్యాంకింగ్స్‌లోనూ టాప్ ర్యాంక్‌లో నిలిచాడు. ఆ అనుభవంతోనే అతడికి రోహిత్ రిటైర్మెంట్ తర్వాత బిసిసిఐ పగ్గాలు అప్పగించింది. 2024 జులైలో శ్రీలంక, బంగ్లాదేశ్‌లతో జరిగిన సిరీస్‌లలో అతడు బ్యాటింగ్‌లో అదరగొట్టాడు. 2024 అక్టోబర్ 12న బంగ్లాదేశ్‌పై కేవలం 35బంతుల్లోనే 75పరుగులు చేశాడు. అందులో ఐదు సిక్సర్లు, ఎనిమిది ఫోర్లు ఉన్నాయి. ఆశ్చర్యకర విశేషమేమిటంటే ఈ ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్ చివరిసారిగా అర్ధసెంచరీ కొట్టింది అప్పుడే. 2025లో సూర్యకుమార్ యాదవ్ మొత్తం 22 టి20 మ్యాచుల్లో కేవలం రెండుసార్లు మాత్రమే 25 పరుగుల స్కోర్‌ను దాటాడు. ఆసియాకప్‌లో పాకిస్తాన్‌పై అత్యధికంగా 47పరుగులు చేశాడు. మరో విశేషమేమిటంటే.. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా ఉన్న 7 సిరీస్‌లను టీమిండియా కైవసం చేసుకుంది. 2025లో టీమిండియా ఒక్కసారి కూడా ఈ ఫార్మాట్‌లో సిరీస్ ఓడిన దాఖలాలు లేవు. మరో 40రోజుల్లో టి20 ప్రపంచకప్ ప్రారంభం కానున్న దృష్ట్యా అతడు ఫామ్‌ను నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మిస్టర్ 360 డిగ్రీస్‌గా పేరున్న సూర్యకుమార్.. కెప్టెన్ అయ్యాక బ్యాటింగ్‌పై మరింత శ్రద్ధగా ఆడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కోచ్ గౌతమ్ గంభీర్ ఏకపక్ష నిర్ణయాలు..

టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ గత ఏడాది తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు అతనికి చెడ్డ పేరు తీసుకొచ్చాయి. గత ఏడాది ఆసియాకప్ సందర్భంగా రాహుల్ ద్రావిడ్ నుంచి కోచ్ బాధ్యతలు అందుకున్న గంభీర్.. తొలిసారే జట్టుకు ఆసియాకప్ టైటిల్‌ను అందించాడు. 2025 ఆసియాకప్ టోర్నీ టి20 ఫార్మాట్‌లో జరగడం, దుబాయ్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగడం టీమిండియాకు కలిసొచ్చింది. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీని రోహిత్ శర్మ సారథ్యంలో గౌతం గంభీర్ కోచ్‌గా ఉన్న దశలోనే కైవసం చేసుకుంది. ఈ రెండు టైటిళ్లను అందించడంతో గంభీర్ కోచ్‌గా సక్సెస్ అయ్యాడని అంతా అనుకున్నారు. అసలు కథ అప్పుడే మొదలైంది. ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా చేజిక్కించుకున్న తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టెస్టులకు గుడ్ బై చెప్పారు. ఆఘ మేఘాలమీద వీరిద్దరు టెస్ట్‌లకు గుడ్‌బై చెప్పడానికి గల కారణాలేమిటో ఎవరికీ తెలియలేదు. గౌతమ్ గంభీర్ ప్రధాన కారణమని ఆ తర్వాత సామాజిక మాధ్యమాల్లో పలు విమర్శలు వెల్లువెత్తాయి. యువ క్రికెటర్లకు ప్రాధాన్యతనిచ్చే క్రమంలోనే వీరిద్దరి చేత సుదీర్ఘ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పించాడని విమర్శలు గుప్పుమన్నాయి. 2025–27 డబ్ల్యుటిసి ఫైనల్‌కు టీమిండియా చేయాలంటే ఇంకా 9మ్యాచుల్లో కనీసం 6మ్యాచుల్లో గెలవాల్సి ఉంది. కనీసం 9టెస్టుల్లో 6గెలుపు, ఒక డ్రా, 2ఓటమితో 59.3%సగటుతో భారతజట్టు డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరే ఛాన్స్ ఉంది.

స్వదేశీ టెస్ట్ సిరీసుల్లో ఓటములు...

2024లో గౌతం గంభీర్ కోచ్‌గా బాధ్యతలు అందుకున్న తర్వాత తొలిసారి భారతజట్టు స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 0–3తో కోల్పోయి వైట్‌వాష్‌కు గురైంది. గత ఏడాది దక్షిణాఫ్రికా జట్టు భారత పర్యటనకు వచ్చి 2–0తో టెస్ట్ సిరీస్‌ను చేజిక్కించుకుంది. స్పిన్నర్లకు స్వర్గధామమైన భారత పిచ్‌లపై విదేశీ జట్టు బౌలర్లు చెలరేగితే.. టీమిండియా బౌలర్లు నిరాశపరుస్తున్నారు. ఇది అభిమానులను తీవ్రంగా కలచివేస్తోంది. 2013 ఫిబ్రవరి నుంచి 2024 అక్టోబర్ వరకు భారత గడ్డపై జరిగే టెస్టుల్లో గొప్ప రికార్డు ఉన్న టీమిండియా.. ఈ రెండేళ్లలో రెండుసార్లు టెస్ట్ సిరీస్‌లను కోల్పోవడం అభిమానులను నిద్రపట్టకుండా చేసింది. ఆ రెండు టెస్టు సిరీస్‌లు కూడా గౌతమ్ గంభీర్ కోచ్‌గా బాధ్యతలు అందుకున్న తర్వాతే జరగడం మరో విశేషం. దీంతో 2026లో బిసిసిఐ ప్రధానంగా ఆ మూడు సమస్యలపై దృష్టి సారిస్తే.. క్రీడాభిమానులు ఆశించిన ఫలితాలు, మరికొన్ని ఐసిసి టైటిళ్లు టీమిండియాకు దక్కుతాయి.

– స్పోర్ట్స్ కరస్పాండెంట్

లారీ ఢీకొని 52 గొర్రెలు మృత్యువాత

- 25 గొర్రెలకు గాయాలు

ప్రజాశక్తి - చిప్పగిరి

అతివేగం, అజాగ్రత్తగా వచ్చిన లారీ గొర్రెల మందపైకి దూసుకెళ్లిన ఘటనలో 52 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 25 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున చిప్పగిరి పోలీసు స్టేషన్ పరిధిలోని కుందనగుర్తి గ్రామ బస్టాప్ సమీపంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... అనంతపురం జిల్లా పామిడి మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన ముసలప్పగారి రామచంద్ర జీవనంలో భాగంగా సుమారు 300 గొర్రెలను మేపుకుంటున్నారు. గొర్రెల మందను చిప్పగిరి నుంచి నేమకల్లు గ్రామానికి తోలుకుంటూ వెళుతుండగా, తమిళనాడు రాష్ట్రానికి చెందిన లారీ చిప్పగిరి నుంచి ఆలూరు వైపు అతివేగంగా వెళ్తూ కుందనగుర్తి బస్టాప్ సమీపంలో గొర్రెల మందపైకి దూసుకొచ్చింది. ఈ ప్రమాదంలో 52 గొర్రెలు మృతి చెందడంతో రైతుకు దాదాపు రూ.ఐదు లక్షల ఆర్థిక నష్టం వాటిల్లింది. గొర్రెల పెంపకమే జీవనాధారం కావడంతో తీవ్రంగా నష్టపోయినట్లు బాధితుడు వాపోయారు. ఘటనపై చిప్పగిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రుణాల కోసం నిరీక్షణ

- ఎస్‌సి, బిసి, కాపు కార్పొరేషన్ రుణాలపై తొండాట
- ఏడాదిన్నర గడిచినా ఒక్క రుణమూ ఇవ్వని దుస్థితి

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎస్‌సి, బిసి, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసిపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన కూటమి ఇప్పుడు అదేబాటలో నడుస్తోంది. కూటమి సర్కార్ వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇప్పటి వరకూ కార్పొరేషన్ రుణాలు ఒక్కటీ ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించి మధ్యలో అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రభుత్వం.. మళ్లీ ఆ ఊసే మరిచిపోయింది. దీంతో వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి సర్కార్ నడుస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎస్‌సి, బిసి, కాపు కార్పొరేషన్ రుణాలపై జనాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. కార్పొరేషన్ రుణాలు మంజూరైతే ఉపాధి దొరుకుతుందని ఆశించిన ఎస్‌సి, బిసి, కాపు కార్పొరేషన్ నిరుద్యోగ యువతకు తీవ్ర నిరాశే మిగిలింది. 2025 మార్చిలో బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో బిసి కార్పొరేషన్ కింద 3,600 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కింద 1,387 యూనిట్లు, ఇడబ్ల్యూఎస్ కోటా కింద 215 యూనిట్లు మంజూరుకు ఆదేశాలు జారీ అయ్యాయి. మార్చి పదో తేదీ నుంచి 20వ తేదీ వరకూ దరఖాస్తుల స్వీకరణ సైతం జరిగింది.

ఏలూరు జిల్లాలో 20 వేలకుపైగా, పశ్చిమగోదావరి జిల్లాలో 20 వేలు మొత్తం 40 వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. దరఖాస్తుదారులకు మండల పరిషత్ అధికారులు ఇంటర్వ్యూలు సైతం నిర్వహించారు. దీంతో ఇక కార్పొరేషన్ రుణం వచ్చేసినట్లేనని అంతా భావించారు. అదే సమయంలో ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. మే పదో తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. రెండు వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. తర్వాత ఏం జరిగిందో, ఏమో తెలీదుగాని ఒక్కసారిగా కార్పొరేషన్ రుణాల ప్రక్రియను అర్ధాంతరంగా నిలిపివేశారు. ఎందుకు నిలిపివేశారో కారణాలు సైతం చెప్పలేదు. మరో మూడు నెలలు గడిస్తే దరఖాస్తుల స్వీకరణ జరిగి ఏడాది గడిచిపోతుంది. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేకుండాపోయింది. దీంతో కూటమి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలు ఇస్తుందా, లేదా అనే చర్చ జనాల్లో సాగుతోంది.

వైసిపి ఏం చేసిందో.. కూటమి అదే చేస్తోందా..!

గత వైసిపి పాలనలో ఎస్‌సి, బిసి, కాపు కార్పొరేషన్ రుణాలను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఎస్‌సిలు, బిసిలకు ఇచ్చిన పెన్షన్లు, అమ్మ ఒడి ఇతర పథకాల సొమ్ము లెక్క చెప్పి ఆయా సామాజిక తరగతులకు పెద్దఎత్తున మేలు చేశామని మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేసింది. కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని ఆయా సామాజిక తరగతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైనా అప్పటి పాలకులు పట్టించుకోలేదు.

దీన్ని అవకాశంగా తీసుకున్న అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము అధికారంలోకి వస్తే కార్పొరేషన్ రుణాలు పెద్దఎత్తున ఇస్తామని హామీ ఇచ్చారు. అనుకున్నట్లుగానే ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలలకే కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానించడంతో అంతా సంతోషం వ్యక్తం చేశారు. మధ్యలో ప్రక్రియను నిలిపివేసి వైసిపి ఏవిధంగా కార్పొరేషన్ రుణాలకు ఎగనామం పెట్టిందో.. కూటమి సర్కార్ అదేవిధంగా ముందుకు సాగుతోంది. ఎస్‌సి, బిసి కార్పొరేషన్ రుణాల ప్రక్రియను ప్రారంభించి వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఆయా సామాజిక తరగతుల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. వైసిపి తరహాలో మోసగించాలని చూస్తే వైసిపికి పట్టిన గతే 2029 ఎన్నికల్లో కూటమి సర్కార్‌కు తప్పదని హెచ్చరిస్తున్నారు. కార్పొరేషన్ రుణాలు మంజూరైతే ఎంతోమందికి ఉపాధి దొరుకుతుంది. 20 లక్షల ఉద్యోగాలిస్తామని ఊదరగొడుతున్న ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలను ఎందుకు నిలిపివేసిందో సమాధానం చెప్పాలని అంతా కోరుతున్నారు.

మిగిలిన చెరువులకూ నీరివ్వండి

- ఇరిగేషన్ అధికారులకు మంత్రి సవిత ఆదేశం

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ నియోజకవర్గంలో మిగిలిన చెరువులకూ నీరు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశించారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాల యంలో మంత్రి గురువారం ఇరిగేషన్ ఎస్ఈ స్వరూప్, ఇంజినీర్లు మురళి, శ్రీనివాస్, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మిగిలిన చెరువులను తక్షణమే నింపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిగి చెరువు, కోగిర, చాలకూరు, పెనుకొండ చెరువులకు ఫీడర్ చానల్ ఏర్పాటు, గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై కూడా చర్చించారు. వేసవిలో తాగు, సాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరంపై దాడి

- నలుగురు పందెం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి - మొగల్తూరు (పశ్చిమగోదావరి జిల్లా)

కోడిపందేల స్థావరంపై బుధవారం రాత్రి దాడి చేశామని ఎస్ఐ జి.వాసు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తమకు అందిన సమాచారం మేరకు మొగల్తూరు పోలీస్ స్టేషన్ పరిధి తూర్పుతాళ్లలోని క్రరిశెట్టి వారి పాలెం లో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరంపై సిబ్బందితో దాడి చేశామన్నారు. ఈ దాడిలో నలుగురు పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.1,050 నగదు, నాలుగు పందెం కోళ్లు, ఒక కోడి కత్తి స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. వారిని గురువారం కోర్టులో హాజరు పరిచామని తెలిపారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank | శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్. 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560068.

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంకు అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో (దేవాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్‌కు కేటాయించబడిన అంతర్లీన పూల్‌పై) డిహెచ్‌ఎఫ్ఎల్ మరియు రుణగ్రహీత మధ్య కుదిరిన రుణ ఒప్పందం ప్రకారం మంజూరు చేయబడిన హౌసింగ్ లోన్ సౌకర్యానికి సంబంధించి భద్రత అమలుకు సంబంధించి, సర్ఫ్ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు లాంఛనాప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం.	రుణగ్రహీత(లు) పేరు/ లోన్ ఖాతా నంబరు	ఆస్తి వివరణ/ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	బాలకృష్ణ బాకి/ శ్రీ హారిక బాకి/ QZVJW00005041212	(లోన్ డాక్యుమెంట్/ఆస్తి డాక్యుమెంట్‌లో ని వివరణ ప్రకారం కవర్‌చేయబడిన ఫ్లాట్ నం:6, 2 వ అంతస్తు, ఆర్.ఎస్.స్రిగ్ధా రెసిడెన్సీ, కెఎల్‌యు దగ్గర, వడ్డేశ్వరం రోడ్డు, కొలనకొండ గ్రామం, ఆంధ్రప్రదేశ్ 522501) (ప్రాంతము కొలత) సరిహద్దు: ఉత్తరం: సేల్ డీడ్ ప్రకారం దక్షిణం: సేల్ డీడ్ ప్రకారం తూర్పు: సేల్ డీడ్ ప్రకారం పడమర: సేల్ డీడ్ ప్రకారం./లాంఛనాప్రాయ స్వాదీనత/30/12/2025న.	31.08.2020/ Rs. 31,27,563.00/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్

తేది : 02 జనవరి, 2026, ప్రదేశం : గుంటూరు

టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య ఘర్షణ

- యల్లనూరులో ఉద్రిక్తత

ప్రజాశక్తి-యల్లనూరు

యల్లనూరు మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మొదలైన వివాదం పెద్ద ఘర్షణకు దారితీసింది. వైసిపి, టిడిపి నాయకులు ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులు చేసుకున్నారు. దాడుల్లో రెండు వర్గాలకు చెందిన పలువురు గాయపడ్డారు. ఈ ఘటనతో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు యల్లనూరులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు కలుగుజేసుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు. రెండు పార్టీల ముఖ్య నాయకులు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 31వ తేదీ బుధవారం అర్ధరాత్రి 12గంటలకు యల్లనూరు మండల కేంద్రంలో వైసిపి, టిడిపి నాయకులు సంబరాలు చేసుకునేందుకు సిద్ధం అయ్యారు. రెండు పార్టీల నాయకులు రోడ్డుకు అడ్డంగా కేక్ కట్ చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే ఒకే ప్రాంతంలో రెండు పార్టీల నాయకులు కేక్ కట్ చేయాలనుకోవడంతో సమస్య మొదలైంది. ముందుగా ఒకరిపై ఒకరు దూషణలు చేసుకున్నారు. ఇలా మొదలైన వివాదం రెండు గ్రూపుల మధ్య దాడులు చేసుకునే వరకు వెళ్లింది. పోలీసులు కలుగుజేసుకుని పరిస్థితి అదుపులోకి తెచ్చారు.

మళ్లీరాజుకున్న వివాదం

బుధవారం రాత్రి సర్దుమణిగిన వివాదం గురువారం ఉదయం మళ్లీ రాజుకుంది. వైసిపికి చెందిన సంతోష్‌కుమార్ అనే వ్యక్తిని టిడిపికి చెందిన వారు ఎత్తుకెళ్లారంటూ వైసిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై జెడ్పీటీసీ బోగాతి ప్రతాప్ రెడ్డి మండల కేంద్రంలోని వైఎస్.విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు. అప్పటికే అక్కడ టిడిపి మద్దతుదారులు ఉండడంతో మళ్లీ ఘర్షణ మొదలైంది. ఇరు పార్టీల వారు కర్రలు, రాళ్లతో పరస్పరం దాడులు చేసుకున్నారు. దాడుల్లో వైసిపికి చెందిన మారుతి, రాము, సంతోష్‌తో పాటు మరో ఐదుగురు, టిడిపి చెందిన హనుమయ్య, రాము, సుబ్బరాయుడు, పెద్ద ఓబులేసుతో పాటు మరో నలుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో టిడిపి మద్దతుదారులు అనంతపురం సర్వజన ఆసుపత్రి, వైసిపి మద్దతుదారులు పులివెందుల ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. ఇరు పార్టీల నేతల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యల్లనూరులో మోహరించిన పోలీసులు

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

#4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర్ మహల్ థియేటర్ పక్కన, గుంటూరు-522007.
ఫోన్.నం.0863-2333064. సెల్: 7625079146
E-mail: guntur@canfinhomes.com (CIN: L85110KA1987PLC008699)

అనుబంధం - IV -A ((రూల్ 9(1) చూడండి)

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ వడ్డీ (అమలు) నియమాలు, 2002 లోని నియమం 9(1) నిబంధనతో చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ అమలు చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఇందుమూలంగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు నోటీసు ఇవ్వబడినది ఏమనగా, **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనం** చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని 21-01-2026న **"ఎక్కడ ఉందో అలాగే", "ఏదో అలాగే"** మరియు **"ఏదో ఉంది అయితే"** అనే అంశాలపై ఇ-వేలం నిర్వహించడం ద్వారా అమ్ముతారు. **31-12-2025** నాటికి **శ్రీ షేక్ మహబూబ్ సుభాని (రుణగ్రహీత)** మరియు **శ్రీమతి నూర్ బాషా షేక్ ఇంతియా (సహ-రుణగ్రహీత)** నుండి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కు చెల్లించాల్సిన రూ. **8,50,395/- (ఎనిమిది లక్షల యాభై వేల మూడు వందల తొంభై ఐదు మాత్రమే)** రికవరీ కోసం, దానిపై అదనపు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా. **రిజర్వ్ ధర రూ.5,12,000/- (ఐదు లక్షల పన్నెండు వేలు మాత్రమే)** మరియు **ముందస్తు డిపాజిట్ రూ.51,200/- (యాభై ఒక్క వేల రెండు వందలు మాత్రమే)**

ఆస్తి వివరణ: ఆ ముక్క మరియు పార్శిల్ గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప-జిల్లా, నల్లపాడు ప్రాంతం, అంకిరెడ్డి పాలెం శివారు, చల్లవారిపాలెం గ్రామ పంచాయతీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, డోర్ నం. 4-11, డోర్ నం.853 ఎకరాలు.0-60 సెంట్ల భూమి విస్తీర్ణత 43 చ.గ.ల సైట్ **సరిహద్దు: తూర్పు:** ఆస్తి సిహెచ్.వెంకటేశ్వర రెడ్డి మరియు జి.సాంబి రెడ్డికి చెందినది 08'00", **దక్షిణం:** ఆస్తి ఎస్.ఏడుకొండలకు చెందినది - 48'00", **పడమర:** గ్రామ పంచాయతీ బజార్ - 08'00", **ఉత్తరం:** ఆస్తి ఎస్.సాంబయ్యకు చెందినది - 48'00"

ఈ పైన పేర్కొన్న సరిహద్దులలో 43 చదరపు గజాలు లేదా 36.12 చదరపు మీటర్ల స్థలం ఉంది.

భారాలు : లేవు

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్ **(https://www.canfinhomes.com/SearchAuction.aspx)** లో అందించబడ్డాయి.
ఇ-వేలంలో పాల్గొనడానికి లింక్: **www.bankeauctionwizard.com**

తేది : 01-01-2026
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం నెం.7

రిఫ్. బి1/67/2025 **ది.29-12-2025**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 125, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూల్‌లో నిర్ధిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణము కొరకు కూనవరం మండలం, పంద్రాజుపల్లి గ్రామములోని భూమిని భూసేకరణ చేయుట వలన భూమిని కోల్పయి నిర్వాసితులు అగుతున్న గిరిజన రైతులకు పునరావాస, పునరుపాది కల్పనలో (పునరావాస కాలనీ మరియు భూమికి బదులు) భూమి కేటాయించు నిమిత్తము అవసరమైనట్లు శ్రీ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, చింతూరు వారు 2013 చట్టం 30 లోని U/s 15వ విభాగము ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట ప్రత్యేక కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు మరియు భూసేకరణ కోరిన అవసరమైన భూముల సముపార్జన ఖర్చుకు పూర్తిగా మొత్తాన్ని జమ చేసిందని సంతృప్తి చెందారు. ఈ క్రింది ప్రకటన 2013 చట్టం 30 లోని సెక్షన్ 19(1) 2013 లోని కేంద్ర చట్టం (3) ప్రకారం చేయబడింది.

రూఢీ ప్రకటన

ప్రత్యేక కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013 చట్టం 30 (2013 కేంద్ర చట్టం 30) లోని సెక్షన్ 19(1) ప్రకారం, ఈ దిగువ షెడ్యూల్‌లో పేర్కొన్న భూమి / భూములు గోపాలపురం గ్రామం, జీలుగుమిల్లి మండలంలో విస్తీర్ణం 33.07 ఎకరాలు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే భూమిని కోల్పోయిన అగుచున్న పునరావాస, పునరుపాధి కల్పనలో (పునరావాస కాలనీ మరియు భూమికి బదులు) ప్రజా ప్రయోజనం కోసం అవసరమని ప్రకటిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా: ఏలూరు　　మండలం: జీలుగుమిల్లి　　గ్రామము: గోపాలపురం

వరుస సంఖ్య	సర్వే నంబరు	భూమి తరగతి	మొత్తం విస్తీర్ణం	భూసేకరణ విస్తీర్ణం	రైతు పేరు / (తండ్రి/ భర్త పేరు)	హద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	చెట్లు, నిర్మాణాలు మొదలైనవి ఏవైనా ఉంటే వాటి వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	8	జి.డి.	1.17	1.17	సింగళదేవి కళావతి భర్త: రామారావు	7	4	4	24	బోర్-1, పామాయిలు తోట, డ్రిప్, పెంసింగ్
2	8/2	జి.డి.	1.16	1.16	సింగళదేవి అనసూర్య భర్త: కృష్ణ	7	4	4	24	
3	8/2A	జి.డి.	1.17	1.17	సింగళదేవి దుర్గారావు భర్త: రామస్వామి	7	4	4	24	
4	9	జి.డి.	2.07	2.07	అనపర్తి సత్యనారాయణ తండ్రి: ముత్తయ్య	8	2	4	8	డ్రిప్, ఫెన్సింగ్, పామాయిలు తోట, బోర్-1
5	11	జి.డి.	3.40	3.40	అనపర్తి పెద్ద సత్యనారాయణ తండ్రి: ముత్తయ్య	8	State border	10	16	డ్రిప్, ఫెన్సింగ్, పామాయిలు తోట, బోర్-1
6	13	జి.డి.	0.50	0.50	అల్లి రామకృష్ణ తండ్రి: సత్యనారాయణ	24	15	12	14	ఖాళీ స్థలం
7	13	జి.డి.	0.50	0.50	అల్లి భారతి భర్త: కిషోర్‌కుమార్	24	15	12	14	ఖాళీ స్థలం
8	14	జి.డి.	0.52	0.52	అనపర్తి పెద్ద సత్యనారాయణ తండ్రి: ముత్తయ్య	24	15	13	15	
9	15	జి.డి.	0.84	0.84	సింగళదేవి భాస్కర గోపాలకృష్ణ తండ్రి: వీరభద్రం	24	16	14	17	డ్రిప్, ఫెన్సింగ్, పామాయిలు తోట
10	17	జి.డి.	4.06	4.06	దాసరి రామారావు తండ్రి: పుల్లయ్య	23	19	15	18	ఖాళీ స్థలం
11	18-2	జి.డి.	5.34	5.34	దాసరి శేషుకుమార్ తండ్రి: పుల్లయ్య	23	19	17	22	తాటి చెట్లు-10, మారుజాతి చెట్లు-10, జీడిమామిడి-105, పామాయిల్-61
12	18-2	జి.డి.	0.08	0.08	దాసరి రామారావు తండ్రి: పుల్లయ్య	23	19	17	22	బావి-1, తాటి చెట్లు-5, మారుజాతి చెట్లు-10
13	18-2	జి.డి.	4.61	4.61	దాసరి వరప్రసాద్ తండ్రి: పుల్లయ్య	23	19	17	22	
14	41-1B1A	జి.డి.	0.43	0.43	వనమ రామకృష్ణ తండ్రి: పుల్లారావు	43	39	40	44	ఖాళీ స్థలం
15	72-1A	జి.డి.	1.00	1.00	పంతుల పాకీరయ్య తండ్రి: పేరయ్య	66	23	70	74	ఖాళీ స్థలం
16	72-1A	జి.డి.	1.00	1.00	పంతుల వీరస్వామి తండ్రి: పేరయ్య	66	23	70	74	ఖాళీ స్థలం
17	74-1A1	జి.డి.	2.61	2.61	అల్లి రామకృష్ణ తండ్రి: సత్యనారాయణ	75	73	72	V.No. 39	హౌసెస్-1
18	74-1A1	జి.డి.	2.61	2.61	అల్లి భారతి భర్త: కిషోర్‌కుమార్	75	73	72	V.No. 39	హౌసెస్-1
			33.07	33.07						

సం/- **డి.చంద్రశేఖర్**
స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ),
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, చింతూరు యూనిట్-1, చింతూరు

సం/- **యస్.సరళావందనం**, భూసేకరణాధికారి మరియు
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు,
రాజమహేంద్రవరం

బహిరంగ ప్రకటన

ICICI Bank | శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహళ్లి హుసూర్, మెయిన్‌రోడ్, బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు ఐసిఐసిఐ బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఏ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ బహిరంగ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	అమలు చేయవలసిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	అవుటు తేజేశ్వర రెడ్డి (మరణించిన) చట్టబద్ధమైన వారసుల ద్వారా/ అవుటు వెంకట పద్మావతి/ LBTEN0005185675/ LBTEN00005188701/ డోర్ నం. 14-26-7 మోరిస్‌పేట్ తెనాలి తెనాలి గుంటూరు-522202	లోన్ డాక్యుమెంట్/ఆస్తి పత్రం కవరింగ్‌లో వివరించిన విధంగా (గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, తెనాలి పడమర ఉప జిల్లా, చుండూరు మండలం, చినపరిమి గ్రామ పంచాయితీ ప్రాంతం, చినపరిమి గ్రామం. డోర్ నం.235 డోర్ నం.7-52తో ఆస్తి సరిహద్దు, 180 చ.గ.విస్తీర్ణంలో ఉన్న సరిహద్దులు లేదా 150.50 చ.మీ.లతో పాటుగా ఆర్‌సిసి డాబా ఇల్లు 675 చ.అ.గు.లు లేదా 60చ.అ.గు.లు తో పాటు అన్ని ఇతర సౌకర్యాలతో అనుబంధం-కొలత సరిహద్దులు: ఉత్తరం: అవుటు ముత్తా రెడ్డి ఆస్తి దక్షిణం: లోకనాధ సంగమేశ్వరరావు ఆస్తి తూర్పు: పంచాయతీ బజార్ పడమర: అవుటు జనార్ధన రెడ్డి మిగిలిన స్థలం	29.11.2025 Rs. 45,44,550.34/-	06.05. 2021
2.	హర్ష వర్ధన్ బోడేపూడి/ LBVJW00005503539/6 కృష్ణవేణి అపార్ట్‌మెంట్స్ క్లబ్ టీచర్స్ కాలనీ వెనుక, ఆఎల్‌బిసిఐ కృష్ణ, ఆంధ్రప్రదేశ్ విజయవాడ-520008	"ఎ"- షెడ్యూల్:- కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రార్ ఏరియా, శ్రీ పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పటమట తాలూకా, పైన పేర్కొన్న విధంగా, యనమలకుదురు రోడ్డుపై, రీ సర్వే నెం: 199/2 ప్రకారం, ప్రభుత్వం రీసర్వే నిర్వహించింది మరియు ఈ రీసర్వే నెం: 199/2 ఎ లో 813.45 చదరపు గజాల స్థలం మరియు ఈ ఆస్తి యొక్క సరిహద్దులు:- తూర్పు:బోరా సాంబశివరావు ఇతరులకు అమ్మిన ఆస్తి-64.8 అడుగులు దక్షిణం: వల్లూరు వెంకట సుబ్బయ్య, మురహై ఇతరులకు అమ్మిన ఆస్తి-112.3 అడుగులు పడమర: 40 అడుగుల వెడల్పు గల కార్పొరేషన్ రోడ్డు-64.8 అడుగులు ఉత్తరం: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు 114-2 అడుగులు ఈ సరిహద్దుల మధ్య 813.45 చదరపు గజాలు లేదా 680.14 చదరపు మీటర్ల భూమి, ఇందులో 1/14వ వంతు అవిభక్త వాటా 58.10 చదరపు గజాలు లేదా 48.58 చదరపు మీటర్ల స్థిరాస్తి. "బి"- షెడ్యూల్: పైన పేర్కొన్న ఎ- షెడ్యూల్ నంబర్లలోని మొత్తం భూభాగంలో నిర్మించిన టోనియా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్లు, రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం:1, మున్సిపల్ వార్డు నెం: 28, పాత మూల్యాంకనం నెం: 36216 ఎ/30, కొత్త మూల్యాంకనం నెం: 247680, ప్రస్తుత మూల్యాంకనం నెం. 1073125388 డోర్ నెం: 74-14-65 మరియు ఫ్లాట్ యొక్క సరిహద్దులు- తూర్పు: ఓపెన్ టు స్కై దక్షిణం: ఓపెన్ టు స్కై పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: కారిడార్ ఈ సరిహద్దుల మధ్య 777.64 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (ఉమ్మడి ప్రాంతంతో సహా) మరియు 20 చదరపు అడుగుల స్కూటర్ పార్కింగ్ ఏరియా కరెంట్ సర్వీస్ నెం. 6512217014657.	26.11.2025 Rs. 31,16,588.00/-	01.09. 2025
3.	చంద్ర కళా ఎం (మరణించినవారు) చట్టబద్ధమైన వారసుల ద్వారా//బదరి నారాయణ మెడిచెర్ల/ LBGTR00005539138/ నెం. 432-1, బ్లాక్ 8-1, ఫేజ్-3, హస్మత్పేట, బాలానగర్, రంగారెడ్డి రోడ్డు, తెలంగాణ హైదరాబాద్-500095	రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించిన విధంగా, అన్నీ కవర్‌చేయబడుతూ వున్న ఇంటి నెం. 200 ఎమ్ఐజి తో ఎస్‌వై.నం.1/1లోని ఫేజ్ 11, రవిర్యాల (గ్రామం), మహేశ్వరం (మండలం), రంగారెడ్డి జిల్లా, తెలంగాణలో ఉన్న ప్లింత్ ఏరియా 400.00 చదరపు అడుగుల మరియు 146.67 చదరపు గజాలు లేదా 122.63 చదరపు మీటర్ల ప్లాట్ ఏరియా కలిగి ఉంది, మరియు దీని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: ఇంటి నెం. 201 ఎమ్ఐజి ఫేజ్-II, దక్షిణం: ఇంటి నెం. 199 ఎమ్ఐజి ఫేజ్-II, తూర్పు: ఇంటి నెం. 183 ఎమ్ఐజి ఫేజ్-I, పడమర: 40 అడుగుల వెడల్పు గల రహదారి.	27.11.2025 Rs. 10,66,109.05/-	06/04/ 2023
4.	బుక్కా వెంకట శేషగిరిరావు/ బుక్క రాజేశ్వరి / LBVJW00001391881/ డోర్ నం.10-16-34 వాడపల్లివారి వీధి బ్రాహ్మణ వీధి, రాఘవేంద్ర స్వామి గుడి దగ్గర విజయవాడ - 520001	"ఎ" షెడ్యూల్: కృష్ణా జిల్లా, విజయవాడ అర్బన్ మండలం, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ పట్టణం, బ్రాహ్మణ వీధి, వడపల్లి లేన్, షెడ్యూల్ ఆస్తి నెం.ఎస్ మొదలైనవి - మున్సిపల్ వార్డు నెం.3, రెవెన్యూ వార్డు నెం: 1 బ్లాక్ నెం-10, ఎస్.టి.ఎస్ నెం-1011, డోర్ నెం. 10-16-39,40,41,42,మూల్యాంకనం నెం. 1337 బి, ఆస్తి యొక్క సరిహద్దులు:- తూర్పు: ఈ షెడ్యూల్ ఆస్తి యొక్క ప్లాన్ సి- మార్క్, లేన్‌కు దారి సి 2 మరియు సి 3- కొంత వరకు మార్క్ ఇ 1- కొంత వరకు పెరడు 39-2 అడుగులు దక్షిణం: బుక్క సూర్యనారాయణ డి2 మార్క్ పెరటి భూమి 24-10 అడుగులు పడమర: బుక్క సూర్యనారాయణ గారి ఆస్తి కొంత వరకు, సురబత్తుల వెంకటేశ్వర్లు గారి ఆస్తి కొంత వరకు 39-2 అడుగులు ఉత్తరం: అల్లు అప్పలనాయుడు గారి ఆస్తి కొంత వరకు 24-8 అడుగులు ఈ సరిహద్దుల మధ్య (సుమారుగా) 107 చదరపు గజాలు లేదా 89.465 చదరపు మీటర్లు స్థిరాస్తి ఖాళీ స్థలం, ఈ స్థలంలో పెంకుల ఇల్లు ఉంది. 2వ అంశం: కృష్ణా జిల్లా, మైలవరం సబ్ రిజిస్రార్ కార్యాలయం, మైలవరం తాలూక, చెవుటూరు, గ్రామం, ఆర్.ఎస్.నెం: 347/3 ఎకరాలు 2-67 సెంట్ల భూమి తూర్పు: సమీనాని నరసయ్య మరియు ఇతరుల ఆస్తి దక్షిణం: కాటంనాని సుబ్బారావు మరియు ఇతరుల ఆస్తి పడమర: కాటంనేని గోపాల్ రావు మరియు ఇతరుల ఆస్తి, ఉత్తరం: గొల్లపుడి తిరుపతయ్య ఆస్తి కొంత వరకు, కాటంనేని సుబ్బారావు ఆస్తి కొంత వరకు ఎమ్.ఐ. ఈ సరిహద్దుల మధ్య ఎకరాలు 2-67 సెంట్లు లేదా 1.07 హెక్టార్ల భూమి నీటి వనరులు మరియు సౌలభ్యం హక్కులు. 3వ అంశం: కృష్ణా జిల్లా, మైలవరం సబ్ రిజిస్రార్ కార్యాలయం, మైలవరం తాలూకా, చెవుటూరు గ్రామాం, పంచాయతీ ప్రాంతము, చెవుటూరు గ్రామం తాలూకా ఆర్.ఎస్.నం.362/1 ఎకరాలు 14-08 సెంట్లలో, కొంత భాగం ఎకరాలు 2-89 సెంట్ల భూమి మరియు దాని సరిహద్దులు:-తూర్పు: కాటంనాని సుబ్బారావు మరియు ఇతరుల భూమి దక్షిణం: ఛానల్ పడమర: కాటంనేని సుబ్బారావు మరియు ఇతరుల భూమి ఉత్తరం: బంజరు/బంజారు భూమి ఈ సరిహద్దుల మధ్య ఎకరాలు2-89 సెంట్లు లేదా 1.16 హెక్టార్ల భూమి, నీటి వనరులు మరియు సౌలభ్యం హక్కులు 2,3 అంశముల భూమి 1/3 హక్కులు కలిగిన అవిభాజ్య వాటా ఆస్తి హక్కులతో- మా మధ్య 2వది గోకవరపు శ్రీ లక్ష్మి బి-షెడ్యూల్ ఆస్తి వివరాలు: 1వ అంశం:- కృష్ణా జిల్లా, విజయవాడ అర్బన్ మండలం, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ పట్టణం, రామ్ గోపాల్ వీధి, మునిసిపల్ వార్డు నం.రెవెన్యూ వార్డు నం.6 బ్లాక్ నెం-2, ఎస్ టి ఎస్ నెం-131, డోర్ నెం. 11-42-92 మూల్యాంకనం నం; 8152 షెడ్యూల్ ఆస్తి మరియు దాని సరిహద్దులు;- తూర్పు: మున్సిపల్ రోడ్డు 14-6 అడుగులు దక్షిణం: రెగెళ్ల చింతలు ఆస్తి, ఈ ఆస్తి మధ్య ఉమ్మడి గోడ 16-7 అడుగులు పడమర: రామ్‌గోపాల్ లక్ష్మీనారాయణ ఆస్తి కొంతవరకు, రెగళ్ల చింతలూరు ఆస్తి కొంతవరకు 14-6 ఉత్తరం: రామ్‌గోపాల్ లక్ష్మీనారాయణ ఆస్తి 16-7 అడుగులు ఈ సరిహద్దుల మధ్య 26-6-2 చదరపు గజాలు లేదా 22.33 చదరపు మీటర్ల స్థిరాస్తి ఖాళీ స్థలం, ఈ స్థలంలో తలుపులు, కిటికీలు, విద్యుత్ అమరికలు, సెక్యూరిటీ డిపాజిట్లు, సులభతర హక్కులతో కూడిన గ్రౌండ్ ఫ్లోర్ టెర్రస్ భవనం. 2వ అంశం: పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్‌లోని 2,3 అంశాలు సర్వే నెం.లు మొదలగునవి., చెవుటూరు గ్రామ తాలూకా భూమిలో 1/3 వాటా అవిభక్త ఆస్తి, సులభతర హక్కులు, నీటి వనరులు. మాలో 3వ వ్యక్తి కోనగళ్ల పద్మ జయ లక్ష్మి సి షెడ్యూల్ ఆస్తి వివరాలు:- 1వ అంశం: కృష్ణా జిల్లా, విజయవాడ అర్బన్ మండలం, విజయవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ పట్టణం, రామ్‌గోపాల్ వీధి,- మున్సిపల్ వార్డు నెం.., రెవెన్యూ వార్డు నెం: 6 బ్లాక్ నెం-2, ఎస్.టి.ఎస్ నెం-131, డోర్ నెం:11-42-92, మూల్యాంకనం నెం. 8152. మొదటి అంతస్తు ఆస్తి మరియు దాని సరిహద్దులు:- తూర్పు- మున్సిపల్ రోడ్డు 14-6 అడుగులు దక్షిణం- రెగెళ్ల చింతలు ఆస్తికి మరియు ఈ ఆస్తికి మధ్య ఉమ్మడి గోడ 16-7 అడుగులు పడమర- రామ్‌గోపాల్ లక్ష్మీ నారాయణ ఆస్తి కొంతవరకు, రెగెళ్ల చింతలు ఆస్తి కొంతవరకు 14-6 అడుగులు ఉత్తరం- రామ్‌గోపాల్ లక్ష్మీ నారాయణ ఆస్తి 16-7 అడుగులు ఈ సరిహద్దుల మధ్య 26-6-0 చదరపు గజాలు లేదా 22.33 చదరపు మీటర్ల స్థిరాస్తి ఖాళీ స్థలం, మొదటి అంతస్తు టెర్రస్ భవనం హక్కులు మరియు భూమిపై, తలుపులు, కిటికీలు, అల్మరాలు మొదలైన చెక్క సామాగ్రి, విద్యుత్ అమరికలు, మోటారు, సెక్యూరిటీ డిపాజిట్లు, సులభతర హక్కుల పై హక్కులు లేవు- 2వ అంశం: పైన పేర్కొన్న 'ఎ' షెడ్యూల్ ఆస్తిలోని 2,3 అంశాలు రీసర్వే నెం.లతో చూపబడినవి, చెవుటూరు గ్రామ తాలూకా భూములలో 1/3 వ వాటా అవిభక్త ఆస్తి, సులభతర హక్కులు మరియు నీటి వనరులు.	07.11.2025 Rs. 26,94,237.61/-	30.11. 2015
5.	రతన్ కుమార్ మేడరి/ఆగమ్మ మేడరి/వంశీ కృష్ణ ఎ/సి హెచ్ పట్టాభి/ LBVJW00001758593/ క్వార్టర్ నెం. ఎన్‌సి-59 డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ భూపాలపల్లి, గోదావరి ఖని 8 ఇంక్లైన్ కాలనీ, రామగుండం (మండలం) రామగుండం-505208	షెడ్యూల్ కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, నున్నా గ్రామ పంచాయతీ, నున్నా గ్రామం రీసర్వే నెం: 571, మొత్తం 3630 చదరపు గజాలలో, 1వ పక్షం వారు 1800 చదరపు గజాల అవిభక్త స్థలాన్ని, స్థిరాస్తికి పశ్చిమ వైపున భవన నిర్మాణం నిమిత్తం 2వ పక్షానికి అమ్మకానికి ఇచ్చారు, మరియు ఈ ఆస్తి యొక్క సరిహద్దులు: 1వ అంశం: భూమి వివరాలు: తూర్పు- విజయవాడ- నూజివీడు రోడ్డు, దక్షిణం- మహేశ్వరి టవర్స్ బ్లాక్-1 మరియు బ్లాక్-2 భవన ఆస్తి, పడమర- యెర్మా రెడ్డి సీతా మహాలక్ష్మి గారి ఆస్తి, ఉత్తరం- యెర్మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి గారి ఆస్తి. ఈ సరిహద్దుల మధ్య 3630 చదరపు గజాల స్థలంలో, నిర్దిష్టంగా పేర్కొనని 1800 చదరపు గజాలు లేదా 1505.34 చదరపు మీటర్ల ఆస్తి ఉంది. ఉమ్మడి అవిభక్త 25 చదరపు గజాలు లేదా 20.9 చదరపు మీటర్ల ఉమ్మడి స్థలం మరియు 2వ అంశం: నిర్మాణ వివరాలు: పైన 1వ అంశంలో పేర్కొన్న మొత్తం స్థలంలో "మహేశ్వరి టవర్స్- బ్లాక్ 3" పేరుతో నిర్మాణంలో ఉన్న భవనంలో, 3వ అంతస్తులో అసంపూర్ణం దశలో ఉన్న టి-8 నెం ఫ్లాట్ మరియు దాని సరిహద్దులు:- తూర్పు: ఫ్లాట్ నెం టి-7 ఆస్తి, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.టి-9 ఆస్తి, ఉత్తరం: సాధారణ కారిడార్. ఈ సరిహద్దుల మధ్య 724 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, 20 చదరపు అడుగుల కామన్ ఏరియా మరియు 20 చదరపు అడుగుల ద్విచక్ర వాహన పార్కింగ్ ఉన్న అసంపూర్ణ ఫ్లాట్ ఉంది.	06.11.2025 Rs. 22,62,952.00/-	30.11. 2018
6.	కాట్రగడ్డ నారాయణ స్వామి/పతివాడ రాజేశ్వరి/LBVJW00005545690/ డోర్ నం.43-106/1-52 ఎఫ్ నం.201 కామేశ్వరి నిలయం నందమూరి నగర్, అజిత్ సింగ్ నగర్. విజయవాడ-520015	షెడ్యూల్-ఎ మొత్తం 234.66 చదరపు గజాలు లేదా 196.21 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 36.66 చదరపు గజాలు లేదా 30.65 చదరపు మీటర్ల నివాస స్థలంలో అవిభక్త మరియు నిర్దిష్టంగా పేర్కొనబడని ఉమ్మడి వాటా హక్కు, దీనితో పాటు ఆర్‌సిసి పైకప్పు గల స్టిల్ట్, గ్రౌండ్, 1వ, 2వ మరియు 3వ అంతస్తుల నివాస భవనం, అన్ని సులభతర హక్కులతో సహా, ఇది ఆర్.ఎస్. నెం. 18/1, 19/2బి, 19/2సి లోని బేరింగ్ ప్లాట్ నెం.19, పాయకాపురం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, పాయకాపురం,విజయవాడ మండలం, విజయవాడ సబ్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లాలో ఉంది. దీనికి సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 24 గల ఆస్తి 33.0 అడుగులు దక్షిణం: ప్లాట్ నెం. 20 గల ఆస్తి 64.0 అడుగులు పడమర: 33 అడుగుల వెడల్పు గల రహదారి 33.0 అడుగులు ఉత్తరం: ప్లాట్ నెం. 18 గల ఆస్తి 64.0 అడుగులు "బి" షెడ్యూల్ శ్రీ సాయి కపర్థి ఆర్కేడ్ అనే పేరు మరియు శైలిలో నిర్మించబడిన గ్రూప్ హౌస్ భవనంలోని 3వ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం. టిఎఫ్-I, దీని ప్లింత్ ఏరియా 824 చదరపు అడుగులు, బాల్కనీ ఏరియా 206 చదరపు అడుగులు ఉమ్మడి ప్రాంతంతో సహా మరియు 100 చదరపు అడుగుల కార్ పార్కింగ్ ఏరియా, ఇది 'ఎ' షెడ్యూల్ ఆస్తిలో నిర్మించబడింది, దీనికి అనుసంధానించబడిన అన్ని సులభతర హక్కులు మరియు ఫిక్చర్‌లతో సహా. దీనికి సరిహద్దులు:- తూర్పు: మెట్ల మార్గం మరియు ఖాళీ ప్రదేశం దక్షిణం: ఓపెన్ టు స్కై పడమర: ఓపెన్ టు స్కై ఉత్తరం: ఓపెన్ టు స్కై	04.11.2025 Rs. 25,67,709.38/-	01.09. 2025

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది : 02 జనవరి, 2026
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. ఈ ఘటన జంగారెడ్డిగూడెం మండలంలోని లక్కవరం పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం... పంగిడిగూడెం గ్రామానికి చెందిన నలుగురు స్నేహితులు కుక్కల స్టాలిన్ (18), కాక్కుళ్ల జస్వంత్, మానుకొండ జస్వంత్, మాంద్రు సాగర్ గురువారం నూతన సంవత్సర సందర్భంగా జంగారెడ్డిగూడెంలో ఓ కారును సెల్ఫ్ డ్రైవింగ్‌కు తీసుకున్నారు. ఈ క్రమంలో వారు పంగిడిగూడెం వచ్చి అక్కడి నుంచి లక్కవరం వైపు వెళ్తుండగా లక్కవరం గ్రామ పరిధిలోకి వచ్చేసరికి కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కాక్కుళ్ల స్టాలిన్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ముగ్గురు గాయాలపాలయ్యారు. ఇది గమనించిన అక్కడ పొలం పనులు చేసుకుంటున్న కూలీలు వారిని హుటాహుటిన లక్కవరం ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న లక్కవరం ఎస్ఐ జబీర్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. స్టాలిన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

శోకసంద్రంలో కుటుంబం

మృతుని తల్లిదండ్రులు నాగరాజు, మార్త కూలి పనులు చేసుకుంటూ కుమారుడిని పదో తరగతి వరకు చదివించారు. అనంతరం స్టాలిన్ చదువు మానేసి పెయింటర్‌గా పనిచేస్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. కుటుంబానికి అండగా ఉన్న స్టాలిన్ మృతితో కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. స్టాలిన్‌కు ఒక అక్క ఉంది. ఈ ఘటనతో పంగిడిగూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మండలంలోని వేగవరం గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్‌కు చెందిన అమరారం చౌధరి (24) జంగారెడ్డిగూడెంలో ఉంటూ అక్కడే ఓ ఫ్యాన్సీ స్టోర్‌లో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం బైక్‌పై అశ్వారావుపేట వెళ్లి తిరిగి జంగారెడ్డిగూడెం బయలుదేరాడు. వేగవరం గ్రామ పరిధిలోకి వచ్చేసరికి ముందు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి సైకిలును పక్కకు తిప్పాడు. దీంతో చౌధరి ఆ సైకిల్‌ను ఢీకొట్టడంతో సైకిల్‌పై ఉన్న వ్యక్తి పక్కకు పడిపోయారు. బైక్‌పై ఉన్న చౌదరి రోడ్డుపై పడడంతో అదే సమయంలో వచ్చిన కెఆర్.పురం డిప్యూటీ డైరెక్టర్‌కు సంబంధించిన కారు అతనిపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం సిఐ ఎంవి.సుభాష్, ఎస్ఐ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేసి, ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై జంగారెడ్డిగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మొబైల్ వాటర్ టెస్టింగ్ లేబొరేటరీ వాహనం ప్రారంభం

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా రాష్ట్రంలోనే మొట్టమొదటిగా విశాఖ నగరంలో మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాల (మొబైల్ వాటర్ టెస్టింగ్ లేబొరేటరీ)ని జివిఎంసి కమిషనర్ కేతన్ గురువారం ప్రారంభించారు. విశాఖపట్నం వాటర్ సప్లై కంపెనీ (విస్కో) రూ.40 లక్షల సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాలను తొలత జీవిఎంసి హెచ్‌కు అప్పగించారు. ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందించేందుకు జివిఎంసి హెచ్ వారు జివిఎంసి తాగునీటి విభాగానికి నిరంతర నిర్వహణ నిమిత్తం అప్పగించగా ఆ మొబైల్ వాటర్ టెస్టింగ్ లేబొరేటరీ వాహనాన్ని కమిషనర్ బంగ్లా వద్ద కమిషనర్, జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.వి.సత్యనారాయణతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా వాహనంలో నీటి నాణ్యత పరీక్షలకు సంబంధించిన సాంకేతిక పరికరాలు, ప్రయోగశాలను పరిశీలించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా విశాఖ నగర చరిత్రలో తొలిసారిగా ఇంతటి అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ వాహనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ మొబైల్ వాహనంలో శిక్షణ పొందిన ప్రొఫెషనల్ కెమిస్టులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

మొబైల్ వాటర్ టెస్టింగ్ లేబొరేటరీని ప్రారంభిస్తున్న జివిఎంసి కమిషనర్ కేతన్‌గార్గ్

నగరంలోని అన్ని వార్డుల పరిధిలో ఉన్న నివాస ప్రాంతాల వద్దకే ఈ వాహనం నేరుగా వెళ్తుందని, ప్రజలు తాము తాగే నీరు ఎంత వరకు సురక్షితమో అక్కడికక్కడే తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ వాహనంలో సుమారు రూ.40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్పెక్ట్రోఫోటో మీటర్, టర్బిడిటీ మీటర్, డిజిటల్ ట్రైటేటర్ వంటి ఏడు రకాల అధునాతన పరికరాలు ఉన్నట్లు తెలిపారు. వీటి ద్వారా నీటిలోని హానికర లోహాలు, బ్యాక్టీరియా, క్లోరిన్ శాతం, నీటి కఠినత్వాన్ని తక్షణమే గుర్తించవచ్చని పేర్కొన్నారు. కలుషిత నీటి ద్వారా ప్రబలే అతిసార, టైఫాయిడ్ వంటి వ్యాధులను అరికట్టడానికి ఈ ముందస్తు పరీక్షలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి పర్యవేక్షక ఇంజినీర్లు పల్లమరాజు, ఏడుకొండలు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, శ్రీనివాస్, జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

'పింఛన్' ఏదీ...

- తలసేమియా బాధితుల ఆక్రందన

ప్రజాశక్తి- కవిటి (శ్రీకాకుళం జిల్లా)

కవిటి మండలం వరకకు చెందిన ప్రవీణ్ పురియా జన్యత తల సేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రస్తుత ఏడేళ్ల వయస్సున్న ఈ బాబుకు ప్రతి 20 నుంచి 30 రోజులకోసారి రక్తం ఎక్కించకపోతే అతని ప్రాణానికే ప్రమాదమని వైద్యులు చెప్పారు. రెక్కాడితేగానీ డొక్కాడని ప్రవీణ్ తల్లిదండ్రులు శ్రీను పురియా, రాణి పురియా గతంలో హైదరాబాద్‌లో ఉంటూ బాబుకి దాతల సహాయంతో రక్తం ఎక్కించేవారు. రానురాను పరిస్థితులు అనుకూలించక పోవడంతో స్వగ్రామం చేరుకుని దాతల సాయంతో బాబుకి రక్త మార్పిడి చేస్తున్నారు. అయితే, ఇటువంటి పిల్లలకు ప్రభుత్వం పింఛను అందిస్తుందని తెలిసి మూడేళ్ల క్రితం దరఖాస్తు చేశారు. కొన్ని సాంకేతిక కారణాలు చూపుతూ బాబుకి ఇప్పటివరకు పింఛను మంజూరు కాలేదు. ఓవైపు ప్రాణాలు తోడేస్తున్న అనారోగ్యం, మరోవైపు కుటుంబ ఆర్థిక సమస్యల మధ్య ప్రస్తుతం ప్రవీణ్ సతమతమవుతున్నాడు. ఇది కేవలం ప్రవీణ్ పురియా ఒక్కడి సమస్య మాత్రమే కాదు. జిల్లాలో ఇలాంటి బాధితులు పదుల సంఖ్యలో ఉన్నారు. వీరందరూ ఈరోజా, రేపా అంటూ పింఛను కోసం ఎదురు చూస్తున్నారు. బాధితులందరూ బడుగు బలహీన తరగతికి చెందిన వారే. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమను ఆదుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే పింఛను మా బాబుకి రక్తం అందేలా చేస్తుందని ప్రవీణ్ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

బోటు మునక

- రూ.30 లక్షల నష్టం

ప్రజాశక్తి- కవిటి (శ్రీకాకుళం జిల్లా)

కవిటి మండలం కొత్తపాలెం తీరంలో లంగరు వేసిన బోటు సముద్రంలో మునిగిపోవడంతో మత్స్యకారుడు సూర్నె లచ్చయ్యకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. వేట కోసం బోటును సముద్రంలో నిలిపిన సమయంలో అందులోకి నీరు చేరి, బోటుతో పాటు వలలు పూర్తిగా మునిగిపోయాయి. తెల్లవారుజామున బోటు కనిపించకపోవడంతో తోటి మత్స్యకారుల సహాయంతో బయటకు తీశారు. అప్పటికే బోటు, వలలు పూర్తిగా పాడయ్యాయని, సుమారు రూ.30 లక్షల మేర నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. ప్రభుత్వ సహాయం అందించాలని ఆయన వేడుకున్నారు.

లయన్స్ కేన్సర్ ఆసుపత్రికి రూ.1.50 లక్షల విరాళం

ప్రజాశక్తి- సీతమ్మధార (విశాఖ)

లయన్స్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్‌విఎన్.దుర్గా ప్రసాదరావు అమెరికాలో నివసిస్తున్న తన కుమార్తె ఎన్.పద్మజ తరపున లయన్స్ హాస్పిటల్ అభివృద్ధి కోసం రూ.1.50 లక్షలు విరాళంగా అందించారు. ఈ మొత్తాన్ని ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగించనున్నారు. మేనేజింగ్ ట్రస్టీ లయన్ ప్రొఫెసర్ వి.ఉమా మహేశ్వరరావు చెక్కును అందుకున్నారు. పద్మజకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లయన్స్ కేన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్‌లో నూతన సంవత్సర వేడుకలు లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డి.సూర్య ప్రకాష్ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ ఎం.ఉషారాజు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ పాత్రో, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కల్యాణ్ ప్రసాద్, యూరాలజిస్ట్ డాక్టర్ అనురాగ్ జోస్, డెర్మటాలజిస్ట్ డాక్టర్ మాల, డాక్టర్ వెంకటేశ్వర్లు, లయన్ నాయకులు చంద్రశేఖర్, ఉదయ్ శంకర్, రామారావు, దుర్గా ఆనంద్ పాల్గొన్నారు.

సింహాచలంలో స్వర్ణ పుష్పార్చన

ప్రజాశక్తి- వేపగుంట (విశాఖ):

సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో గురువారం 'స్వర్ణ పుష్పార్చన' సేవ వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణా ధికారి ఎన్.సుజాత ఆదేశాల మేరకు, డిప్యూటీ ఇఒ సింగం రాధ ఆధ్వర్యాన కె.వెంకటేశ్వరావు పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమం జరిపారు. వేకువజామునే అర్చకస్వాములు అప్పన్న స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి, సంప్రదాయబద్ధంగా పూజలు, ఆరాధనలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారిని అలంకరించి, ఆలయ కల్యాణ మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. 108 బంగారు స్వర్ణ పుష్పార్చన విశిష్ట పుష్పాలతో స్వామివారికి అర్చన చేశారు

యథేచ్ఛగా కోళ్ల వ్యర్థాల అక్రమ రవాణా

ప్రజాశక్తి- యలమంచిలి టౌన్ (అనకాపల్లి జిల్లా)

యలమంచిలి పట్టణంలోని దాదాపు అన్ని చికెన్ షాపుల నుంచి కోడి వ్యర్థాలు యథేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతుంది. ఈ చికెన్ వ్యర్థాలు రవాణా చేయడం చట్టరీత్యా నేరం. అయినా కోడి వ్యర్థాలు అక్రమంగా రవాణా జరుగుతున్నా ఏ మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ చికెన్ వ్యర్థలు తీసుకువెళ్లి చేపలు పెంపకం చెరువుల్లో వేస్తున్నారు. దీంతో భూమి, నీరులో కాలుష్యం పెరుగుతోంది. ఆహార కలుషితమవుతోంది. దీనిపై పర్యావరణ వేత్తలు ఎంత గోల పెట్టినా యలమంచిలి మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ చికెన్ వ్యర్థాలు వేసి పెంచిన చేపలు తినటం వలన మనుషులకు అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి.

ఈ వాహనాలు వ్యర్థాల లోడ్‌తో వెళుతుంటే, ఆ రోడ్డులో వెళుతున్న వాహనదారులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంపై యలమంచిలి శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్ల శ్రీనివాస్‌ను చరవాణిలో ప్రజాశక్తి సంప్రదించగా, ప్రస్తుతం మున్సిపాలిటీ సిబ్బంది చికెన్ దుకాణం నుంచి ఎటువంటి వ్యర్థాలను సేకరించడం లేదని, దీంతో షాపు వారే ప్రత్యమ్నాయ మార్గాల్లో ఈ వ్యర్థాలను తరలిస్తున్నారని తెలిపారు.

జీవన్‌దాన్‌తో వెలుగులు

ప్రజాశక్తి- అరిలోవ (విశాఖ)

జీవన్ దాన్ కార్యక్రమం ద్వారా 301 మంది జీవితాల్లో నూతన వెలుగులు నిండాయి. 2025లో బ్రెయిన్ డెడ్ అయిన 93 మంది నుంచి 301 అవయవాలు సేకరించి అవయవాల కోసం ఎదురుచూస్తున్న వారి జీవితాలకు కొత్త వెలుగులు నింపింది. రాష్ట్రంలో జీవన్ దాన్ కార్యక్రమం 2015లో ప్రారంభమైన నుంచి ఇప్పటివరకు 1293 అవయవాలను సేకరించి అవసరమైన రోగులకు అందించి వారి జీవితాల్లో ఆనందాన్ని తీసుకొచ్చింది. బ్రెయిన్ డెడ్ అయిన 403 మంది వ్యక్తుల నుంచి 703 కిడ్నీలు, 316 లివర్లు, 91 గుండె, 181 ఊపిరితిత్తులు, 2 ప్యాంక్రియాసిస్, ఒక స్మాల్ బౌల్ అవయవాలను సేకరించింది. రాష్ట్రంలో జీవన్‌దాన్ కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు అవుతున్నప్పటికీ గడిచిన రెండేళ్లుగా అవయవదాన కేసులు క్రమంగా పెరుగుతున్నాయని జీవన్ దాన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అవయవ దానంపై ఉన్న అపోహలను తొలగించే అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా అవయవదానాలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

అభినందించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి..

రాష్ట్ర జీవన్ దాన్ కార్యక్రమం ద్వారా ఆరోగ్య శాఖ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 300 అవయవాలను సేకరించి రికార్డు సృష్టించిన తరుణంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తన సోషల్ మీడియా ద్వారా జీవన్‌దాన్ టీమ్‌ను అభినందించారు.

మహారాజశ్రీ విజయవాడ నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో
ఓ.ఎస్.నెంబర్. 1543 / 2024

బిట్వీన్:
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్,
రిప్రజెంటెడ్ బై ఇట్స్ జి.పి.ఏ. హోల్డర్- బొర్రా సుధీర్ కుమార్, విజయవాడ. ...వాది

మరియు

1. శ్రీ రేణుక దేవి టింబర్ డిపో, రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రైటర్ యరమాసు గిరిబాబు, డోర్ నెం. 8-60, బి.పి.సి.ఎల్. పెట్రోల్ బంక్ వెనుక, ఎన్.టి.ఆర్. రోడ్, అద్దంకి టౌన్, అద్దంకి, ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 523 201.
2. యరమాసు గిరిబాబు, S/o యరమాసు సుబ్బారావు, నివాసం: డోర్ నెం. 13-89, గణపవరం, నాదెండ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్- 522234.

...ప్రతివాదులు

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదులకి దావా సమన్లు అందజేయు నిమిత్తం ది.**03.02.2026** వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాదులు వాయిదా రోజు ఉదయం గం.**10.30** ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందు మూలముగా తెలియ చేయటమైనది.

(కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

వాయిదా ది. : **03.02.2026**

ఇట్లు
కునుకు రాజశేఖర్,
వాది తరుపు అడ్వకేట్,
గాంధీ నగర్, విజయవాడ-520003

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్.
సిఐఎన్ : U65923K12010PIC039179
యూనిట్ నం.301- 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్లా రోడ్, అందేరి తూర్పు, ముంబై-400093.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఎఫ్ఐయన్") అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9 తో చదువుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము:

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/లోన్ ఖాతా నంబరు/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	దేవరపల్లి రాధా, దేవరపల్లి ప్రవీణ్ కుమార్/ MHL00310025695/ విజయవాడ	ఆర్ఎస్ నం 555/10 కొత్త డోర్ నం 14/226 పాత డోర్ నం 11/124 మూల్యాంకనం నం 4126 విసన్నపేట గ్రామ పంచాయతీ సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాల దగ్గర, విసన్నపేట కృష్ణా ఆంధ్రప్రదేశ్ పిన్: 521215. పి.ఓ విసన్నపేట.ఎన్టీఆర్ జిల్లా, విసన్నపేట సబ్ రిజిస్ట్రీ, విసన్నపేట మండలం, విసన్నపేట గ్రామ పంచాయతీ, విసన్నపేట గ్రామం, ఆర్.ఎస్.నం555/10 పాత డోర్ నం 11-124 కొత్త డోర్ నం 14-226 మూల్యాంకనం నం 4126 విస్తీర్ణత 84 చ.గజాల రెసిడెన్షియల్ సైట్. తూర్పు-6 అ.గు.ల వెడల్పు ఉమ్మడి మార్గం;, పడమర-మారెపోగు బ్రహ్మానందం యొక్క ఇల్లు మరియు సైట్;, దక్షిణం-తుదుం ప్రసాక్ యొక్క ఇల్లు మరియు సైట్;, ఉత్తరం-ఆర్ అండ్ బి రోడ్డు;	11-10-2025 & Rs.528920/-	30-12-2025

తేది: 02/01/2026
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్.
సిఐఎన్ : U65923K12010PIC039179
యూనిట్ నం.301- 315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అందేరి-కుర్లా రోడ్, అందేరి తూర్పు, ముంబై-400093.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఎఫ్ఐయన్") అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9 తో చదువుతూ సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియపరుచుచున్నాము.

క్ర సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లోన్ ఖాతా నంబరు/శాఖ	సృష్టించబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	స్వాధీనతా తేది
1	కొపనాతి కనక దుర్గా మరియు కొపనాతి సాంబమూర్తి/ MHL00310027027 & NVAP0031027026/ విజయవాడ	డో.నం.3-69 పరిధి 96.8 చ.గ.లు., మూల్యాంకనం నం.361, ఆర్.ఎస్.నం.437, లక్ష్మీపురం గ్రామం, లక్ష్మీపురం శివారు, పల్లెపాలెం గ్రామ పంచాయతీ, కృతివెన్ను మండలం, పి.ఓ. లక్ష్మీపురం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్-521324.	17-01-2025 & Rs.6,93,442/-	26-12-2025

ప్రదేశం : కృష్ణ, తేది: 02/01/2026
సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

జమ్మూకాశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదుల అరెస్టు!

శ్రీనగర్ : ఉగ్రవాదులుగా అనుమానిస్తున్న ఇద్దరు వ్యక్తులను జమ్మూకాశ్మీర్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, రూ.8.40 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. గండేర్‌బాల్ జిల్లా గుండ్రెహ్మాన్ వంతెన వద్ద బుధవారం రాత్రి తనిఖీలు నిర్వహించిన సమయంలో వీరిని అరెస్టు చేసినట్లు అధికారులు గురువారం తెలిపారు. వీరిని గులాం నబీ మీర్, షబ్నమ్ నజీర్‌గా గుర్తించారు. వీరిపై యుఎపిఎ చట్టం కింద కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

శతాధిక వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని గొంచిరెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మాజీ జడ్పిటిసి గంగప్ప మాతృమూర్తి, మాజీ ఎంపిపి మంజుల అమ్మమ్మ మారెక్క (100) వయోభారంతో గురువారం మృతి చెందారు. మారెక్క వంద సంవత్సరాల నిండు జీవితం గడిపిందని, గ్రామస్తులతో ఎంతో ఆప్యాయంగా ఉండేవారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఈ విషయం తెలియగానే గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్దసంఖ్యలో గంగప్ప నివాసానికి చేరుకుని మారెక్క మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శతాధిక వృద్ధురాలు మారెక్క మృతి పట్ల మండలంలోని పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 20-01-2026న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/ నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తిని **ఇ-వేలం ద్వారా సదరు 20-01-2026న మ.2.00గం.లకు** విక్రయించబడును. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,** డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద **19-01-2026న సా.5.00 గం.ల** వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రనిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	తేది నాటికి బాకీపడిన మొత్తం
1.	TCHHL04340 00100295112 & TCHIN043400 0100301534	శ్రీ. మారుముడి నితిన్ జోషి శ్రీమతి. మారుముడి అమూల్య	అగ్రిమెంట్ నెం.TCHHL0434000100295112 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం **రూ.20,74,665/-** మరియు అగ్రిమెంట్ నెం.TCHIN0434000100301534 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం **రూ.1,59,343/-, మొత్తం బకాయిలు రూ.22,34,008/-& 09-09-2024**	**Rs. 21,00,000/-** ధరావత్తు (ఈఎండి): రూ.2,10,000/- స్వాధీనతా రకం: భౌతికంగా	అగ్రిమెంట్ నెం.TCHIN0434000100301534 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం **రూ.2,38,933/-** మరియు అగ్రిమెంట్ నెం.TCHHL04340 00100295112 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయి మొత్తం **రూ.26,05,522/-, సరాసరి మొత్తం బకాయిలు: రూ.28,44, 455/- & 23-12-2025**

స్థిరాస్తికి సంబంధించిన వివరణ: ఐటం నెం.1: కృష్ణా జిల్లా, కనుమోలు ఎస్ఆర్ఓ, బాపులపాడు మండలం, బాపులపాడు పంచాయతీ మరియు గ్రామం (డి.నెం.5-139 సమీపంలో), ఆర్ఎస్ నెం.94/3 లోని 285.4 చ.గ.ల విస్తీర్ణం మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** అయినవెల్లి వెంకట నాగేంద్ర కుమార్ సైట్; **దక్షిణం:** దివి రాఘవేంద్ర రావు యొక్క సైట్, **పడమర:** మల్లంపాటి శ్రీమన్నారాయణ సైటు, **ఉత్తరం:** 2.5 చ.గ.ల వెడల్పు దారి ఆ తర్వాత వాకాడ చిట్టెమ్మ సైటు. **ఐటం నెం.2:** సెటిల్మెంట్ డీడ్ నెం.4246/ 2024 ఆధారంగా శ్రీ. మదుముడి నితిన్ జోషి పేరునగల బాపులపాడు గ్రామం వద్ద ఉన్న "ప్రతిమ టవర్స్" యొక్క ఫ్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియాతో కలిపి 803చ.గ.ల నిర్మితమైన ఏరియాతో రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.6 లోగల 47.0 చదరపు గజాల విస్తీర్ణపు విడదీయలేని భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి: **సరిహద్దులు : తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** కారిడార్.

2.	9982497	శ్రీ.గిరి నాగేశ్వరరావు రావు మజేటి శ్రీ.రోహిణి కుమార్ మజేటి	Rs. 56,87,697/- & 22-11-2022	**Rs. 1,12,00,000/-** ధరావత్తు (ఈఎండి): రూ.11,20,000/- స్వాధీనతా రకం: భౌతికంగా	Rs. 9371050/- & 23-12-2025

స్థిరాస్తికి సంబంధించిన వివరణ: గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంత పరిధిలో, అంకిరెడ్డి పాలెం గ్రామం, డి.నెం.167/బి, మొత్తం ఎక 5-73 సెంట్లు, పట్టా నెం.510 మరియు దానిలో 1589 చ.గ.ల విస్తీర్ణంలో, ఆ ఖాళీ నివాస స్థలంలో నైరుతి భాగంలో (సమీప డోర్ నెం.25-16-304) 595 చదరపు గజాల విస్తీర్ణంలో ఈ క్రింది విధంగా సరిహద్దులుగా వున్నాయి. **తూర్పు:** విక్రేత మిగతా సైట్ ఆస్తి 45-0 అ.లు, **దక్షిణం:** డి.శ్రీనివాసరావు & ఇతరుల ఆస్తి 119-0 అ.లు, **పడమర:** 18 అ.ల వెడల్పు రోడ్డు 45-0అ.లు, **ఉత్తరం:** విక్రేత మిగతా సైట్ ఆస్తి 119-0 అ.లు. ఈ సరిహద్దులలో 595 చ.గ.లు లేదా 497.47 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ నివాస స్థలం మాత్రమే.

6.	TCHHF08030 00100000448	శ్రీ బద్దెపూడి అంజనేయులు శ్రీమతి బద్దెపూడి హనువాయమ్మ	Rs 13373183/- & 19-07-2023	**Rs. 1,80,00,000/-** ధరావత్తు (ఈఎండి): రూ.18,00,000/- స్వాధీనతా రకం: భౌతికంగా	Rs. 19116304/- & 23-12-2025

స్థిరాస్తికి సంబంధించిన వివరణ: రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.2540/2019 ఆధారంగా శ్రీ బద్దెపూడి ఆంజనేయులు పేరునగల చిలకలూరిపేట (గతంలో పసుమ్మారు గ్రామంలో ప్రస్తుతం చిలకలూరిపేట మునిసిపాలిటీలో ఉంది), చిలకలూరిపేట మునిసిపాలిటీ (ప్రాంతం, చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని డోర్ నెం.35-471గల బ్లాక్ నెం.35, డి.నెం.809/సి, తరువాత సబ్ డివిజన్ డి.నెం.809/సి1 లోని 573.22 చ.గ.ల విస్తీర్ణపు స్థలం మరియు బిల్డింగ్ మొత్తం భాగం మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉంది: **సరిహద్దులు: తూర్పు:** ఎన్‌హెచ్5 రోడ్ మార్జిన్, **దక్షిణం:** కుంచల అన్నపూర్ణ ఆస్తి, **పడమర:** కొమ్మినేని రెసిడెన్సీ యొక్క అపార్ట్‌మెంట్, **ఉత్తరం:** కోటప్పకొండ యొక్క రోడ్ మార్జిన్.

డిస్‌క్లోజర్: 1) TCHFL (OS/03/2025) పై మూడవ పక్షం దాఖలుచేసిన దావా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, చిలకలూరిపేట వారి సమక్షంలో పెండింగ్‌లో ఉంది, ఈ కేసులో TCHFL పై ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు.
2) TCHFL (SA/130/2025) పై మూడవ పక్షం దాఖలు చేసిన ఏస్ఏ డిఆర్టీ, విశాఖపట్నం ముందు పెండింగ్‌లో ఉంది, ఈ కేసులో TCHFL పై ఎటువంటి స్టే ఆర్డర్ జారీ చేయబడలేదు.
3) బిడ్ సమర్పించే ముందు బిడ్డరుదారులు తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. వేలం అనునది వ్యాజ్యం ఫలితాన్ని బట్టి ఉంటుంది.

7.	9910512	శ్రీ ముసునూరు వంశీ కృష్ణ సరస్చంద్రికా గ్రూప్, శ్రీమతి దోనేపూడి స్వప్న, శ్రీమతి గుంటూరు అనుష	**రూ. 11075316/-** (రూపాయలు ఒకకోటి పదిలక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల పదహారు మాత్రమే) **& 13-01-2025**	**Rs. 1,80,00,000/-** ధరావత్తు (ఈఎండి): రూ.18,00,000/- స్వాధీనతా రకం: భౌతికంగా	Rs. 13125320/- & 23-12-2025

స్థిరాస్తికి సంబంధించిన వివరణ: రాయపూడి గ్రామం, రాయపూడి గ్రామ పంచాయతీ పరిధి, తుళ్లూరు మండలం, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా పరిధిలోని డి.నెం.304, డోర్ నెం.3-50/1, అసెస్మెంట్ నెం.266లో ఉన్న, దానిపై ఉన్న నిర్మాణాలతో మరియు దానికి అనుసంధానించబడిన అన్ని సులభతర హక్కులు మరియు ఫిక్చర్‌లతో కూడిన 881.66 చ.గ.లు లేదా 737.16 చ.మీ.ల నివాస స్థలం మొత్తం సెటిల్‌మెంట్ డీడ్ నెం.12105/2016 ప్రకారం శ్రీ.ముసునూరు వంశీ కృష్ణ వారిపేరున కలదు మరియు దాని సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** సర్కార్ బజార్ 165.0, **దక్షిణం:** మల్లెల మల్లిఖార్జున రావు ఆస్తి 30.0, **పడమర:** సర్కార్ బజార్ 180.0, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి 62; ఈ సరిహద్దుల లోపల 960 చ.అ.ల ఫ్లింత్ ఏరియా కలిగిన బంగళా పెంకుటిల్లుతో కూడిన 881.66 చ.గ.లు లేదా 737.16 చ.మీ.ల స్థలం.

డిస్‌క్లోజర్: TCHFL (SA/621/2025)కి వ్యతిరేకంగా మూడవ పక్షం వారు దాఖలు చేసిన సెక్యూరిటైజేషన్ దరఖాస్తు డిఆర్‌టి, విశాఖపట్నంలో పెండింగ్‌లో ఉంది, సదరు కేసులో TCHFLకి వ్యతిరేకంగా ఎటువంటి స్టే ఉత్తర్వులు జారీ చేయబడలేదు.

8.	10006329	శ్రీ పంచదర్ల రాజు శ్రీమతి పంచంద్రాల సన్యాసమ్మ	Rs. 1794177/- & 19-12-2024	**Rs. 20,40,000/-** ధరావత్తు (ఈఎండి): రూ.2,04,000/- స్వాధీనతా రకం: భౌతికంగా	Rs. 2080533/- & 23-12-2025

స్థిరాస్తికి సంబంధించిన వివరణ: షెడ్యూలు-ఏ: యెనమలకుదురు గ్రామం, పెనమలూరు మండలం, ఎస్ఆర్ఓ పటమట, విజయవాడ, కృష్ణా జిల్లాలోని ఆర్ఎస్ నెం.47/2లోగల సైట్ యొక్క 300 చ.గ.లు లేదా 250.83 చ.మీ.ల విస్తీర్ణం మొత్తం. మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** 24.0 అడుగుల వెడల్పు రోడ్డు 45.0 అ.లు, **దక్షిణం:** వెలగపూడి నారాయణరావు ఆస్తి 60.0 అ.లు, **పడమర:** హొసన్న మినిస్ట్రీస్ ఆస్తి 45.0 అ.లు, **ఉత్తరం:** కసాని వెంకట నరేంద్ర ఆస్తి (నరేంద్రఅవెన్యూస్). **షెడ్యూలు-బి:** సెటిల్మెంట్ డీడ్ నం.3783/2013 ఆధారంగా శ్రీ పంచదర్ల రాజు పేరునగల, అందుకుజతచేసిన అనుబంధాలు మరియు అన్ని ఈస్‌మెంట్ హక్కులతో రామ్మడి ఏరియా, బాల్కనీ, 60చ.అ.ల కార్ పార్కింగ్‌తోసహా 700చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో షెడ్యూలు -ఏలోని నిర్మించిన "ఫణింద్ర అవెన్యూ", 1వ అంతస్తు, ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-3 లోని 20 చ.గ.లు లేదా 16.72 చ.మీ.ల విడదీయలేని ఉమ్మడి భాగం మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** మెట్లు మరియు ఉమ్మడి కారిడార్; **ఉత్తరం:** దీనికి మరియు ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్-4 మధ్య ఉమ్మడి గోడ.

9.	9793067	శ్రీ పోతు రెడ్డి ఎం. శ్రీమతి బుల్లెమ్మ మున్నంగి	Rs. 98,61,026/- ---------------- 12-12-2022	**Rs. 70,00,000/-** ధరావత్తు (ఈఎండి): రూ.7,00,000/- స్వాధీనతా రకం: భౌతికంగా	Rs. 14835875/- & 23-12-2025

స్థిరాస్తికి సంబంధించిన వివరణ :దీని మొత్తం భాగం: **1వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ఫ్లాట్ నెం.6, సైటు యొక్క 350చ.గ.లు లేదా 292.63 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** 28 అ.ల వెడల్పు రోడ్డు 52-6 అ.లు, **దక్షిణం:** కన్నెదర సుబ్బారావు ఫ్లాట్ నెం.7 సైట్ 60 అ.లు, **పడమర:** గాదె అంకిరెడ్డికి విక్రయించిన స్థలం-52.6 అ.లు, **ఉత్తరం:** శివారెడ్డి ఆస్తి 60అ.లు. **2వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ఫ్లాట్‌నెం.2, సైటు యొక్క 183.34 చ.గ.లు లేదా 153.29 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా:**సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్నమల్లారెడ్డి ఆస్తి 30అ.లు, **దక్షిణం:** మున్నంగి పోతి రెడ్డి ఫ్లాట్ నెం.3 సైటు 55 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 30 అ.లు, **ఉత్తరం:** యారం శివారెడ్డి ఫ్లాట్ నెం.2 సైట్ 55 అ.లు. **3వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ఫ్లాట్ నెం.3, సైటు యొక్క 220 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 36 అ.లు, **దక్షిణం:** పెరుమాళ్ల రాంబాబు యొక్క ఫ్లాట్ నెం.4 సైటు 55 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **ఉత్తరం:** మున్నంగి బుల్లెమ్మ ఫ్లాట్ నెం.2 సైటు 55 అ.లు.
4వ ఐటం: అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ఫ్లాట్ నెం.5, సైటు యొక్క 222 చ.గ.లు లేదా 185.61 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 36 అ.లు, **దక్షిణం:** ఫ్లాట్ నెం.5ఏ సైటు మరియు కుందుల రోడ్డు 55-6 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **ఉత్తరం:** పెరుమాళ్ల రాంబాబు ఫ్లాట్ నెం.4 సైట్ 55-6 అ.లు.
5వ ఐటం: అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమార్కేషన్ నెం.14/ఏ, 14/బి, ఫ్లాట్ నెం.8, సైటు యొక్క 240 చ.గ.లు లేదా 200.66 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** 28అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **దక్షిణం:** డి.వరప్రసాద్ ఫ్లాట్ నెం.9 సైటు 60అ.లు, **పడమర:** గాదె అంకిరెడ్డికి ఇతరులు విక్రయించిన సైటు-36 అ.లు, **ఉత్తరం:** కె.సుబ్బారావు ఫ్లాట్ నెం.7లోని సైట్ 60 అ.లు.

గమనిక: బిడ్డరుదారులు తమ బిడ్ సమర్పించే ముందు తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యాజ్యం, వివాదం ఏదైనా ఉంటే దాని ఫలితాన్ని బట్టి వేలం ఉంటుంది.
వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందడం, కొనుగోలు చేయడం లేదా పొందేందుకు ప్రయత్నించడం.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:

గమనిక: ఇ-వేలం అనునది **20-01-2026న మ.2.00గం.ల నుండి మ.3.00గం.ల మధ్య 5 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో పోర్టల్:** http://bankauctions.in/ **ద్వారా చేపట్టబడును.**

నియమ మరియు నిబంధనలు :

1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు వుంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2)** స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. **3)** బిడ్ పెంపుదల మొత్తం **రూ.10,000/-** (రూపాయలు పది వేలు మాత్రమే)గా ఉంటుంది. **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టీ/ఆర్టీజిఎస్/ ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్‌ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకంనిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో 12-01-2026న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల మధ్య స్థిరాస్తి తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించ బడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము / బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేయబడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజున తరువాత మొదటి కార్యాలయపు రోజున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారుస్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెస్సర్స్ 4 క్లోజర్, బ్లాక్ నెం.605 ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, ఇమెయిల్ :** info@bankauctions.in/ **లేదా మనిష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి:** Manish.Bansal@tatacapital.com, **అధీకృత అధికారి, మొబైల్ నెం:8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుదారు డిపాజిట్ చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: https://surl.li/vtrzke లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15) దయచేసి లింక్‌ను కూడాను దర్శించండి:** https://www.tatacapital.com/property-disposal.html
దయచేసి గమనించండి: ఈ ఆస్తి యొక్క అమ్మకం /వేలం కొరకు పేర్కొన్న వేలం పార్టనర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను **టిసిహెచ్ఎఫ్ఎల్** నియ మించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 02-01-2026

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సిఐటియు పోరాటాలతోనే 'ఉక్కు' పరిరక్షణ

అయోధ్యరామ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అనతలవట్టం ఆనందన్ నగర్ (విశాఖపట్నం)

సిఐటియు పోరాటాలతోనే దేశంలో స్టీల్‌ప్లాంట్ల పరిరక్షణ సాధ్యమౌతుందని వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, అఖిల భారత స్టీల్ కార్మికుల సమాఖ్య ఉపాధ్యక్షులు జె.అయోధ్యరామ్ అన్నారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభల్లో దేశంలో స్టీల్‌ప్లాంట్ల ప్రైవేటీకరణ అంశంపై మాట్లాడారు. నూతన ఆర్థిక విధానాల ప్రారంభం నుంచే ప్రభుత్వరంగంలోని స్టీల్‌ప్లాంట్లు, ఇతర పరిశ్రమల ప్రైవేటీకరణ ప్రయత్నం ప్రారంభమైందన్నారు. 1984లో అప్పటి ప్రభుత్వం పశ్చిమ బెంగాల్‌లోని బర్నపూర్ ఐఐఎస్‌సిఒ (ఇస్కో) ప్లాంట్‌ను 'ముకుంద' అనే బహుళ జాతి కంపెనీకి రూ.120 కోట్లకు విక్రయించేందుకు ప్రయత్నించిందని గుర్తుచేశారు. సిఐటియు పోరాటం వల్ల ప్లాంట్ ఇప్పటికీ ప్రభుత్వ రంగంలో కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వాలు దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్లలోగల పవర్‌ప్లాంట్లను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, దీనికి వ్యతిరేకంగా సిఐటియు చేస్తున్న సమరశీల పోరాటాల వల్ల ప్రభుత్వ చర్యలు ముందుకు వెళ్లలేకపోతున్నాయని వివరించారు. బెంగాల్‌లోని ఎల్లాయ్ స్టీల్‌ప్లాంట్, తమిళనాడులోని సేలం, కర్నాటకలోని భద్రావతి స్టీల్‌ప్లాంట్ల ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని కూడా అడ్డుకున్నామన్నారు. స్టీల్ పరిశ్రమలకు మూలాధారమైన ముడి ఖనిజ గనులను ప్రైవేటీకరించే చర్యల్లో భాగంగా కార్మిక పోరాటాలను అణిచివేస్తూ ఒడిశాలోని తల్దీ గనులను ఇప్పటికే అదానీ కంపెనీకి అప్పగించారని అన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ విక్రయించేందుకు 2021లోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రచేసిందని, దీనిపై సిఐటియు ఇతర సంఘాలను కలుపుకుంటూచేసిన సమరశీల పోరాటలవల్ల పాచిక పారలేదన్నారు. ఈ పోరాటం ఫలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.14 వేల కోట్లు కేటాయించినప్పటికీ, బ్యాంకు అప్పులు తీర్చడానికి, జిఎస్‌టి చెల్లింపులకు, విఆర్ఎస్ పథకానికి మాత్రమే సరిపోయాయన్నారు. కేవలం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ముడిసరుకు, రైల్వే రేక్‌లు, వర్కింగ్ క్యాపిటల్ కేటాయించకపోవడం వల్లే ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడో వంతుకు తగ్గించారని విమర్శించారు. ముడిసరుకు లభ్యత, వర్కింగ్ క్యాపిటల్ చేకూరడం వల్ల ప్లాంట్ 35ఏళ్ల చరిత్రలో మునుపెన్నడూ లేనంతగా కేవలం 2025 డిసెంబర్ నెలలో 6లక్షల టన్నుల ఉత్పత్తి సాధించిందన్నారు. ప్రభుత్వం రూ.5 వేల కోట్ల పెట్టుబడి పెడితే, రూ.58 వేల కోట్ల మేరకు పన్నుల రూపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమకూర్చడంతోపాటు లక్షమందికి ఉపాధి కల్పించడం సాధ్యమైందన్నారు. ఇటువంటి ప్లాంట్‌ని ఇఒఐ పేరిట దొడ్డిదారిన ప్రైవేటీకరణ చేసేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలను సిఐటియు అడుగడుగునా అడ్డుకుంటుందన్నారు. ఉత్పత్తితో ముడిపెట్టి వేతనాలు ఇవ్వడం, నాలుగు నెలల వేతనాలను బకాయి పెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు.

ప్రసంగిస్తున్న అయోధ్యరామ్

ఐక్య ఉద్యమాలు బలోపేతం

ప్రజా సంఘాల సౌహార్ద్ర సందేశాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- కామ్రేడ్ అనతలవట్టం ఆనందన్ నగర్

ఐక్య ఉద్యమాలు బలోపేతమే కర్తవ్యంగా సిఐటియు మహాసభ జరగాలని ప్రజా సంఘాల నేతలు పిలుపు నిచ్చారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభలో గురువారం ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యుయు, డివైఎఫ్ఐ తదితర ప్రజా సంఘాల నేతలు సౌహార్ద్ర సందేశాలు ఇచ్చారు. ఐక్య ఉద్యమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

కార్మిక-కర్షక ఐక్యతను ఎవ్వరూ ఆపలేరు : విజూ కృష్ణన్

కార్మిక, కర్షక ఐక్యతను ఎవ్వరూ ఆపలేరని ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ పేర్కొన్నారు. దేశంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులపై దాడి తీవ్రతరం అయిందని అన్నారు. "మోడీ సర్కార్ లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులపై, జిఆర్ఎఎంజి బిల్లు తీసుకొచ్చి వ్యవసాయ కార్మికులపై, సీడ్ బిల్లు తీసుకొచ్చి రైతులపై దాడికి పూనుకుంది. జిఆర్ఎఎంజి బిల్లుతో రాష్ట్రాలపై రూ.1.38 లక్షల కోట్ల ఆర్థిక భారం పడుతుంది. మోడీ ప్రభుత్వం గత బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.89 వేల కోట్లు మాత్రమే కేటాయించింది." అని అన్నారు. రైతులు చేపట్టిన చారిత్రాత్మక పోరాటంలో కార్మికులు వెన్నెముకగా నిలిచారని గుర్తు చేశారు. తమ పోరాటం సుదీర్ఘంగా సాగడానికి కూడా కార్మికుల మద్దతే కారణమని అన్నారు. ఆ పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోడీ సర్కార్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి), రుణమాఫీ, విద్యుత్ బిల్లు ఉపసంహరణ వంటి హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇప్పుడు విద్యుత్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టేందుకు సిద్ధపడిందని, దీన్ని తిప్పికొట్టాలని పిలుపిచ్చారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల ఉమ్మడి పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఉపాధి హామీ రద్దుతో తీవ్ర ప్రభావం : బి.వెంకట్

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం రద్దుతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడనుందని ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. "ఈ పథకంతో వ్యవసాయ కార్మికులతో పాటు లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులు ఉపాధి పొందుతున్నారు. కేరళ మినహా అనేక రాష్ట్రాలు ఉపాధి లక్ష్యాలను చేరుకోవడం లేదు. తాజాగా కేంద్ర ప్రభుత్వం చర్యతో ఉపాధి పూర్తిగా దూరం కానుంది." అన్నారు. కాబట్టి, లేబర్ కోడ్స్ రద్దు, జిఆర్ఎఎంజి రద్దు కోరుతూ జనవరి నుంచి కిసాన్ సభ, సిఐటియు తదితర సంఘాలతో చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణ విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా వ్యవసాయ కార్మిక సంఘం బలోపేతానికి సిఐటియు సహకారం కావాలని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విధానాల వల్ల అనేక అసమానతలు నెలకొన్నాయని విమర్శించారు. ఫిబ్రవరిలో చేపట్టబోయే దేశవ్యాప్త సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి ఐక్య ఉద్యమాల హెచ్చరిక జారీ కావాలని అన్నారు.

ప్రసంగిస్తున్న ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్

నిరుద్యోగంపై పోరాటం: హిమాఘ్నరాజ్ భట్టాచార్య

నిరుద్యోగం, యువత సమస్యలపై డివైఎఫ్ఐ, సిఐటియు కలిసి పోరాడాలని డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి హిమాఘ్నరాజ్ భట్టాచార్య అన్నారు. మోడీ సర్కార్ హయాంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగిందని, కానీ, ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. మరోవైపు యువత మెదళ్లను మతోన్మాద భావాలతో నింపాలని ప్రయత్నం తీవ్రతరం అయిందని, దీన్ని తిప్పికొట్టాలని పిలుపు ఇచ్చారు. నేటి యువతే రేపటి కార్మికులని కార్మికులు, యువత ఐక్య పోరాట ఆవశ్యకతను నొక్కి చెప్పారు. మోడీ సర్కార్ అధికారంలో వచ్చినప్పటి నుండి యువతే లక్ష్యంగా దాడి తీవ్రతరమయిందని, దీన్ని డివైఎఫ్ఐ ప్రతిఘటిస్తోందని అన్నారు. యువత, కార్మిక ఐక్య పోరాటాల బలోపేతానికి ఈ మహాసభ ప్రణాళికను రూపొందించాలని అన్నారు.

విద్యార్థి కార్మిక ఐక్యత అవసరం : ఎం.సాజీ

విద్యార్థి - కార్మిక ఐక్యతను బలోపేతం కావాలని ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఆదర్శ ఎం. సాజీ అన్నారు. "దేశంలోని నయా ఫాసిస్టు పాలనలో కార్పొరేట్ - మతోన్మాద శక్తుల బంధం ప్రజాస్వామ్య ప్రక్రియలపై దాడి చేస్తోంది. పార్లమెంట్, న్యాయ వ్యవస్థ, స్వతంత్ర దర్యాప్తు సంస్థలపై ఈ దాడి స్పష్టంగా కనిపిస్తోంది. నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థుల ఆకాంక్షలను కొల్లగొడుతున్నారు. ప్రధాని మోడీ బహిరంగ సభల్లో- దేశం ప్రకాశిస్తుందని చెబుతారు. కానీ, వాస్తవానికి దేశ మొత్తం ప్రభుత్వ విధానాల కారణంగా విలపిస్తోంది. ప్రభుత్వ విద్యపై మోడీ యుద్ధం ప్రకటించారు. ఫీజుల పెంపు, స్కాలర్ షిప్పుల్లో కోతలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీటిని ఎదుర్కొనేందుకు ఉమ్మడి పోరాటాలు అవసరం." అని పేర్కొన్నారు.

మహాసభకు హాజరైన తమిళనాడు ప్రతినిధులు

మహాసభకు హాజరైన కర్నాటక మహిళా ప్రతినిధులు

CITU
18th ALL INDIA CONFERENCE
2025 DEC 31 - 2026 JAN 4, VISAKHAPATNAM

పాలస్తీనాకు మద్దతుగా చిన్నారి

కేరళలో సహకార వ్యవస్థపై పుస్తకావిష్కరణ

నిర్బంధ మౌనం నుండి... నిర్ణయాత్మకమైన విజయం వరకు

- స్ఫూర్తిదాయకం సామ్‌సంగ్ కార్మికుల పోరాటం
- ఆలిండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇ.ముత్తుకుమార్

కె.రమేష్ నాయుడు

అవి ఒకరితో ఒకరు మాట్లాడుకునేందుకు వీలు లేని రోజులు. ప్రశ్నిస్తే గదిలో ఒంటరిగా బంధించడం, ఆపై ఉద్యోగం తీసేస్తామని, చంపుతామని బెదిరించడం. యూనియన్ ఏర్పాటుకు యాజమాన్యం ససేమిరా అంగీకరించని గడ్డు పరిస్థితులు. ఇటువంటి దుస్థితి నుంచి సామ్‌సంగ్ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకోవడం మాత్రమే కాదు. వేతనాలు సహా పిఎఫ్, ఇఎస్ఐ, బీమా తదితర సదుపాయలను సాధించారు' నిర్బంధ మౌనం నుండి నిర్ణయాత్మకమైన ఈ విజయాన్ని సాధించిన తీరును విశాఖలో జరుగుతున్న సిఐటియు అఖిల భారత మహాసభకు హాజరైన సామ్‌సంగ్ ఆలిండియా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇ.ముత్తుకుమార్ ప్రజాశక్తికి వివరించారు. ఇంటర్వ్యూ వివరాలు క్లుప్తంగా :

ప్ర: సామ్‌సంగ్ కంపెనీలో కార్మికుల స్థితి గతుల గురించి చెప్పండి

జ: సామ్‌సంగ్ ఒక బహుళజాతి కంపెనీ. మొత్తం 28 దేశాల్లో సెల్‌ఫోన్, వాషింగ్ మెషిన్, ఫ్రిజ్, ఎసి, కంప్రెజర్, టెలివిజన్ తదితర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు తయారు చేస్తోంది. మన దేశంలో ఢిల్లీలో సెల్‌ఫోన్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్, తమిళనాడులోని కంచిలో వాషింగ్ మెషిన్, ఫ్రిజ్, ఎసి, కంప్రెజర్, టెలివిజన్ తయారీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో ఎక్కడా కనీస వేతనాలుగానీ, కార్మిక చట్టాలుగానీ అమలుకావు. కనీస వేతనాలు లేవు, పనిగంటలకు పరిమితి లేదు. దీనిని పశ్నిస్తే వేధింపులు. గట్టిగా అడిగితే రోజంతా ఒంటరి గదిలో బందీగా ఉంచువారు. తనలో తాను మాట్లాడుకోవడానికి కూడా అంగీకరించేవారు కారు.

ప్ర: ఆ పరిస్థితిలో యూనియన్ ఎలా ఏర్పాటు చేశారు? యాజమాన్య స్పందన ఏమిటి?

జ: కొంతమంది కార్మికులతో 2024లో జూన్‌లో సామ్‌సంగ్ ఆలిండియా వర్కర్స్ యూనియన్ ఏర్పాటుచేశాం. దీనిని సామ్‌సంగ్ యాజమాన్యం ససేమిరా ఒప్పుకోలేదు. ఆ ప్రయత్నం మొదలు చేసినప్పటి నుంచి కొత్త సమస్యలు, అదనపు వేధింపులు మొదలయ్యాయి. కంపెనీలో ఏ ఇద్దరూ మాట్లాడుకోవడానికి వీలు లేదు. సంఘంలో చేరిన కార్మికుల డిపార్ట్‌మెంట్ మార్పు తప్పనిసరి. అప్పటికీ వినిపించుకోకపోతే ఫెర్ఫార్మెన్స్ అవెన్యుల్లో కోత పెట్టేవారు.

ప్ర: యూనియన్ - యాజమాన్యం మధ్య ఘర్షణ, పోరాటం ఫలితం గురించి చెప్తారా?

జ: కొందరు కార్మికులతో ఏర్పాటైన యూనియన్‌లోకి పదులు, వందలు దాటి వేల సంఖ్యలోకి చేరింది. యూనియన్‌ను గుర్తించాలనే డిమాండ్ మొదలుకుని వేతనాలు పెంచాలని, ఇతర సదుపాయాలు కల్పించాలని పెద్దపెట్టున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పనిలో చేరడానికి ముందు, పని ముగించిన తరువాత కార్మికులు అధిక సంఖ్యలో సమావేశం అయ్యేవారు. మరోవైపు యాజమాన్యం కార్మికులను చెదరగొట్టేందుకు ప్రభుత్వ సహకారంతో అరెస్టులు చేయించడం, జైళ్లకు పంపడం వంటి చర్యలకు పాల్పడింది. చివరకు 2024సెప్టెంబర్ 9న కార్మికులు బంద్ పాటించడంతో ఉత్పత్తి స్తంభించింది. విధిలేని పరిస్థితుల్లో యాజమాన్యం దిగిరాక తప్పలేదు. యూనియన్ ఏర్పాటుకు అంగీకరించింది.

ప్ర: యూనియన్ ఏర్పాటుతో సమస్యలు పరిష్కారమయ్యాయా?

జ: లేదు... లేదు... యూనియన్ ఏర్పాటుకు యాజమాన్యం అంగీకరించినప్పటికీ దాన్ని చట్టబద్ధంగా గుర్తించేందుకు ప్రభుత్వం ముందుకు రాలేదు. కార్మిక శాఖ తిరస్కరించింది. ట్రేడ్ యూనియన్‌గా గుర్తించాలంటూ ప్రభుత్వంపై మరోసారి పోరాటం చేయడంతో 2025 ఫిబ్రవరి 27న యూనియన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం లభించింది. ఆ తరువాత వేతనాలు అమాంతంగా పెరిగాయి. పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యుటీ, బీమా తదితర సదుపాయాలన్నీ కార్మికులు పొందుతున్నారు. దీన్ని కంటగింపుగా భావిస్తున్న యాజమాన్యం తప్పుడు ఆరోపణలతో 27 మంది నాయకులను సస్పెండ్ చేయించింది. దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా మొక్కవోని దీక్షతో పోరాడుతున్నారు.

ఆకట్టుకుంటున్న విశాఖ పుస్తక మహోత్సవం

- వందకుపైగా ప్రచురణ సంస్థలు
- లక్షకుపైగా పుస్తకాలు కొలువు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

సిఐటియు 18వ అఖిల భారత మహాసభ సందర్భంగా గత నెల 27 నుంచి ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగుతున్న శ్రామిక ఉత్సవ్‌లో ఏర్పాటు చేసిన విశాఖ పుస్తక మహోత్సవం అందరినీ ఆకట్టుకుంటోంది. గురువారానికి ఇది ఆరో రోజుకు చేరుకోగా అన్ని రోజులూ పుస్తక ప్రియుల తాకిడి కనిపించింది. శుక్రవారం చివరి రోజు కావడంతో మరింత ఎక్కువ మంది వచ్చే అవకాశముంది. ఈ పుస్తక మహోత్సవాన్ని ఎయు విశ్రాంత ఆచార్యులు వెలమల సిమ్మన్న గత నెల 27న ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, కవి, రచయిత తెలకపల్లి రవి, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి కె.లక్ష్మయ్య పాల్గొన్నారు.

విలువైన పుస్తకాలు

ఈ పుస్తక మహోత్సవంలో దేశవ్యాప్తంగా ఉన్న వందకు పైగా ప్రచురణ సంస్థల నుంచి లక్షకుపైగా పుస్తకాలను ప్రదర్శనకు అందుబాటులో ఉంచారు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కథలు, కథానికలు, నవలలు, నాటికలు, ఆత్మకథలు, ప్రేరణాత్మక పుస్తకాలు, సెల్ఫ్ హెల్ప్, సైన్స్, చరిత్ర, గణితం, స్పోకెన్ ఇంగ్లీష్, హిందీ స్పీకింగ్ కోర్సులు, అభ్యుదయ సాహిత్యం, బాల సాహిత్యం, పిల్లల యాక్టివిటీ, ఫజల్ బుక్స్ వంటి విస్తృతమైన విభాగాలు సందర్శకులకు, పాఠకులకు ఆకర్షణగా నిలిచాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ కవులు, రచయితల ఫొటో గ్యాలరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పుస్తక మహోత్సవం మొదటి రోజు పెద్ద సంఖ్యలో పాఠకులు హాజరై స్టాళ్లను సందర్శించి పుస్తకాలు కొనుగోలు చేశారు. రెండో రోజు నుంచి పుస్తక అమ్మకాలు జోరుగా ప్రారంభమయ్యాయి. విఎంఆర్‌డిఎ కమిషనర్ తేజ్ భరత్.. పుస్తక స్టాళ్లను సందర్శించి, పుస్తకాల ప్రాముఖ్యతపై మాట్లాడారు. పుస్తక మహోత్సవ నిర్వాహకులు కిరణ్ మాటల్లో చెప్పాలంటే 'పుస్తకాలు ఒక వ్యక్తి ఆలోచనలను మాత్రమే కాదని, సమాజ దిశను కూడా మార్చే శక్తి కలవని' అన్నారు. పరిశ్రమలు, పోర్టులు, స్టీల్‌ప్లాంట్‌కు ప్రసిద్ధిగాంచిన విశాఖ నగరం పాఠక సమాజానికి కూడా కేంద్ర బిందువని ఆయన అంటున్నారు. శ్రమకు దిశ చూపే శక్తి సాహిత్యానికి ఉందని, అందుకే శ్రామిక ఉత్సవాలలో పుస్తక మహోత్సవం ఒక ముఖ్యమైన భాగమని తెలిపారు.

పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థినులు

పుస్తకం.. పుష్పక విమానం

ప్రతి ఇంటిలోనూ వంటగది ఉన్నట్టే పుస్తకాలు గది ఉండాలని సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం పేర్కొనగా, పుస్తకం అంటే వీసా లేకుండా విశ్వదర్శనం చేయించే అద్భుతమైన పుష్పక విమానం అని ప్రముఖ కవి సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు. ఇటీవల శ్రామిక ఉత్సవ్‌కు విచ్చేసిన ఆయన ఈ పుస్తక మహోత్సవాన్ని సందర్శించి పుస్తకాల గొప్పతనాన్ని తెలియజెప్పారు. జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, ప్రముఖ సినీ నటి రోహిణి, నటులు, దర్శకులు మాదాల రవి, బాబ్జీ వంటివారు ఈ పుస్తక ప్రదర్శనను తిలకించి హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటివి అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరారు.

స్ఫూర్తిదాయకంగా చర్చలు

ప్రత్యామ్నాయంగా కేరళ మోడల్

- మా రాష్ట్రంలో లేబర్ కోడ్లు అమలు చేసే ప్రసక్తే లేదు
- సిఐటియు మహాసభకు పంపిన సౌహార్ద సందేశంలో కేరళ సిఎం పినరయి విజయన్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అనతలవట్టం ఆనందన్ నగర్

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రత్యామ్నాయంగా తాము తీసుకొచ్చిన కేరళ మోడల్‌కు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. సిఐటియు 18వ అఖిల భారత మహాసభకు పంపిన సందేశంలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రాలపై ఎనలేని ఆర్థిక భారాన్ని మోపుతూ, సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తోందని విజయన్ విమర్శించారు. కేరళ ప్రభుత్వ కార్మిక హక్కులు, సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందుకే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను అమలు చేయడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే కేరళ అసెంబ్లీ కార్మిక వ్యతిరేక నిబంధనలకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్మికుల ప్రయోజనాలు కాపాడడానికి తమ స్వంత నియమాలు రూపొందించడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుత పోరాటాన్ని "కార్పొరేట్-కమ్యూనల్ పొత్తు"కు వ్యతిరేక పోరాటంగా ఆయన అభివర్ణించారు."భారత ప్రజాస్వామ్య గణతంత్రం మనుగడకు" ఇది అత్యంతావశ్యకమని ఆయన పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రాలు ఆర్థికంగా దివాలా తీసే ప్రమాదం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ "నయా-ఉదారవాద" విధానాన్ని "కేరళ మోడల్"తో తిప్పికొడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను తేవడం దారుణమన్నారు. దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న కార్మికుల హక్కులను క్రమబద్ధంగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో, రాజ్యాంగ ప్రవేశికలో కార్మిక హక్కులను పేర్కొన్నారని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనం వంటి హక్కులు పాలకుల "దాతృత్వం" కాదని, ముంబయి, కలకత్తా, కేరళ (ఉదా., పున్నప్ర-వాయలార్) కార్మికులు "రక్తం, శ్రమ"తో సాధించుకున్నవని ఆయన నొక్కి చెప్పారు. కాని కార్మికుల రక్తం, శ్రమ గురించి ఏమాత్రం పట్టించుకోని మోడీ సర్కార్ కార్మికుల హక్కులను హరిస్తోందని విమర్శించారు. ఈ కోడ్లతో ఉద్యోగ భద్రతకు ప్రత్యక్ష ముప్పు వస్తుందని తెలిపారు. శాశ్వత ఉపాధి ముగుస్తుందని, కార్మికులు యూనియన్లలో చేరకుండా లేదా దోపిడీని నిరసించకుండా నిరోధించే "శాశ్వత ముప్పు" ఏర్పడుతుందని పేర్కొన్నారు. కేరళలో అసంఘటిత కార్మికులకు (టైలర్లు, చేపల కార్మికులు, నిర్మాణ కార్మికులు మొదలైన) భద్రత కల్పించే 30కి పైగా సంక్షేమ నిధి బోర్డులు ఉన్నాయని అన్నారు. కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థల్లో "పెట్టుబడి ఉపసంహరణ" విధానాన్ని అనుసరిస్తుదని, కేరళ హిందూస్తాన్ న్యూస్‌ప్రింట్ లిమిటెడ్ (ఇప్పుడు కేరళ పేపర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్), బిహెచ్ఇఎల్-ఇఎంఎల్ వంటి ప్రభుత్వ రంగ యూనిట్లను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పునరుద్ధరించిందని తెలిపారు.

సహకార బంధాన్ని పెంపొందించుకుందాం

- చైనా ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సందేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అనతలవట్టం ఆనందన్ నగర్

సిఐటియుతో గల సహకార బంధాన్ని పటిష్టం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆల్ చైనా ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఎసిఎఫ్‌టియు) తెలిపింది. ఈ మేరకు పంపిన సందేశంలో 18వ మహాసభ భారత కార్మికవర్గాన్ని మరింత ఏకం చేయటానికి దోహదపడుతుందని, కార్మికవర్గానికి కొత్త ప్రేరణను అందిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. "ఎసిఎఫ్‌టియు, సిఐటియు మధ్య చాలాకాలంగా స్నేహపూర్వక సంబంధాలు, సహకారం ఉన్నాయి. దానిని కొనసాగిస్తాం" అని పేర్కొంది.

విశాఖపట్నం ఎయు కన్వెన్షన్ సెంటర్ (అనతలవట్టం ఆనందన్ నగర్)లో ఐదు రోజులపాటు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభ రెండవ రోజు గురువారం ప్రతినిధుల చర్చలు ఉత్సాహపూరితంగా సాగాయి. ప్రధాన కార్యదర్శి మహాసభ ముందుంచిన రిపోర్టులో మొదటి భాగమైన కార్యకలాపాలపై చర్చించారు. గత మహాసభ నుంచి ఇప్పటి వరకు దాదాపు మూడేళ్ల కాలంలో నిర్వహించిన స్వతంత్ర, ఐక్య పోరాటాలను ప్రతినిధులు సింహావలోకనం చేసుకున్నారు. సాధించిన విజయాలను, ఎదుర్కొన్న సవాళ్లను, స్ఫూర్తినిచ్చిన విషయాలను, ఎదురైన అనుభవాలను, తీసుకున్న గుణపాఠాలను పంచుకున్నారు. భవిష్యత్తు కార్యాచరణకు మార్గదర్శకం అయ్యేందుకు ఆలోచనలు తోడ్పడతాయని పేర్కొన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు సాగిన చర్చల్లో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, సమాఖ్యలు, సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

అనతలవట్టం ఆనందన్ నగర్ (విశాఖపట్నం) నుండి కెవిఎస్‌వి ప్రసాద్

ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి డిఎన్‌విడి ప్రసాద్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల ప్రభుత్వం అధికారంలో ఉందని రాష్ట్ర ప్రతినిధి డిఎన్‌విడి ప్రసాద్ అన్నారు. చర్చల్లో ఆయన మాట్లాడుతూ 'గత వైసిపి ప్రభుత్వం కేంద్రంలోని మోడీ సర్కార్‌కు అన్ని విధాలా బయటి నుంచి మద్దతిచ్చింది. ఇప్పుడు బిజెపి-జనసేనతో కలిపి టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చింది. వైసిపి, టిడిపి కూటమి రెండు ప్రభుత్వాలూ కార్మిక వ్యతిరేక విధానాలనే అమలు చేశాయి. కూటమి వచ్చాక బిజెపి-ఆర్ఎస్ఎస్‌లకు బహిరంగంగా టిడిపి, జనసేన మద్దతివ్వడంతో పాటు వారి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా రాష్ట్రంలో మతోన్మాద ఆలోచనలను పెంచుతున్నాయి. మతోన్మాదం వైపు ప్రజలను నడిపిస్తున్నాయి. ఆర్థిక విషయాల్లో మోడీ విధానాలనే కూటమి అమలు చేస్తోంది. టిడిపి సర్కారు ఇటీవల విశాఖలో నిర్వహించిన సిఐఐ సమ్మిట్‌లో పలు కార్పొరేట్ సంస్థలకు ఉదారంగా రాయితీలిస్తూ ఒప్పందాలు చేసుకుంది. అదానీ, అంబానీలకు భూములను, సహజవనరులను, పవర్ ప్రాజెక్టులను అప్పగిస్తోంది. ఎకరా రూపాయికి కారుచవకగా కంపెనీలకు భూములు కేటాయిస్తోంది. ఎపిఎస్ఆర్‌టిసి భూములను అమ్ముతోంది. పిపిపి పేరిట ప్రైవేటీకరిస్తోంది. కార్మికశాఖ నిర్వీర్యమైంది. గూగుల్ డేటా సెంటర్ వలన వేల ఉద్యోగాలొస్తాయంటూ ప్రచారం చేయగా, కేవలం 200 మందికే ఎంప్లాయిమెంట్ వస్తుందని తేలింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట కార్పొరేట్లకు అనుకూల చట్టాలు చేస్తోంది. కేంద్రంలో మోడీ సర్కార్ లేబర్ కోడ్స్ తేకముందే, రాష్ట్రంలో పనిగంటలను 12 గంటల వరకు పెంచుతూ, రాత్రి షిఫ్టుల్లో మహిళలను పని చేయించుకునేందుకు అనుమతిస్తూ చట్టాన్ని సవరించింది. రాష్ట్రంలో వామపక్షాలు మాత్రమే కూటమి విధానాలను ప్రశ్నిస్తున్నాయి' అని చెప్పారు.

లేబర్ కోడ్స్‌పై ఆందోళనలు

గోపీనాథ్, కేరళ

'మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ రద్దుపై ఆందోళనలు నిర్వహించాం. మరే రాష్ట్రంలో లేని విధంగా కేరళలో సిఐటియు కమిటీలు గ్రామ పంచాయితీ స్థాయికి వికేంద్రీకరించాం. ఇతర సంఘాలతో సంయుక్త కార్యాచరణకు ప్రయత్నిస్తున్నాం. పశ్చిమబెంగాల్, త్రిపురలో వామపక్ష ప్రభుత్వాలు ఓడిపోయిన నేపథ్యంలో తమ రాష్ట్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల నుంచి కార్మిక ఉద్యమంపై దాడులు ఎక్కువయ్యాయి'.

బ్యాంకుల తగ్గుదలతో మనీలాండరింగ్

దేబేంజన్ చక్రవర్తి, పశ్చిమబెంగాల్



'మోడీ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ రంగ బ్యాంకులు తగ్గిపోతున్నాయి. దీనివల్ల మనీలాండరింగ్ బిజినెస్ పెరిగింది. సిఐటియు నిరుద్యోగ సమస్యపై పని చేస్తోంది. బ్రిగేడ్ మైదానంలో వివిధ వర్గాల భారీ ర్యాలీలు జరిగాయి'.

నిరంతర పోరాటాలు

తెలంగాణ నుంచి ఎస్. వీరయ్య

'కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించేందుకు మూడంచెల వ్యూహాత్మక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్నాం. వ్యవసాయ, వ్యవసాయ కార్మిక సంఘాలతో కలిసి సిఐటియు పని చేస్తోంది. సార్వత్రిక సమ్మెలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విస్తృత ప్రచారం నిర్వహించాం. సింగరేణిలో చొరవ చూపడంతో ప్రతిష్ట పెరిగింది. రాష్ట్రంలో 63 పారిశ్రామిక కస్టర్లను గుర్తించి 55 క్లస్టర్లకు కేడర్‌ను కేటాయించాం. 440 కంపెనీల్లో కార్మికుల సమస్యలపై సర్వే చేశాం. యూనియన్లు లేని సింజెంటా, గ్లాండ్ ఫార్మా వంటి కొత్త పరిశ్రమల్లో ఉద్యోగుల సమస్యలపై జోక్యం చేసుకున్నాం. సిగాచి కంపెనీలో ప్రమాదం జరిగినప్పుడు కార్మికుల కుటుంబాలకు అండగా నిలిచాం. ముఖ్యమంత్రి సందర్శించి పరిహారం విషయంలో మన డిమాండ్లకు అంగీకరించాల్సి వచ్చింది. ఉత్పాదకరంగం, బొగ్గు, స్కీం వర్కర్స్ తదితర పలు రంగాల్లో పని చేస్తున్నాం'.

శాంసంగ్‌లో విజయం

షణ్ముగం నయనార్, తమిళనాడు

'బహుళజాతి సంస్థ శాంసంగ్‌లో ఎక్కడా సంఘం పెట్టుకోడానికి వీల్లేదనేది ఆ కంపెనీ పాలసీ. కంపెనీ విధానానికి తమిళనాడు ప్రభుత్వం మద్దతిచ్చి కార్మికుల ఆందోళనలను అణిచేందుకు ప్రయత్నించింది. అలుపెరుగని పోరాట ఫలితంగా శాంసంగ్ దిగి రావాల్సి వచ్చింది. ఇది చారిత్రక విజయం. రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై పలు రూపాల్లో పోరాటాలు జరిగాయి. రాష్ట్రంలో మతోన్మాద చర్యలు అధికమయ్యాయి'.

ప్రజాస్వామ్య హక్కుల్లేవు

అమితవ దత్తా, త్రిపుర

'బిజెపి వచ్చాక త్రిపురలో చట్ట బద్ధ పాలన అమల్లో లేదు. ప్రజాస్వామ్య హక్కులు లేవు. క్రైస్తవులు, ముస్లింలపై దాడులు భయోత్పాతం కలిగిస్తున్నాయి. అన్ని రకాల నేరాలు సాగుతున్నాయి. ఇటువంటి ప్రతికూలతల మధ్య సంఘం కార్యకలాపాలను నిర్వహిస్తున్నాం. అననుకూల పరిస్థితుల్లోనూ కార్మికులను, బాధితులను సమీకరించి కొన్ని విజయాలనైనా సాధించి వారిలో విశ్వాసం కలిగిస్తున్నాం'.

అమెరికా ఒత్తిడి

అమెరికా ఒత్తిడితో ఆ దేశం నుంచి ముడి చమురును బ్యారెల్‌కు 4.65 డాలర్లు ఎక్కువపెట్టి భారతదేశం కొనుగోలు చేస్తోందని, రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని ఆయల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రతినిధి నుగెన్ జితియా అన్నారు. హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ వంటి సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రైవేటు చేస్తోందని, వ్యతిరేకంగా పోరాడుతున్నామన్నారు. స్కీం వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఆందోళనలు చేశామని అస్సాం నుంచి మాట్లాడిన ఇందిరా నెవార్ చెప్పారు. మహారాష్ట్రలో ధారావి ప్రాజెక్టు అదానీ దోపిడీకి పరాకాష్ట అని ఆ రాష్ట్ర ప్రతినిధి వివేక్ మెంటారియా అన్నారు. పర్యావరణానికి హాని అని తెలిసినా బిజెపి సర్కార్ అదానీకి సాల్ట్ ప్రాజెక్టు అప్పగించిందన్నారు. బిజెపి ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణలను ప్రతిఘటిస్తున్నామని వివరించారు. ఒరిస్సా ప్రభుత్వం కార్మిక చట్టాన్ని సవరించి పనిగంటలు తగ్గించిందని, మూడు షిఫ్టుల నుంచి రెండు షిఫ్టులకు తగ్గించడం వలన ఒక షిఫ్టు ఉద్యోగుల ఉపాధి పోయిందని చెప్పారు. మైనింగ్ రాష్ట్రమైన జార్ఖండ్‌పై కార్పొరేట్ల కన్నుపడిందని, మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు వనరులను అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని ఆ రాష్ట్రం నుంచి చర్చల్లో పాల్గొన్న సంజయ్ పాశ్వాన్ తెలిపారు. ఇంకా అనుపమ్ (బీహార్), ఎ పద్మనాభన్ (మధ్యప్రదేశ్), దేబషిష్‌బసు చౌదరి (బెఫి), మహాసింగ్ రోరి (పంజాబ్), వీరేంద్రగౌడ్ (ఢిల్లీ), అరుణ్‌దత్తా (గుజరాత్), జైభగవాన్ (హర్యానా), ఇంద్రాణి ముఖర్జీ (అంగన్‌వాడీ), సుదీన్‌దా (ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్) చర్చల్లో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రజా నాట్యమండలి కళారూపాలు

శ్రామిక ఉత్సవ్‌లో ఆట, పాట ఆకట్టుకుంటున్నాయి. అభ్యుదయ గేయాలు చైతన్యం రేకెత్తిస్తున్నాయి. డ్యాన్సులతో, డప్పుల మోతతో వేదిక హోరెత్తుతోంది. వీక్షకులు చప్పట్ల వర్షం కురిపిస్తూ కళాకారులకు ఉత్సాహాన్నిస్తున్నారు. వెరసి ఎయు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తలపెట్టిన శ్రామిక ఉత్సవ్ అదరహో అనిపించింది. ప్రజానాట్య మండలి కళాకారులు వరుసగా ఆరో రోజు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, మున్సిపల్, జివిఎంసి, తదితర రంగాల, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై సిఐటియు ఆధ్వర్యాన చేపట్టిన, నిర్వహిస్తున్న ఐక్యపోరాటాలను, సాధించిన హక్కులను గుర్తుచేస్తూ 'పోరాటాల సంఘమో.. సిఐటియు సంఘమో' అంటూ ప్రజానాట్య మండలి కళాకారులు పాడిన పాట ఆలోచింపజేసింది. జివిఎంసి కార్మికులు ప్రదర్శించిన తీన్‌మార్ సభికులను ఆకట్టుకుంది. 'అమ్ముతుంటే చూస్తామా.. ప్రభుత్వ రంగాన్ని', 'ప్రయివేటు భూతం లేచింది బిడ్డా', 'పాడి ఆవును అమ్మేసి.. పాలు కొనుక్కుందామా'.. అంటూ ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలను ఎలా కార్పొరేట్లకు పాలకులు కట్టబెడుతున్నదీ కళాకారులు వివరించారు.

పాలస్తీనా ప్రజలకు సంఘీభావం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అనతలవట్టం ఆనందన్ నగర్

పాలస్తీనాకు మహాసభ ప్రతినిధుల సంఘీభావం

పాలస్తీనా ప్రజలకు సిఐటియు మహాసభ సంఘీభావం ప్రకటించింది. ఈ మేరకు తీర్మానాన్ని జె.మెర్సీ కుట్టీ అమ్మ ప్రతిపాదించగా ఎంఎ షేక్ బలపర్చారు. మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తీర్మానాన్ని ప్రతిపాదించిన సమయంలో మహాసభలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. 'ఫ్రీ...ఫ్రీ... పాలస్తీనా' నినాదాలు మారుమ్రోగాయి. అమెరికా సామ్రాజ్యవాదం మద్దతునే పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మారణహోమాన్ని సృష్టించిందని తీర్మానంలో పేర్కొన్నారు. 2025 నాటికి 67వేల మంది పాలస్తీనా ప్రజలు హత్యలకు గురయ్యారని, వీరిలో ఎక్కువ మంది మహిళలు, పిల్లలే ఉన్నారని తీర్మానంలో పేర్కొన్నారు. ఈ దాడుల్లో . 1,79,000 మందికి పైగా గాయపడ్డారని, . 70 శాతం ఆస్పత్రులు, పాఠశాలలు ధ్వంసమయ్యాయని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా పాలస్తీనా ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఆహారం,నీరు మెడిసిన్ ఇవ్వడానికి నిరాకరించారని పేర్కొన్నారు. 'అంతర్జాతీయ చట్టాలు ఐక్య రాజ్యసమితి తీర్మానాలను ఉల్లంఘించి, అమానవీయ చర్యలకు ఇజ్రాయిల్ పాల్పడింది. గాజాను చట్టవిరుద్ధంగా దిగ్బంధించింది. ప్రజలను అపహరించటంతో పలువురు మానవతావాదుల చొరవను అడ్డుకున్నారు' అని తీర్మానంలో పేర్కొన్నారు. 'ఇటువంటి చర్యలు అంతర్జాతీయ నిబంధనలు మానవ హక్కుల పట్ల ఇజ్రాయిల్ ధిక్కారాన్ని మరింత బహిర్గతం చేశాయి. 'నిర్బంధంలో ఉన్న పాలస్తీనా కార్మికులు, ట్రేడ్ యూనియన్ల సాహసోపేత పోరాటాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ప్రపంచ కార్మిక వర్గ ప్రతిఘటనను సిఐటియు హృదయపూర్వకంగా అభినందిస్తుంది. ఈ చర్యలు పాలస్తీనాకు సంఘీభావం, సామ్రాజ్యవాదం, కార్పొరేట్ దోపిడీ, యుద్ధానికి వ్యతిరేకంగా విస్తృత పోరాటం నుంచి విడదీయరానిదని నిరూపిస్తాయి.' అని తీర్మానంలో పేర్కొన్నారు. 1967 కి ముందు తూర్పు జెరూసలేం రాజధానిగా ఉన్న స్వతంత్ర్య సార్వభౌమ పాలస్తీనా, జాతీయ విముక్తికోసం పాలస్తీనా ప్రజల పోరాటానికి అచంచలమైన సంఘీభావాన్ని పునరుద్ఘాటించాలని మహాసభ పేర్కొంది. తక్షణమే బేషరతుగా కాల్పుల విరమణ చేయాలని గాజా నుంచి ఇజ్రాయిల్ దళాలను పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది.

శాంతి చట్టాన్ని రద్దు చేయాలి

దేశ అణు సార్వభౌమత్వాన్ని అమెరికా ప్రయోజనాలకు అప్పగించే శాంతి చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం మహాసభ డిమాండ్ చేసింది. ఈ తీర్మానాన్ని సిఐటియు కోశాధికారి ఎం.సాయిబాబు ప్రతిపాదించగా విఎస్ రామ బలరిచారు. న్యూక్లియర్ చట్ట సరవణతో అణు శక్తి రంగాన్ని ప్రైవేటు వ్యక్తులచేతుల్లోకి పెట్టడమేనని, ఇది దేశ భద్రతకు నష్టం చేకూర్చడమేనని అన్నారు. పౌర అణుశక్తి రంగం ప్రైవేటీకరణ జరుగుతుందన్నారు. ఈ బిల్లును మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎటువంటి చర్చకు పెట్టకుండా ఏకపక్షంగా ఆమోదింపజేసుకుందని అన్నారు. కేంద్రం ఏకపక్ష నిర్ణయాన్ని సిఐటియు ఖండిస్తుందన్నారు.

1962 చట్టాన్ని రద్దు చేస్తూ 2025లో తీసుకొచ్చిన శాంతి చట్టాన్ని మహాసభ తీవ్రంగా ఖండించింది. ఈ చట్టం ప్రమాదకర ప్రజావ్యతిరేక, సార్వభౌమ వ్యతిరేకమైనదని మహాసభ నొక్కి చెప్పింది.

ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించండి

- జిఆర్ఎఎంజిని రద్దు చేయండి
- సిఐటియు మహాసభ డిమాండ్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అనతలవట్టం ఆనందన్ నగర్

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమల్లోకి తీసుకువచ్చిన విబి-జి ఆర్ఎఎం జి చట్టంను రద్దు చేసి, మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని తక్షణమే అమలులోకి తీసుకురావాలని సిఐటియు అఖిలభారత మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కాశ్మీర్ సింగ్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, పంజాబ్‌కు అమర్‌నాథ్ బలపర్చారు. 'నిధులకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి భరోసా ఇస్తూ, 200 రోజుల పనిదినాలను కల్పిస్తూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి' అని తీర్మానంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ దిశలో నిర్ణయం తీసుకునేంతవరకు కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని మహాసభ పిలుపునిచ్చింది. నరేంద్రమోడీ ప్రభుత్వం అమానుషంగా, దురుద్దేశ్యపూర్వకంగా మహాత్మాగాంధీ చట్టాన్ని రద్దు చేసిందని తెలిపారు. 'గ్రామీణ పేదలకు జీవనాడిగా ఉన్న ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ సర్కార్ తొలినుంచీ కుట్ర పన్నింది. అందులో భాగంగానే బడ్జెట్ కేటాయింపుల్లో కోత విధించింది. ఇప్పుడు ఏకంగా పనిహక్కే లేకుండా చేసేంది' అని పేర్కొన్నారు.

తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న కాశ్మీర్ సింగ్, బలపరుస్తున్న అమర్‌నాథ్

కార్పొరేట్ హిందుత్వ శక్తుల పట్టుకోసమే...

'మహాత్మాగాంధీ పేరు ఉన్న ఉపాధిహామీ చట్టంను తొలగించి. దాని స్థానంలో ఉపాధికి పూచీ లేని 'జి రామ్ జి' చట్టంను తీసుకురావడం వెనుక ధనిక రైతులు, భూస్వాములకు, పెట్టుబడి దారులకు మేలు చేసే లక్ష్యం ఉంది' అని మహాసభ తీర్మానంలో పేర్కొంది.' గ్రామీణ పేద రైతులు వ్యవసాయ కార్మికుల హక్కులపై కొత్త చట్టం దాడి చేస్తోంది. ఇది ఆర్ఎస్ఎస్ ప్రభావిత బిజెపి ప్రభుత్వం కార్పొరేట్,హిందుత్వ శక్తుల పట్టును బలపర్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్న ప్రయత్నం. ఇది పాలకుల విభజన రాజకీయాలకు, నయా ఉదారవాద అజెండా అమలు తీరుకు నిదర్శనం' అని మహాసభ తీర్మానంలో తెలిపింది.

ఎందుకు వ్యతిరేకించాలి...!

- కార్మికుడు కోరినప్పుడల్లా పని కల్పించరు. డిమాండ్ ఆధారిత విధానం రద్దు అవుతుంది.
- కేంద్రం నిర్ధేశించిన బడ్జెట్ పరిమితి కారణంగా సరఫరా ఆధారిత విధానంగా మారింది.
- 40శాతం ఖర్చును రాష్ట్రాలపై తోసివేసింది. ఈ అదనపు భారం గ్రామీణ కార్మికుల ఉద్యోగాలు, వేతనాలపై ప్రభావం పడుతోంది.
- వేతనాల నిర్ణయం, పథకం అమలయ్యే ప్రాంతాలు, కాల పరిమితి అన్నింటిపైనా కేంద్రానిదే అధికారం.
- గ్రామసభల ప్రాధాన్యతను తగ్గించడం 73వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకం
- జాబ్ కార్డుల రేషనలైజేషన్, డిజిటల్ హాజరు తప్పనిసరి చేయడం గ్రామీణ పేదలను పథకానికి దూరం చేస్తుంది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68